అపరాధ పరిశోధన

రూ.6 డిసెంబరు '84



Blank Page

సంపుటి: 39
సంచిక: 5

PARA ASHOK KUMAR

ఫోన్ నెం
64843

అపరాధ పరిశోధన

సచిత్ర డిటెక్టివ్ మాస పత్రిక

ఏడాది చందా (పత్రిక లేదా సప్లిమెంట్) 72 రూపాయలు.
హోమ్ డెలివరీ (పత్రిక మరియు సప్లిమెంట్) 10 రూపాయలు.

డిసెంబరు, 1984

మేనేజింగ్ ఎడిటర్:
శ్యామ దామోదర్ రెడ్డి

అసిస్టెంట్ ఎడిటర్:
డి. రవికుమార్

సీనియర్ ఎడిటర్స్:
వి. ఎస్. చెన్నూరి
ఏ. పి. మోహన్రావ్
ఆర్. ప్రభాకర్
బొమ్మిడి అచ్చారావు

తొలిమాట

నమస్కారము. ఈ నెల నుండి "హోమ్ డెలివరీ" స్కీమ్‌లో కొన్ని మార్పులు జరిగినవి. మొన్నటి వరకు ఒక హోం. డె. పాకెట్ వి.పి.లో పంపుటకు రు. 1-80లు చార్జి అయ్యేది. కాని గత నెలనుండి అది రు. 4-00లకు పెరిగింది. అంత చార్జీలను ప్రతినెల మేము భరించటము సాధ్యంకాదు. కనుక ఈ స్కీమ్‌లో తప్పనిసరిగా కొన్ని మార్పులు చేయవలసి వచ్చింది. హోం డె. సభ్యులు సహృదయంతో అర్థం చేసుకుని ఎప్పటివలె మాతో సహకరిస్తారని ఆశిస్తున్నాము.

ఇకనుండి సభ్యులకు ప్రతి యేటా జనవరి నెల కాపీలు మాత్రమే వి.పి.లో పంపబడతాయి. జనవరి కాపీల పైకముతో పాటు మిగతా 11 నెలల కాపీల పైకముకూడా కలిపి మొత్తం రు. 120-00లకు ఒకేసారి వి.పి. పంపబడుతుంది. ఆ తర్వాత 11 నెలల కాపీలు సభ్యులకు 'రికార్డెడ్ డెలివరీ'లో అందజేయబడతాయి. వి.పి., రికార్డెడ్ డెలివరీ ఖర్చులన్నీ మేమే భరిస్తాము. అలాగే సభ్యులకు ప్రస్తుతం లభిస్తున్న కన్సెషన్ కూడ యధాప్రకారంగానే కొనసాగుతుంది.

సవరించిన స్కీమ్ ప్రకారం వచ్చే నెల కాపీలు సభ్యులందరికీ రు. 120-00లకు (12 నెలల కాపీ పైకమునకు ఒకేసారి) వి.పి పంపబడుతుంది. బహుమతులు పొందిన సభ్యులకు మాత్రం వారికి రావలసిన బహుమతి కాపీలు పోను, మిగిలిన కాపీల పైకానికే వి.పి. పంపుతాము. వి.పి. వచ్చే నెల మొదటి వారంలో పంపబడుతుంది. కావున సభ్యులందరు గమనించ కోర్తాము.

అయితే, ప్రస్తుతం ఏజెంటుద్వారా కాపీలు పొందుతున్న హోం డె. సభ్యులకు యీ మార్పులు వర్తించవు. వాళ్ళు ఎప్పటి మాదిరిగానే ఏ నెలకు ఆ నెల సెట్టుకు రు. 1-00లు చెల్లించి కాపీలు పొందవచ్చును సెలవా మరి—

మీ

శ్యామ దామోదర్ రెడ్డి.

ఈ నెలలో...

కథలు (మాస పత్రిక)

4. నగలచోరీ—టెంపోరావ్
21. అమాయకురాళ్ళు—భారతీదాసు
31. విషప్రయోగం—ఎమ్.వి.వి. సత్యనారాయణ
48. నల్లఖైదీ—చంద్రశేఖర అజాద్
62. పిల్లల దొంగ—ఎమ్. డి. చైతన్య
74. అల్లుడి గుట్టు—కాశీభట్ల భానుమూర్తి
87. ఉత్తరాల శత్రువు—కె. వి. రమణ
106. తప్పుచేసి తప్పించుకోలేవు—శివరామ్
124. బ్రీఫ్‌కేస్‌లో ఏముంది?—విపంచి
147. మంటలు....మంటలు—బొమ్మిరెడ్డి అప్పారావు
182. కాంచన శిఖరం (సీరియల్)—వాణిశ్రీ

నవలలు (సప్లిమెంట్)

3. నేటి దానవులు—చంద్రశేఖర అజాద్
31. రాక్షసుడు—టెంపోరావ్
69. వెన్నెల్లో విహారం—బి. రాజేశ్వరి
107. ఇంట్లో హంతకుడు—మిస్. కె. మధుబాల
146. అగ్ని కిరీటం (సీరియల్)—ప్రతాప రవిశంకర్

ఇంకా—ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ, అపరాధ పరిశోధన పోటీ, కార్టూన్లు, మరెన్నో ఆకర్షణలు!!!

నగలబొత్తి

టెంపోరావ్

సుబ్బరాజు ఆకలితో టిఫిన్ తిన్నాడు. తన భార్య మనోరమ యిచ్చిన హాట్ కాఫీ తాగాడు. నాప్‌కిన్‌తో మూతి తుడుచుకుని ముందు హాల్లోకి వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు. సిగరెట్ వెలిగించాడు. తృప్తికరంగా పొగ పీల్చి

వదు ల్తున్నాడు.

మనోరమ వచ్చి ఎదురుగా నిలబడి అతడివైపు నవ్వుతూ చూసింది.

"టిఫిన్ తినకూడదూ?" అన్నాడతను.

"మీలా తొందరగా నేను తినలేను. తర్వాత మెల్లిగా తింటాను" అందామె.

సిగరెట్ పీకను యాష్ట్రేలో పడేసి, అతడు టైమ్ చూశాడు. ఎనిమిది అయింది.

"ఇంక ఆఫీసుకు పోవాలి!" అని లేచాడతను.

భార్యను అమాంతంగా కౌగలించుకొని ముద్దెట్టుకున్నాడు.

"వెళ్ళొస్తాను, డార్లింగ్" అని అతడు బయటకు పరుగెత్తాడు.

స్కూటర్ని స్టార్ట్‌వేసి, కూర్చుని అతడు ముందుకు పోనిచ్చాడు. తలుపుమూసి, గడియబెట్టి ఆమె లోపలకు నడిచింది.

ఒంటరిగా కూర్చుని టిఫిన్ తింది. వేడి కాఫీ తాగింది. విశ్రాంతిగా పరుపుమీద పడుకొని తన పిల్లల్ని గురించి ఆలోచించ సాగింది.

మోహన్, సుమిత్ర తన పుట్టింట్లో వున్నారు. విజయవాడలో అమ్మమ్మ దగ్గర వుండి అక్కడే చదువుకుంటున్నారు. సెలవులకు వచ్చి వెళ్ళిపోతూ వుంటారు.

మోహన్ ఏడేళ్ళవాడు. సుమిత్ర వయస్సు ఐదేళ్ళుంటుంది. తన తండ్రిపోయాక తల్లి ఒంటరిదై పోయింది.

"నీ పిల్లల్ని పంపు ఇక్కడ నాకు తోడుగా వుండి చదువుకుంటారు" అందామె.

పిల్లల్ని తనకు దూరంగా పంపడం ఆమెకు మొదట్లో నచ్చలేదు.

"మీ అమ్మ అడిగాక కాదంటే బాగోదు. వాళ్ళను విజయవాడ తీసుకెళ్ళి దింపి వస్తాను" అన్నాడు భర్త.

"మీ యిష్టం" అందామె.

వారం రోజులు తిరిగేలోగా అతడు పిల్లలను విజయవాడలో వదిలి వచ్చేశాడు.

ఎవరో తలుపును తట్టారు. ఆమె లేచి హాల్లోకి వెళ్ళి తలుపు తెర్చింది. ఎవ్వరూ లేరు. ఒక కార్డు కింద పడి వుంది. పోస్టుమన్ పడేసి వెళ్ళిపోయి వుంటాడు.

ఆమె కార్డును పరీక్షగా చూసింది. ఆ నెల ఎంత కట్టవలసిందీ సూచిస్తూ ఒక చిట్ ఫండ్ కంపెనీ పంపిన నోటీసది. తన భర్త యిరవై వేల రూపాయిల చిట్లో మెంబరని కార్డు చూసి ఆమె తెల్సుకొంది. లోపలకువెళ్ళి తలుపు మూసి గడియబెట్టింది. తన భర్త ఆ చిట్ డబ్బు తీసుకున్నాడా? ఆఫీసు నుంచి వచ్చాక అడగాలి!

గోడకున్న వాల్ క్లాక్ వైపు చూపిందామె. టైమ్ తొమ్మిది కావస్తోంది. వంట చేయుడానికి ఆమె వంటింట్లోకి వెళ్ళింది.

2

సుబ్బరాజు తన ఆఫీసుగదిలో కూర్చుని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. పన్నెండింటికి కేరియర్ తీసుకెళ్ళే కుర్రాడు యింటికి వస్తాడు.

అతడు టైము చూశాడు. 11-10 అయింది. టెలిఫోన్ రిసీవర్ ఎత్తాడు.

"హలో. సార్" అంది టెలిఫోన్ ఆపరేటర్.

"రాణీ. నేను టెండరు రేట్లు చూస్తున్నాను. ఎవర్నీ నా గదిలోకి రానివ్వకు. గంటసేపు. పనయ్యాక నేను ఫోన్ చేసి నీకు చెప్తాను" అన్నాడతను.

"అలాగే సార్, ఎవ్వర్నీ రానివ్వను" అందామె.

ఆమె తన గది బయట హాల్లో వుంటుంది. ఎవ్వరూ రాకుండా ఆమె చూడగలదు!

అతడు లేచాడు. యటాచ్డ్ బాత్‌రూమ్‌లోకి నడిచాడు. బాత్‌రూమ్ వెనుతలుపు మెల్లిగా తెర్చాడు. నడవమీదకు నడిచి తలుపు దగ్గరగా మూశాడు. వెనక మేడ మెట్లమ్మట కిందకు దిగాడు. అతడు వెనుక రోడ్డుమీదకు నడిచాడు.

రోడ్డమ్మట నడవసాగాడు. ఆటోని ఆపి యెక్కాడు. ఎక్కడికి వెళ్ళాలో చెప్పాడు. ఆటో దూసుకు పోయింది. లలితా డ్రామా కంపెనీ ఆఫీసు ముందు ఆటో ఆగింది. అతడు దిగాడు మీటరుచూసి డబ్బు చెల్లించాడు.

పది నిమిషాల తర్వాత అతడు బయటకొచ్చాడు. మరో ఆటోలో ఎక్కాడు అతడి వేషం పూర్తిగా మారింది. ఎవ్వరూ అతడిని పోల్చలేరు. ఆటో రోడ్డమ్మట వేగంగా వెళ్ళిపోయింది.

టైము 11-40 అయింది. తన యింటికి కొంచెం దూరంలో ఆటో దిగాడతను. అతడు డబ్బిచ్చి ఆటోవాడిని పొమ్మన్నాడు. తన యింటిముందు తలుపును తట్టాడు.

కాస్సేపట్లో తలుపు తెరవబడింది. మనోరమ అతడి వైపు సూటిగా చూసింది.

"ఎవరు మీరు? ఏం కావాలి?" అడిగిందామె.

అతడు లోపలకు జొరబడ్డాడు. వీపుతో తలుపును మూశాడు. ఆమె గాభరాపడ్తూ అతడివంక చూపింది. అరుస్తుందేమో అని అతడి భయం!

"నేనే. భయపడకు! ఇవాళ రిహార్సల్సు వున్నాయి. అక్కడనుంచి యిలా వచ్చాను, నిన్ను భయపెడ్దామని" అన్నాడతను నవ్వుతూ.

అతడు తన భర్తని గ్రహించి ఆమె ధైర్యం తెచ్చుకుంది. అతడు గడియలు బిగించాడు.

ఆమెను పడగ్గదిలోకి తీసుకెళ్ళాడు. ఆమెను ముద్దెట్టుకున్నాడు అతడు అమాంతంగా తలగడను ఆమె ముఖం మీద పెట్టి గట్టిగా నొక్కాడు.

ఆమె ఉక్కిరిబిక్కిరవుతోంది. కాళ్ళు, చేతులు కొట్టుకోసాగాయి. కాస్సేపట్లో ఆమె పోరాడ్డం మానేసింది' అతడు తలగడను తీసి పక్కనే పడేశాడు. ఆమె శాశ్వత నిద్రలో పడుంది.

ఎవరో తలుపును తట్టారు. అతడు తలుపు దగ్గరగా వెళ్ళాడు.

"కేరియర్ పెట్టండమ్మా. పక్కింటి కేరియర్ తీసుకు వస్తాను" అన్నాడు కేరియర్ కుర్రాడు.

కదిలిన పాదాల చప్పుడు అతడికి వినపడింది.

అతడు వంటింట్లోకి పరుగెత్తాడు. అక్కడున్న తన కేరియర్‌ని తీసుకొచ్చి, తలుపు తెర్చి, బయటపెట్టాడు. బయట అడుగుల చప్పుడు.

"కేరియర్ తీసుకున్నానమ్మా" అని కుర్రాడు వెళ్ళిపోయాడు.

అతడు లోపలకు పరుగెత్తాడు. భార్య జాకెట్‌ను, చీరను కొన్నిచోట్ల చింపేశాడు. ఆమె ఒంటిమీదున్న నగలను తీసుకున్నాడు బీరువాలోవున్న నగలను, రొఖ్ఖాన్ని తన బాగ్‌లో పడేసుకున్నాడు.

అతడు టైమ్ చూశాడు. 12-15 అయింది. అతడు బయటకు నడిచాడు. ఎదురుగా సిగరెట్ కొట్టుంది. అక్కడకు వెళ్ళి ఒక గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్ కావాలన్నాడు. ఐదు రూపాయిల నోటు యిచ్చాడు.

"చిల్లర లేదు, సార్" అన్నాడు షాపువాడు.

"అయితే పాకెట్ యియ్యి" అన్నాడతను.

సిగరెట్ పాకెట్ తీసుకొని అతడు రోడ్డమ్మట నడిచాడు. ఆటో ఎక్కి డ్రామాకంపెనీ ముందు దిగాడు. తన వేషాన్ని మార్చుకున్నాడు. మరో ఆటో ఎక్కి తన ఆఫీసుకు చేరుకున్నాడు. వెనుక మెట్లెక్కి పైకి వెళ్ళాడు.

బాత్‌రూమ్ తలుపు తోసి లోపలకు వెళ్ళాడు. తలుపు మూసి గడియలు బిగించాడు. తన ఆఫీసు కుర్చీలో కూర్చున్నాడు. సిగరెట్ వెలిగించాడు. టెలిఫోన్ రిసీవర్ని తీశాడు.

"హలో సార్" అంది రాణి.

"ఇప్పుడు నేను ఫ్రీగా వున్నాను" అన్నాడతను.

"ఆల్‌రైట్, సార్" అందామె.

"నాకోసం ఎవరేనా వచ్చారా?"

"ముగ్గురు కస్టమర్స్ వచ్చారు. వాళ్ళను పంపించేశాను. అసిస్టెంటు మేనేజర్ మీతో మాట్లాడాలన్నారు. మీరు బిజీగా వున్నారని చెప్పి ఆపాను. విసుక్కుంటూ వెళ్ళిపోయారు" అందామె.

"అతడికి పొగరు ఎక్కువ!" అన్నాడతను, ఫోన్ పెట్టేస్తూ.

ఒక కుర్రాడు కేరియర్ తెచ్చి గదిలో వున్న టేబుల్ మీద పెట్టాడు.

"అమ్మగారు ఏం చేస్తున్నారు?" అడిగాడతను.

"ఆమె స్నానం చేస్తున్నారేమో, సార్. కేరియర్ బయటపెట్టారు" అని కుర్రాడు వెళ్ళిపోయాడు.

3

ప్రఖ్యాత డిటెక్టివ్ వాలి పడక కుర్చీలో కూర్చుని చుట్ట కాలుస్తున్నాడు. ఎదురుగా సోఫాలో కూర్చున్న గిరి అమె

రికా పత్రికను చూస్తున్నాడు. టెలిఫోన్ మ్రోగింది.

"హలో, వాలి హియర్" అన్నాడతను.

"వాలిగారూ, ఇన్‌స్పెక్టర్ రామన్ స్పీకింగ్ సార్."

"రామన్ భాయ్, ఏమిటి సంగతి?" అడిగాడు వాలి.

"దయచేసి మీరు నాకు సహాయపడండి. వెంటనే నంబర్ 10, మెడోస్ రోడ్డుకి రండి."

"ఏమైందక్కడ?"

"ఒక స్త్రీని ఎవరో హత్యచేశారు."

"వస్తున్నాను" అన్నాడు వాలి.

పడక కుర్చీలోంచి వాలి లేచాడు. "గిరీ, వెళ్దాం పద" అన్నాడు వాలి.

హోటల్ గదిలోంచి యిద్దరూ బయటకు నడిచారు. తలుపు మూసి గిరి తాళంవేశాడు. నడవమ్మట నడుస్తూన్న వాలి వెనకనే వెళ్ళాడతను.

"ఎక్కడకి సార్, వెళ్ళాలి మనం?" అడిగాడు గిరి.

"హత్యాస్థలానికి" అన్నాడు వాలి క్లుప్తంగా.

హోటల్ బయటనున్న టాక్సీలో యిద్దరూ ఎక్కారు. టాక్సీ రోడ్డమ్మట దూసుకుపోయింది.

మెడోస్ రోడ్డులో వున్న పోలీస్ జీప్ వెనకనే టాక్సీ ఆగింది. ఇన్‌స్పెక్టర్ రామన్ పరుగెత్తుకొచ్చి వాలికి నమస్కరించాడు.

"రామన్ భాయ్, ఎలా వున్నావు?" అడిగాడు వాలి.

"ఫైన్. సార్" అన్నాడు యిన్‌స్పెక్టర్.

ఇన్‌స్పెక్టర్ రామన్ వెనకనే వాలి, గిరి వెళ్ళారు. హాల్లోంచి పడగ్గదిలోకి ప్రవేశించారు.

పరుపుమీద ఒక స్త్రీ పడివుంది. ఆమె దుస్తులు బాగా చిరిగాయి. ఆమె కనురెప్పలు తెరిచే వున్నాయి. ఆమె దేని

వైపో చూస్తోంది!

"ఈమె పేరు మనోరమ, సార్. ఈమె భర్త సుబ్బ రాజుగారు హాల్లో వున్నారు" అన్నాడు రామన్.

డాక్టర్ సుధాకర్ శవాన్ని పరీక్షిస్తున్నాడు. పరీక్ష ముగించి డాక్టర్ సుధాకర్ ఇన్‌స్పెక్టర్ దగ్గరకు వచ్చాడు.

"ఇన్‌స్పెక్టర్, ఈమె 11-30. 12-30 మధ్య మర ణించి వుండాలి" అన్నాడు సుధాకర్.

"ఆమె ఎలా మరణించింది?"

"వూపిరి ఆడక మరణించింది" అన్నాడు సుధాకర్.

వాలి అతడివైపు నవ్వుతూ చూశాడు.

"ఆమె పన్నెండు ప్రాంతంలో మరణించి వుండొచ్చా?"

"మరణించి వుండొచ్చు, సార్. శవపరీక్ష అయ్యాక అంతా చెప్పగలను."

వాలి చుట్టపొగ వదుల్తూ గది నలువైపులా చూశాడు. ఆలోచిస్తూ హాల్లోకి నడిచాడు.

అక్కడ సోఫాలో విచార వదనంతో సుబ్బరాజు కూర్చుని వున్నాడు. అతడివైపు సూటిగా చూశాడు వాలి.

"అబ్బాయి, హంతకుడు ఆమె నగలను దోచుకు పోయాడా?"

"ఆమె ఒంటిమీద ఒక్క నగ కూడా లేదు సార్. నేను వచ్చి అంతా చూశాను. ఆమె నగలన్నీ హంతకుడు పట్టుకు పోయాడు."

"రొఖ్ఖం ఏదేనా పోయిందా?"

"బీరువాలో మూడు వేలు వుండాలి. అదికూడా మాయ మైంది" అన్నాడతను.

"ఆమె నగల విలువ ఎంత వుంటుంది?"

"కనీసం లక్షరూపాయలు వుంటుంది సార్. ఆమె వేలికుండే డైమండ్ రింగ్ విలువ యాభై వేలు వుంటుంది."

"అబ్బాయి, నువ్వు యిక్కడకు ఎప్పుడొచ్చావు?"

"పోలీస్ యిన్స్పెక్టర్ ఫోన్ చేశాక వచ్చాను. ఆఫీసు పని మానేసి వెంటనే వచ్చేశాను" అన్నాడతను.

"ఎన్నింటికి?"

"అప్పటికి మూడున్నర అయివుంటుంది."

"శవాన్ని మొదట ఎవరు చూశారు?"

"మిల్క్ పాకెట్లు యిచ్చే వీరయ్య. అతడు మూడింటికి వచ్చాడు. తలుపు ఎంత తట్టినా ఎవ్వరూ రాకపోతే తోసి చూశాడు. తలుపు లోపలకు జరిగింది. వీరయ్య ఆమెను చూసి భయంకరంగా అర్చాడు. పక్కనుండే హేమలత పోలీసులకు ఫోన్ చేసి చెప్పమంది. నేను వచ్చేసరికి పోలీసులు యిక్కడున్నారు."

"అబ్బాయి, నీ పెళ్ళయి ఎంతకాలమైంది?"

"ఎనిమిదేళ్ళు దాటింది. ఇద్దరు పిల్లలు గూడా వున్నారు."

"వాళ్ళు యెక్కడున్నారు?"

"అమ్మమ్మతో విజయవాడలో వుంటున్నారు."

"నీ భార్యను చంపవలసిన అవసరం ఎవరికైనా వుందంటావా?"

సుబ్బరాజు సీరియస్‌గా వాలివంక చూశాడు.

"ఆమె ఎవ్వరికీ హాని చెయ్యదు, సార్. ఆమెకు శత్రువులు లేరు. ఆమె అంటే యిరుగు పొరుగు వాళ్ళకు చాలా యిష్టం."

ఆలోచిస్తూ వాలి పడగ్గదిలోకి వెళ్ళాడు. శవం పక్క

నున్న తలగడవైపు చూశాడు. రక్తం మరకలు కొద్దిగా వున్నాయి. గిజగిజ కొట్టుకుంటూ ప్రాణంకోసం ఆమె పోట్లాడిన క్షణంలో కొద్దిగా రక్తం చిమ్మివుండాలి!

అన్ని గదులూ తిరిగి చూశాడు వాలి. ప్రతి గదీ ఎంతో నీట్‌గా వుంది. హాల్లో సోఫా పక్కన పడున్న కార్డును అతడు తీసి చూశాడు. చిట్‌ఫండ్ కంపెనీ పంపే నోటీసు! అతడు ఆరు యిన్‌స్టాల్‌మెంట్లు కట్టాడు. ఇంకా 34 యిన్‌స్టాల్‌మెంట్లు కట్టాలి.

చుట్ట పొగ బయటకు వదుల్తూ వాలి హాల్లో కూర్చున్న సుబ్బరాజును సమీపించాడు.

"ఇది నీకొచ్చిన వుత్తరం చూశావా?"

అందుకుని అతడు కార్డును చూసి జేబులో పడేసుకున్నాడు.

"ఆ చిట్ డబ్బు తీసుకొన్నావా?"

"మూడో నెల్లోనే తీసుకున్నాను."

"ఎక్కువగా వచ్చుండదు!"

"పన్నెండువేలు వచ్చింది."

"అంత డబ్బు ఏం చేశావు?"

"మా ఆఫీసులో రామయ్య అనే గుమస్తా వున్నాడు. అతడి చెల్లెలికి పెళ్ళి నిశ్చయమైంది. పెళ్ళి ఖర్చులకు అప్పుగా అతడి కిచ్చాను. ఈ చిట్ యిన్‌స్టాల్‌మెంట్స్ అతడే కడ్తాడు."

"అతడి చెల్లెలి పెళ్ళి అయిందా?"

"భర్తతో సుఖంగా కాపురం చేస్తోంది."

"ఒకళ్ళ కొకళ్ళు అలా సహాయపడ్తే ఎవ్వరికీ సమస్య ఉండదు" అన్నాడు వాలి.

వీధి గుమ్మంవైపు నడిచాడు వాలి. ముందున వరండా

వుంది. ఎదురుగా రోడ్డు కటువైపున ఒక సిగరెట్ షాపుంది.

వాలి రోడ్డుదాటి అటుపక్కకు వెళ్ళాడు. అక్కడక్కడ జనం నిలబడి వున్నారు.

షాపు ముందుకు వెళ్ళి నిలబడ్డాడు వాలి. షాపతను గాభరాగా అతడివంక చూశాడు. ఏడడుగులు పొడుగు, కండలు తిరిగిన శరీరం. బుగ్గమీసాలు. నోట్లో చుట్ట, ఎవరితను?

"అబ్బాయి, ఎదురింట్లో హత్య జరిగింది!" అన్నాడు వాలి.

"నేనిక్కడ నా వ్యాపారం చేసుకుంటూ వున్నాను సార్. ఆ హత్యగురించి నా కేమీ తెలియదు" అన్నాడతను కంగారుగా.

"ఆ యింటి ఎదురుగా నీ షాపు వుంది. ఆ యింట్లోకి ఎవరేనా వెళ్ళడం నువ్వు చూశావా?"

"లేదు సార్."

"ఇంట్లోంచి ఎవరేనా బయటకు రావడం చూశావా?"

అతడు కాస్సేపు మాట్లాడలేదు. ఎవరికో నాలుగు బీడీలు యిచ్చి చిల్లర తీసుకున్నాడు.

"మీరు అడిగితే గుర్తుకొస్తోంది సార్. ఒకతను బయటకు నడిచి నా షాపుకొచ్చాడు. ఒక గోల్డ్ఫ్లేక్ సిగరెట్ యిమ్మని ఐదు రూపాయల నోటు యివ్వబోయాడు. చిల్లర లేదన్నాను. ఒక పాకెట్ యిమ్మన్నాడు. పాకెట్ తీసుకొని అతడు వెళ్ళిపోయాడు."

"అతడెలా వుంటాడు?"

పైజామా, జుబ్బా. వెస్టుకోట్ ధరించాడు. తలపాగా వుంది. నల్లటి గడ్డం, కాళ్ళకు ఎర్రటి స్లిప్పర్లు వున్నాయి

చేతిలో నల్లటి బాగ్ వుంది."

"అతను ఎటు పోయాడు?"

"ఎడంవైపుకి."

అప్పుడు టైమ్ ఎంతయి వుంటుంది?"

"కేరియర్ కుర్రాడు అంతకు ముందే వచ్చి వెళ్ళాడు. వాడెప్పుడూ 12 కి వస్తాడు. అందువలన 12 దాటి వుండొచ్చు సార్" అన్నాడతను

"నువ్వు చెప్పినదంతా చాలా వుపయోగపడుతుంది. అబ్బాయి, వెళ్ళొస్తాను" అని వాలి అక్కడనుంచి కదిలాడు.

గిరి దగ్గరకొచ్చాడు.

"గిరీ, యిరుగు పొరుగు ఫ్లాట్లలోకి వెళ్ళి ఏవైనా అరుపులు వాళ్ళకు వినబడ్డాయేమో కనుక్కో!" అన్నాడు వాలి.

గిరి కుడివైపునున్న ఫ్లాట్ కేసి నడిచాడు. వాలి హాల్లోకి వెళ్ళాడు. సుబ్బరాజు కెదురుగా నించున్నాడు.

"సిక్కు వ్యక్తి ఎవరో యీ యింట్లోకి ప్రవేశించి, బయటకు రావడం ఎదురుగావున్న సిగరెట్ షాపతను చూశాడు" అన్నాడు వాలి.

సుబ్బరాజు ఆశ్చర్యం నటించాడు.

"పంజాబ్ వుగ్రవాదులు యీ పట్నంలో కూడా సంచరిస్తున్నారా?" అన్నాడు భయంగా.

సుబ్బరాజు జేబులోంచి సిగరెట్ పాకెట్ తీసి వెలిగించాడు. బాగా పొగ పీల్చి బయటకు వదిలాడు. అది గోల్డ్ ఫ్లేక్ కాదు కాప్స్టన్.

అతడి వైపు మరోసారి చూసి వాలి పడగ్గదిలోకి వెళ్ళాడు గదిలోకి గిరి తొందరగా వచ్చాడు.

"ఇక్కడ నుంచి అరుపులు వెలువడలేదు" అన్నాడు

గిరి.

వాలి గిరి వైపు చూశాడు.

"ఆశ్చర్యంగా వుంది. సిక్కు వ్యక్తిని చూసి ఆమె ఎందుకు అరవలేదు" అన్నాడు వాలి తన ఆలోచనల్ని పైకి చిత్రిస్తూ.

"హంతకుడు నోరు నొక్కేశాడేమో సార్" అన్నాడు గిరి.

"అతడు దగ్గరకు చేరుకునే ముందే ఆమె అరవొచ్చు" అన్నాడు వాలి.

వాలి టైమ్ చూశాడు. 4-15 అయింది. హాల్లోకి పెద్ద అంగల్లో వెళ్ళాడు.

"అబ్బాయి, నీ కంపెనీ ఎక్కడుంది? ఎంతవరకూ తెర్చి వుంటుంది?"

"సత్యం బిల్డర్స్ సార్ 5-15 దాకా తెరిచివుంటుంది. సత్యమూర్తి రోడ్డు. నంబర్ 88" అన్నాడు సుబ్బరాజు.

ఇన్‌స్పెక్టర్ రామన్‌తో ఏదో చెప్పి వాలి బయటకు వేగంగా కదిలాడు. అప్పుడే వస్తూన్న టాక్సీని గిరి ఆపాడు ఇద్దరూ కూర్చుని తలుపు మూశారు.

"గో ఫాస్ట్ టు సత్యమూర్తి రోడ్డు" అన్నాడు వాలి గంభీరంగా.

4

టాక్సీ పదినిమిషాల్లో 88 నంబరు బిల్డింగ్ ముందు ఆగింది. వాలి దిగి మెట్లెక్కి పైకి వెళ్లాడు.

ప్రయివసీ వుందమని గిరి వాలిని వెంబడించాడు.

విశాలమైన హాల్లోకి యిద్దరూ ప్రవేశించారు. రిసెప్షన్ కౌంటరుమీదున్న టెలిఫోన్ బాక్స్ వెనక ఒక యువతి కూర్చుని వుంది. ఆమెవైపు వాలి నవ్వుతూ చూశాడు.

"సుబ్బరాజు పనిచేసే ఆఫీసు యిదేగా?"

"అవును సార్. ఈ కంపెనీకి ఆయనే మేనేజర్" అందామె.

"ఇవాళ అతడు ఆఫీసుకు ఎప్పుడొచ్చాడు?"

"8-30 కి సార్."

"ఎప్పుడు యిక్కడినుంచి వెళ్ళిపోయాడు?"

"3-20 అయిందనుకుంటాను సార్."

"మధ్యలో అతడు ఎక్కడికేనా వెళ్లాడా?"

"లేదు సార్. ఆయన గదిలోనే వున్నారు" అంది వాలితో.

"వాళ్ళూ, వీళ్ళూ వచ్చి అతడితో మాట్లాడారా?"

"ఆయనకోసం రోజూ అనేకమంది వస్తారు. ఇవాళ కూడా వచ్చారు. కొంతసేపు ఆయన గది తలుపుకు 'డోంట్ డిస్టర్బ్' బోర్డు నేను తగిలించాను. ఒక గంట పాటు ఎవర్నీ లోపలకు పంపొద్దని అన్నారాయన."

"ఎందువలన?"

"ఆయన టెండర్ రేట్లేవో చూస్తున్నా నన్నారు."

వాలి తనను పరిచయం చేసుకుని "ఒకసారి అతడి గదికి వెళ్ళొచ్చా?" అడిగాడు.

"అదే ఆయన గది. వెళ్ళి చూడండి."

వాలి ఆమెను చూసి నవ్వాడు.

"నువ్వూ రా మాతో."

ఆమె లేచింది. ఆమె వెనకనే వాళ్ళిద్దరూ వెళ్లారు.

"నాకు అర్జంటు పనుంది. మీరు చూడండి. నేను వెళ్తాను" అందామె.

ఆమెను వాలి వెళ్ళమన్నాడు.

గది నలువైపులా చూశాడు వాలి

గాడ్ రెజ్ బీరువాలు రెండు వున్నాయి. టేబుల్ మీద ఏవో పేపర్లు వున్నాయి. సుబ్బరాజు రొటేటింగ్ కుర్చీలో కూర్చుని వాలి నలువైపులా చూశాడు. బల్లకింద వేస్టు పేపర్ బాస్కెట్ వుంది. దాన్ని పైకెత్తి చూశాడు. చిరిగిన కవర్లు కాగితాలు. ఖాళీ కాప్స్టన్ పాకెట్లు వున్నాయి.

పైన ఒక గోల్డ్‌ఫ్లేక్ పాకెట్ వుంది. దాన్ని వాలి తన జేబులో పడేసుకున్నాడు.

యటాచ్డ్ బాత్‌రూమ్‌లో చూస్తున్న గిరి దగ్గరకు అతడు నడిచాడు. అటువైపుకు గుమ్మం వుంది. గడియలు తెర్చి వెనకవైపుకు వెళ్ళాడు వాలి వెనుక నడవాలో నిలబడి చూస్తే మేడమెట్లు అతడికి కనిపించాయి. ఎదురుగా రోడ్డుంది.

"ఇది సుబ్బరాయన్ రోడ్డు సార్" అన్నాడు గిరి.

నడవలో ఎవరూలేరు. వాలి, గిరి లోపలకు నడిచారు. బాత్‌రూమ్ గడియలను గిరి బిగించాడు.

సుబ్బరాజు టేబులు సొరుగులను లాగి చూశాడు వాలి. అన్నిటికీ తాళాలు వేసున్నాయి

రాణీ గదిలో కొచ్చింది

"అమ్మాయి. రామయ్య వున్నాడా?"

"ఉన్నాడండి"

"ఇక్కడకు రమ్మను."

కాస్సేపట్లో రామయ్య గదిలో కొచ్చి అతడికి నమస్కరించాడు. గిరి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు.

"అబ్బాయి. నీ చెల్లెలు పెళ్ళికి సుబ్బరాజు సహాయం చేశాడని విన్నాను"

"ఆయన దేవుడులాంటి వారు సార్. ఆయన ధన

సహాయం చేయడం వలన నా చెల్లెలు ఒకింటిదయ్యింది."

రాణీ గదిలో కొచ్చింది.

"ఆఫీసు మూసే టైమ్ అవుతోంది, సార్" అందామె.

వాలి లేచాడు బయటికి నడిచాడు. గిరి వెనకనే వెళ్ళాడు. ఇద్దరూ మెట్లు దిగారు. గిరి చెవులో వాలి ఏదో చెప్పాడు.

అక్కడ వేచివున్న టాక్సీలో వాలి ఎక్కి కూర్చున్నాడు. టాక్సీ వెనక్కి తిరిగి దూసుకుపోయింది. గిరి అక్కడే వుండిపోయాడు.

5

ఇంట్లోని లైట్లు వెలుగుతున్నాయి. మనోరమ శవం పోస్టుమార్టమ్‌కి పంపబడింది. ఇంటిముందు ఇప్పుడంతగా జనం లేదు.

టాక్సీ దిగి వాలి డబ్బు చెల్లించి లోపలకు వెళ్ళాడు. సుబ్బరాజు హాల్లో సోఫాలో కూర్చుని కునికిపాట్లు పడ్తున్నాడు.

ఇన్‌స్పెక్టర్ రామన్ దగ్గరకు నడిచాడు వాలి.

"మీకోసం చూస్తున్నాను సార్. మీరు వెళ్ళగానే సుబ్బరాజు బయటకు వెళ్ళాడు. పది నిమిషాల్లో తిరిగి వచ్చాడు" అన్నాడు రామన్.

"ఎందుకు వెళ్ళానన్నాడు?"

"టీ తాగి వచ్చానన్నాడు."

వాలి, ఇన్‌స్పెక్టర్ రామన్ రోడ్డుమీదకు నడిచారు.

"ఇదంత తొందరగా తేలేటట్టులేదు" అన్నాడు రామన్.

వాలి గంభీరంగా నవ్వాడు. తన జేబులోంచి ఒక గోల్డ్ ఫ్లేక్ పాకెట్‌ను తీసి రామన్‌కి యిచ్చాడు. ఏం చేయాలో అతడికి చెప్పాడు. రామన్ బయటకు వెళ్ళాడు.

ఆలోచిస్తూ వాలి హాల్లోకి చేరుకున్నాడు.

సుబ్బరాజు అతడి వైపు విచారవదనంతో చూశాడు. అతడు ఏడుస్తున్నాడు.

అతడి దగ్గరగా నడిచాడు వాలి.

"తను మరణించిన రోజున కూడా నా భార్య వంటచేసి నాకు కేరియర్ పంపింది సార్. దాన్ని గురించి ఆలోచిస్తూంటే ఏడుపొస్తోంది" అన్నాడు సుబ్బరాజు.

"మనుషులు పోయినా వాళ్ళు చేసిన మంచి పనులు నిలుస్తాయి" అన్నాడు వాలి.

పావుగంటలో ఇన్‌స్పెక్టర్ రామన్ హుషారుగా హాల్లోకి వచ్చాడు. ఒక గోల్డ్‌ఫ్లేక్ పాకెట్‌ను అతడు జేబురుమాల్తో చుట్టి పట్టుకున్నాడు.

"ఈ పాకెట్‌మీద వేలిముద్రలు వున్నాయి, సార్" అన్నాడు రామన్.

"సుబ్బరాజు వేలిముద్రలు తీసుకుని వాటితో పోల్చి చూడమను" అన్నాడు వాలి.

ఒక కానిస్టేబుల్ సుబ్బరాజు వేలిముద్రలు తీసుకున్నాడు సుబ్బరాజు భయంతో వాలివైపు చూశాడు.

"ఏమిటి. సార్. యిదంతా?" అడిగాడతను.

"ఈ పాకెట్ నీ ఆఫీసు గదిలో టేబుల్ కిందనున్న వేస్టుపేపరు బుట్టలో నాకు దొరికింది."

"ఓ, అదా! కాప్‌స్టన్ పాకెట్ తెమ్మంటే మా ఆఫీసు కుర్రాడు గోల్డ్‌ఫ్లేక్ తెచ్చాడు. అది నేను ఆ బుట్టలో పడేసి వుంటాను. దానిమీద నా వేలిముద్రలు వుండే వుండొచ్చు" అన్నాడు సుబ్బరాజు.

రామయ్యని గిరి హాల్లోకి లాక్కొచ్చాడు. ఇన్‌స్పెక్టర్ రామన్ని, వాలిని చూసి అతడు వణుకుతున్నాడు.

"నేను నిజం చెప్పేస్తాను. నన్ని హత్యలో యిరికించ

కందయ్యా" అర్చాడతను.

"చెప్పు నిజం!" గద్దించాడు వాలి.

"నాకు చెల్లెలు లేదు సార్. సుబ్బరాజుగారు నాకు ధన సహాయం చేయలేదు. మీరు వచ్చేముందు ఫోన్ చేసి ఆయన రాణీతో మాట్లాడారు. మీరు అడిగితే అలా చెప్పమన్నారని ఆమె చెప్పింది. ఆయన కింద పని చేస్తున్నాను. దిక్కులేక మీతో అలా చెప్పాను. నన్ను పోనీయండి," అన్నాడు రామయ్య.

"వాలిగారూ, మీరు నన్ను క్షమించాలి. నేనే మీతో అలా అబద్ధం చెప్పమన్నాను," అన్నాడు సుబ్బరాజు.

వాలి అతడివైపు సూటిగా చూశాడు.

"అలా వెళ్దాం పద!"

"ఎక్కడికి?" అడిగాడు సుబ్బరాజు.

"కాస్సేపట్లో నువ్వే చూస్తావు."

పోలీసు జీప్‌ను ఒక కానిస్టేబుల్ పోనిస్తున్నాడు. వాలి ముందు సీటులో కూర్చుని చుట్ట పీలుస్తున్నాడు. వెనుక ఇన్‌స్పెక్టర్ రాజన్, సుబ్బరాజు, గిరి కూర్చున్నారు.

సుబ్బరాజు ఆఫీసు ముందు జీప్ ఆగింది.

"ఇప్పుడు ఆఫీసులో ఎవ్వరూ వుండరు," అన్నాడు సుబ్బరాజు.

"నువ్వు వున్నావుగా! పైకి పద! తాళం తీసి లోపలకు వెళ్ళి మాట్లాడుదాం," అన్నాడు వాలి.

అందరూ పైకి వెళ్ళారు. తాళం వేసిన గుమ్మం ముందు నిలబడ్డారు.

"తాళం తియ్యి!" అర్చాడు వాలి.

జేబులోంచి తాళం చెవుల గుత్తి తీసి అతడు తాళాన్ని తెర్చాడు. అందరూ హాల్లోకి వెళ్ళారు. గిరి లైట్లను ఆన్

చేశాడు.

మేనేజర్ గదిలోకి అందరూ ప్రవేశించారు. ఫ్లోరసెంట్ లైటు ప్రకాశవంతంగా వెలుగుతోంది.

"గాడ్‌రెజ్ బీరువాలను తెరువు!"

"ఎందుకు?" అడిగాడు సుబ్బరాజు.

"తెలుస్తుంది నీకు!" అన్నాడు వాలి.

అతడు రొటేటింగ్ కుర్చీలో కూలబడ్డాడు. తాళం తీసి టేబుల్ సొరుగును లాగాడు. అక్కడున్న ఒక తాళంచెవుల గుత్తిని వాలి కిచ్చాడు.

"మీరే తెర్చుకోండి" అన్నాడతను.

గిరి ఒక బీరువాను తెర్చాడు. లోపల పేపర్లు మాత్రం వున్నాయి. అతడు రెండో బీరువాని తెర్చాడు.

సుబ్బరాజు లేచి బాత్‌రూమ్ వైపు నడిచాడు. అమాంతంగా అతడివైపు దూకి వాలి ఆపాడు.

"ఎక్కడి కెళ్ళాలి?"

"బాత్‌రూమ్‌కి," అన్నాడు సుబ్బరాజు.

"బాత్‌రూమ్ నుంచి అటువైపుకి తోవుంది. వెళ్ళనిస్తే నువ్వు తిరిగి రావు?" అన్నాడు వాలి గంభీరంగా.

"సార్, ఇక్కడ నల్లటి బాగ్ వుంది." అర్చాడు గిరి.

ఇన్‌స్పెక్టర్ రామన్ గబగబా వచ్చి సుబ్బరాజును పట్టుకొని తీసుకెళ్ళి కుర్చీలో కూర్చోబెట్టాడు.

జిప్పులాగి వాలి బాగ్‌లోకి చూశాడు. నగలు, డైమండ్ రింగ్ తళతళ మెరుస్తున్నాయి!

వాలి అతడి కెదురుగా నుంచున్నాడు. చుట్టపొగ వదులుతున్నాడు.

"నీ భార్యను ఎందుకు చంపావు?" అడిగాడు వాలి.

"నాకు అర్జంటుగా లక్ష రూపాయలు కావాలి. కంపెనీ

డబ్బు ఖర్చు పెట్టేశాను. ఈ వారంలో యింటర్నల్ ఆడిటింగ్ జరుగుతుంది. ఆ డబ్బు నేను కంపెనీ కివ్వకపోతే నా వుద్యోగం ఊడుతుంది," అన్నాడు సుబ్బరాజు.

"ఎందుకు కంపెనీ డబ్బు దోచుకున్నావు?"

"రాణీకి బానిసయ్యాను. ఆమెకు ఎన్నో నగలు కొని యిచ్చాను. నేనొక మూర్ఖుడిని." అని అతడు ఏడ్వసాగాడు.

జరిగిందంతా సుబ్బరాజు వివరంగా చెప్పాడు. అందరూ ఆశ్చర్యంతో విన్నారు.

ఇన్‌స్పెక్టర్ రామన్ సూటిగా వాలివంక చూశాడు.

"ఇతడిని మీరెలా అనుమానించారు?" అడిగాడతను.

"పిక్కు వేషంలో ఒకడు ఆ యింట్లోంచి బయటకు వెళ్ళాడనీ, ఎదుటి షాపులో అతడు గోల్డ్‌ఫ్లేక్ పాకెట్ కొన్నాడనీ నేను సుబ్బరాజుకు చెప్పాను. వెంటనే అతడు కాప్‌స్టన్ పాకెట్ తీసి సిగరెట్ వెలిగించాడు! తన బ్రాండ్ గోల్డ్‌ఫ్లేక్ కాదని అతడు నాకు చూపడానికి ప్రయత్నించడం, ఇంట్లోకి జొరబడిన పిక్కును చూచి మనోరమ అరవకపోవడము నాలో అనుమానాన్ని రేకెత్తించింది," అన్నాడు వాలి.

"మార్వలెస్." అన్నాడు ఇన్‌స్పెక్టర్ రామన్.

సుబ్బరాజు చేతులకు బేడీలు పడ్డాయి. అందరూ బయటకు నడిచారు. తలుపులు మూసి తాళంవేసి, తాళంచెవుల గుత్తిని గిరి సుబ్బరాజు జేబులో పడేశాడు.

పోలీస్‌జీప్ హోటల్ ముందు ఆగింది. వాలి, గిరి దిగారు.

"వాలిగారూ, మీకు ధన్యవాదాలు." అన్నాడు ఇన్‌స్పెక్టర్ రామన్.

జీప్ కదిలింది. వాలి తన గదివైపు అడుగులు వేశాడు. గిరి వెనకనే వెళ్ళాడు. □

అమాయకురాలు

భారతీదాసు

క్లినిక్‌లో పేషెంట్లు పల్చబడ్డారు. బయట నడినెత్తిన సూర్యుడు చండప్రచండంగా నిప్పులు చెరుగుతున్నాడు. డాక్టర్ మదన్ చివరి పేషెంటును చూస్తుండగా ఇద్ద రమ్మాయిలు లోపలకి వచ్చారు.

మందార, జలజను పరిచయం చేసింది. డాక్టరుగారితో పరిచయం ఉన్నది మందారకు. జలజ ఉద్యోగ ప్రయత్నం మీద వచ్చిందనీ, ఆయన ఇన్‌ఫ్లుయెన్సుతో ఆమెకు మంచి ఉద్యోగం యిప్పించమని చెప్పింది.

డాక్టరు వాళ్ళు చెప్పింది సానుభూతితో విని జలజ డిగ్రీ సర్టిఫికెట్లు, క్రెడెన్షియల్సు చూసి ఆమె వైపు పరిశీలనగా చూశాడు.

జలజకు పాతికేళ్ళు. పచ్చగా పసిమివర్ణపు దేహచ్ఛాయ. మిసమిసలాడుతూ కళ్ళు చెదిరే రూపం. యౌవనం తొణికిసలాడే అందం. మందార ఆమెకు పూర్తిగా నెగెటివ్‌లా వుంది.

బోయ్‌ని పంపించి రెండు కూల్ డ్రింక్సు తెప్పించాడు. ఎండలోపడి వచ్చారేమో ఇద్దరూ థాంక్సు చెప్పి, గటగటా తాగేశారు. వాతావరణం వేడిగా వుండి వుక్కపోస్తోంది.

"జలజగారూ! అన్నీ అద్భుతంగా వున్నాయి ఈ ఊళ్ళో పెద్ద పెద్ద కంపెనీల బాస్‌లు చాలా మందిని నాకు తెలుసు. ఒక వారం రోజుల్లో ఏదో ఒకటి ఏర్పాటు చెయ్యగలనని అనుకుంటున్నాను."

జలజకు ఎపాయింట్‌మెంటు ఆర్డరు చేతికి వచ్చినంత సంబరం వేసింది. అంత పలుకుబడిగల ప్రముఖుణ్ణి పరిచయం చేసినందుకు తన ఫ్రెండువేపు కృతజ్ఞతగా చూసింది.

"జలజగారూ! ఏమిటి అలా నీరసంగా వున్నారు?"

"ఎండలో వచ్చాను కదండీ. బహుశా అందువల్లనేమో!"

"ఎనీమేః చాలా వీక్‌గా, టైర్డ్‌గా కనిపిస్తున్నారు. టెస్ట్ చేసి శాంపిల్ టానిక్‌లు బలానికి ఇస్తాను, ఏమైనా అభ్యం

తరమా?"

"నా పెటాల్—కాని, మీకెందుకు శ్రమ?"

జలజ మాట్లాడితే వీణ వాయించినట్లు వినపడింది డాక్టర్‌కి.

"నోనో—ఇటీజ్ మై డ్యూటీ టూ కీప్ మై ఫ్రెండ్స్ ఇన్ గుడ్ హెల్త్ లోపలికి రండి. ఎగ్జామిన్ చేస్తాను"

తన నప్పుడే "ఫ్రెండ్" అని సంబోధించినందుకే గర్వపడింది జలజ డాక్టరు చాలా మంచివాడులా కనిపిస్తున్నాడు. ఐనా గది బయట తన ఫ్రెండు వుండగా తనకేం భయం? ఒకవేళ అతను అసభ్యంగా ప్రవర్తిస్తే కేకలు వేస్తుంది. అప్పుడు మందార తనను విడిపించగల సమర్థురాలే! ఆ ముప్పయ్యేళ్ళ కుర్రడాక్టరు అందంగా, బలిష్ఠంగా వున్నా పోకిరీవాడులా కనిపించటంలేదు.

జలజ యాంత్రికంగా లేచింది. డాక్టర్ మదన్ గది తలుపు ఓరగా తీసి పట్టుకున్నాడు ఆమె లోపలికి దారి తీసింది.

లోపలి వాతావరణం చాలా భిన్నంగా వుంది. అది ఎయిర్ కండిషన్డు రూము కావటంచేత చల్లగా ఆహ్లాదకరంగా వుంది బయట వుండే మందుల కంపుకు బదులుగా స్ప్రే పరిమళం వ్యాపించి వుంది డిమ్ లైటింగ్‌లో గోడలపై నగ్నసుందరీమణుల బ్లోఅప్‌లు వున్నాయి. అదేం చిత్రో!

"కూర్చోండి"

జలజ మెత్తని సోఫాపై కూర్చుంది. డాక్టరు కేబినెట్ తెరిచి అందులో ఔన్సు గ్లాసులో ఎర్రటి ద్రవం నింపి తీసుకువచ్చాడు.

"మందు తాగండి"

ఆమె అది కూడా టెస్టులో భాగమే అనుకుని గటగటా తాగింది గొంతు మండింది. ఆ "మందు" ఒక పెగ్గు విస్కీ—సోడాతో కలిపి—అని మదన్‌కే తెలుసు. హాట్ డ్రింక్సు వాసన కూడా తెలియని జలజ అమాయకంగా తాగింది.

మదన్ పది నిముషాలు ఏమీ మాట్లాడకుండా ఏవో మందులను తనఖీ చేస్తూ కాలయాపన చేయసాగాడు. ఆ టైములో జలజలో క్రమంగా మార్పు రాసాగింది. ఏమిటో భూమికి అడుగు ఎత్తున గాలిలో తేలుతున్నట్లు అనుభూతి కలగసాగింది.

కొద్ది సేపయ్యాక అతను జలజ దగ్గరికి వచ్చి పళ్ళు, కళ్ళు, నాలిక చూపి స్టెత్‌తో హార్టుబీట్ చూశాడు

"అంతా నార్మల్‌గానే వుంది కానీ కొంచెం స్ట్రెయిన్డుగా కనిపిస్తున్నారు. ఎప్పుడైనా ఒళ్ళు నొప్పులుగా అనిపిస్తుందా?"

"ఔనండీ—కొద్దిగా—అలసట వల్లనేమో"

"ఏదైనా ఆ డిజార్డరు అలాగే వదిలేస్తే క్రమంగా అది చివరికి ఏ కీళ్ళ నొప్పుల్లోకో దించుతుంది అందువల్ల మీకు అభ్యంతరం లేకపోతే నేను లండను వెళ్ళినపుడు నేర్చుకుని వచ్చిన మేసేజింగు చేస్తాను. అన్ని నొప్పులూ చిటికెలో మాయమౌతాయి. ఆ పద్ధతిలో ముందు మేసేజి చేసి, ఒక స్పెషల్ లినిమెంటు రాసి. మళ్ళీ మేసేజు చెయ్యాలి. సాధారణంగా అది సినిమా తారలు చేయించుకుంటారు. నా పద్ధతి ఇండియాలో ఎవరికీ తెలీదు ఇందులో బలవంతం ఏమీలేదు. మీరు అవసర మనుకుంటేనే!"

సినిమా స్టార్ల పద్ధతి అనగానే అదేదో తెలుసుకోవాలని ఇంటరెస్టు కలిగింది జలజకు. ఆ ఫారిన్ పద్ధతి యెలా

వుంటుందో? ఐనా ఆమెకు సిగ్గూ—మనసూగా వుంది.

మదన్‌కు ఆమె మనస్సును ఎక్స్‌రే తీయగల సామర్థ్యం వున్నట్టుంది.

"అదిగో ఆ టేబిలు మీద బోర్లా పడుకోండి."

జలజ లేచింది. అతను తనను కమేండ్ చెయ్యటాన్ని ఎందుకో ఆమె మనసారా కోరుకుంటోంది. కారణం అతని మాటకారితనం ఏమో? అతని సమక్షంలో ఆమె ఏదో మేగ్నెటిజం ఫీలవుతోంది.

లేచింది కాని ఆమె అడుగులు తడబడుతున్నాయి. పడబోతున్న ఆమె భుజాలు పట్టుకుని అతను నడిపించాడు. నాలుగడుగుల ఎత్తుగల ఆ విశాలమైన టేబిలు ఎక్కి చేతులు ముందుకు చాచి ఆమె బోర్లా పడుకుంది. ఆ టేబిలుపై భాగమంతా మెత్తని మేట్రెస్ వుంది! అందు వల్ల చాలా సుఖంగా ఉంది.

టేబిలు పక్కనే నిలబడి అతను ఆమె మెడ నరాలు, భుజాలు, వీపు, నడుము, పిరుదుల వరకూ మెత్త మెత్తగా మెథడికల్‌గా ఒత్తసాగాడు. ఆమెకు చాలా సుఖంగా వుంది.

అతను తనకోసం ఎంత శ్రద్ధ తీసుకుంటున్నాడు? నోడౌట్ తన భర్తకూ తనంటే ప్రేమే కాని ఉద్యోగం చేస్తానంటే కస్సుమంటాడు. అన్ని డిగ్రీలుండి ఇంట్లో కూర్చోటమంటే తనకు ఇష్టముండదు. ఐనా ఈ ఒక్క విషయంలోనే కదా తమకు అభిప్రాయభేదం! ఐనా భర్తకు కాంప్రమైజు అనేది లేదు.

అతను ఎంతో సుతారంగా మేసేజు చేస్తున్నాడు? జలజ శరీరం ఎంతో తేలికై మేఘాల్లో తేలిపోతూంది.

"లేవకండి—లినిమెంటు రాస్తాను."

మదన్ బాటిల్‌తో ఏదో ద్రవం తెచ్చి వీపుపై బ్లౌజుకు చీరకు మధ్య పూసి నెరిపాడు. ఆ ద్రవం పూసిన చోటంతా చల్లగా చెప్పలేనంత హాయి కలిగించిందామెకు.

మెడపైన రాశాడు. అక్కడ కూడా అదే హాయి.

"ఎలావుంది?"

"అద్భుతంగా వుంది"

"మరి మేసేజి చేసిన భాగమంతా రాసి మళ్ళీ మేసేజు చెయ్యాలి. ఇష్టమేనా?"

"వైద్యుడి దగ్గరా, ప్లీడరు దగ్గరా రహస్యాలు ఉండ కూడదంటారు. మీ ట్రీట్‌మెంటుకి నా అభ్యంతరంలేదు. నే నిప్పుడు పూర్తిగా మీ చేతుల్లో ఉన్నాను."

"దటీజే గుడ్ గర్ల్"

మదన్ ఆమె బాక్ ఓపెన్ బ్లౌజు హుక్స్ చాకచక్యంగా విడదీయగా బ్లౌజు పక్కలకి జారిపోయింది. ఆమె బ్రాహుక్ కూడ విడదీశాడు. నిగనిగా బంగారంలా మెరుస్తున్న నున్నని ఆమె వీపుపై ఆ ద్రవం పూసి నెరిపాడు. ఆ భాగ మంతా ఆమెకు మితిలేని హాయిగా అనిపించింది.

ఇక ఆమె పర్మిషన్ కోసం చూడకుండా చీర కుచ్చిళ్ళు ఊడదీసి, లంగా బొందు వదులుచేసి పిరుదుల క్రింది వరకూ చీర, లంగా జార్చి ఇసుక తిన్నెల్లాంటి ఆమె పిరుదులపై ఆ ద్రవం పూశాడు. ఆమెకు అలవికానంత హాయితో శరీరం దూదిపింజలా తేలికై గాలిలో ఎగిరిపోతున్నట్లు అనిపించింది.

విస్కీ ప్రభావం ఆమెపై పూర్తిగా పని చేస్తోంది. మదన్ ఆచ్ఛాదనలేని ఆమె మెడనుండీ పిరుదుల వరకూ మళ్ళీ మేసేజింగు ప్రారంభించాడు.

భుజాల దగ్గరనుండి క్రిందికి వస్తున్నప్పుడు మాత్రం

అతని చేతులు జారి వేళ్ళ చివరలు ఆమె వక్షోజాలను సగంవరకూ స్పృశించి ఒత్తసాగాయి. ఆ ద్రవం వల్ల వేళ్ళు జారటంవల్ల అలా ఔతోంది కాని, అతనికి దుర్బుద్ధి లేదని సరిపెట్టుకోసాగింది జలజ. మత్తుతో పాటు పురుష స్పర్శ కూడా ఆమెను మత్తెక్కిస్తోంది.

తన ఉద్యోగం విషయంలో జరిగిన రగడ మూలంగా వారం రోజులబట్టీ భర్తతో ఎడముఖం పెడముఖంగా ఉంటోంది. అందువల్ల కూడా అతని వెచ్చని స్పర్శ కీలక స్థానాల్లో ఆమెలో గిలిగింతలతోపాటు కోరికను కూడా రేపుతోంది.

మేసేజింగులో నిజంగా అతను ఎక్స్పర్టే! అంత లైట్ హెడెడ్ ఫీలింగు ఆమె జన్మలో ఎప్పుడూ అనుభవించలేదు.

మేట్రెస్ చిన్నగా కదిలింది. ఆమె మెడపై వెచ్చటి నిశ్వాసం తగిలింది. క్రమంగా ఆమె వీపుపై అతని ఛాతీ ఆనింది.

నర్వ్ సెంటర్సు ఎక్కడఉంటాయో డాక్టర్లకు కాక మరెవరికి తెలుస్తుంది? మదన్ ఆమె మెడపైన కిస్ చేసి సుతారంగా పంటితో నొక్కాడు.

ఆమె కోపం మరిచిపోయింది. ఒళ్ళు వేడెక్కిన మత్తులో కైపు ఆ కైపులో బలీయమైన వాంఛ. తప్పు చేస్తున్నానేమో అనే భయం, అతనిని తోసేసి పారిపోదామనే పిరికితనం. కాని, తన భర్త గోవిందం చదువుకునే రోజుల్లో ఎవరో అమ్మాయితో ప్రేమాయణం నడిపాడని అనుమానం—ప్రూఫ్ లేదుకాని! అంతే!

భర్తకి చెల్లినది, తనకు చెల్లదా? మగాడికో నీతి

ఆడదానికో నీతినా? పైగా తన అందం ఓ పరాయి మగాణ్ణి ఉసిగొలిపి రెచ్చగొట్టి పిచ్చెక్కిస్తోందనే తలపే జలజకు మధురంగా ఉంది అందువల్ల తప్పులేదు. ఇచ్ఛాపూర్వకంగా లొంగిపోతేనేం?

జలజ ఉవ్వెత్తున విజృంభించే కోరికను ఆపుకోలేకపోయింది. చేతులెత్తి అతని తలను తన మెడకు బలంగా అనుముకుంది.

ఎప్పుడైతే గ్రీన్ సిగ్నల్ రెస్పాన్సు వచ్చిందో మదన్ పులిలా విజృంభించాడు.

2

గోవిందం బజార్లో ఆపిల్సు కొంటూ ఉండగా ఇంట్లో కత్తి విరిగిపోయిన సంగతి గుర్తొచ్చి ఫ్లిప్‌నైఫ్ కొన్నాడు. ఇంటికి వస్తూ యాధాలాపంగా దారిలోని క్లినిక్ చూశాడు. అప్పుడు జ్ఞాపకం వచ్చింది తన భార్య ఆ టైములో అక్కడ ఉండవచ్చునని. సాధారణంగా జలజ అతనితో చెప్పకుండా ఏ పనీ చెయ్యదు.

గోవిందం క్లినిక్ తలుపు తెరుచుకుని లోనికిపోగా బోయ్ లేడు మందార ఎదురయింది. ఆమె తార్పుడు కత్తె అని తనకు తెలుసు. అమ్మాయిల్ని మాయమాటలు చెప్పి "వృత్తి"లోకి దించటంలో అందెవేసిన చెయ్యి. పెళ్ళి కానివాళ్లూ పెళ్ళయిన యువతులూ కూడా ఒకసారి రొంపిలోకి దిగాక, వాళ్ళను బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బు గుంజుతూ ఉంటుంది. ఈ సమయంలో ఈమె ఇక్కడ ఎందుకువుందీ?

"జలజ కాని వచ్చిందా?"

"జలజ ఎవరండీ? ఇక్కడికెవరూ రాలేదు."

ఆ దొంగముండ బెదురుచూపుల వాలకం చూడగానే

జలజ ఆమె మోసంలో పడిందా అనే అనుమానం మొదటి సారిగా కలిగింది గోవిందానికి.

"డాక్టరు గారేరీ?"

"ఏదో కేసొస్తే బైటికి వెళ్ళారు."

మళ్ళీ బెదురుచూపులు. గోవిందం అనుమానం దృఢ పడింది. సూటిగా మూసిన లోపలిగది తలుపులవైపు వెళ్లాడు. మందార వచ్చి అడ్డంగా నిలబడింది. ఆమెను బలంగా ఒక్కతోపు తోసి తలుపు తీసి లోపలికి చూసి కొయ్యబారి పోయాడు.

అక్కడ మేట్రెస్‌పై తీరుబడిగా తన భార్యను సంభోగిస్తున్నాడు డాక్టరు. మంచి క్లైమాక్సులో వుంది సీను—

మందార రాక్షసిలా గోవిందాన్ని ఇవతలకు లాగి బయటకు నెట్టే ప్రయత్నం చేస్తూ పెనుగులాడుతున్నది. ఇద్దరూ పళ్ళ బుట్టవద్దకు వచ్చి పడ్డారు.

గోవిందం అరవకుండా ఆమె నోరునొక్కి ప్లాష్‌లా ఫ్లిప్ నైఫ్ ఓపెన్‌చేసి ఆమె గుండెల్లో లోతుగా దిగేశాడు. రక్తం షాంపెన్‌లా చిమ్మింది. మరుక్షణం ఆమె దేహం అచేతనంగా నేలకూలింది.

గోవిందం తలుపు తీసుకుని లోనికి వెళ్ళాడు. కింద పరిచిన తివాచీ వల్ల ఏం శబ్దం కాలేదు. తన భార్యపై కౌగిలించుకుని రెస్టు తీసుకుంటున్నాడు డాక్టరు.

గోవిందం డాక్టర్ని ఒక్క ఉదుటున లాగి అతను ఆలోచించుకునే వ్యవధి ఇవ్వకుండా గుండెల్లో కత్తి లోతుగా దిగేశాడు.

"అబ్బా" అని కేకపెట్టి డాక్టరు నేలకి ఒరిగాడు. ఆ కేక ఆ నాలుగు గోడల మధ్యనే ప్రతిధ్వనించి సమసి

పోయింది.

గాభరాగా లేచి ప్రత్యక్షంగా జరిగిన హత్యను చూసి జలజ కెవ్వుమంది భర్తను చూసి గబగబా బట్టలు ఎరుకుంది. గోవిందం జలజ గూబ అదిరేలా లెంపకాయ కొట్టాడు. ఆమె కళ్ళు బైర్లుకమ్మి మత్తు దిగిపోయింది.

"నీతో తప్ప నాకు ఏ ఇతర స్త్రీతోనూ సాంగత్యం లేదు. కాని, నువ్వు చేసిన పనేమిటి? మంచి ఉద్యోగమే ఇప్పించాడుగా?"

జలజ సిగ్గుతో కుంచించుకుపోయి ఆదరాబాదరాగా బట్టలు వేసుకుంది. గోవిందం ఆమెను బయటికి తీసుకుపోయాడు. ముందు గదిలో రక్తం మడుగులో పడివున్న మందార శవాన్ని చూసి ఆమె మళ్ళీ కెవ్వుమంది.

"ఈమె నగరంలో ప్రముఖ తార్పుడుక తె! నీలాంటి అమాయకురాళ్ళు ఎంతమందో మోసపోయారు దీనివల్ల."

అప్పుడనిపించింది జలజకు అది మంధర అని!

బయటపడగానే ఏమీ తెలియనట్లు బస్టాండుకి రిక్షా బేరమాడాడు గోవిందం భార్యాభర్తలిద్దరూ అక్కడ బయలుదేరుతున్న బస్సులో జలజ పుట్టింటకి బయలుదేరారు తను వ్యభిచరించినా కేవలం అది తన తెలివిమాలినతనం, అమాయకత్వంవల్లనే అని క్షమించిన భర్తకు మనసులోనే జలజ కృతజ్ఞతలు అర్పించింది.

* * *

కత్తిపై వేలిముద్రలు పాత నేరస్తులవి కావు డాక్టరు పరిచయస్థులవీ. పేషంట్లవీకావు. పోలీస్ కుక్కలు బస్టాండు వరకూ వెళ్ళి ఆగిపోయాయి. ఎటువంటి ఆధారాలు దొరకని కారణంగా నేరస్తులూ దొరకలేదు. □

విషప్రయోగం

ఎమ్.వి.వి.సత్యనారాయణ



డిటెక్టివ్ శిరీష్ తలెత్తి ఆమెను చూశాడు.

"రండి! పురుషోత్తంగారు రాలేదా?" అన్నాడు శిరీష్.

ఆమె తల అడ్డంతిప్పి, డ్రాయింగ్‌రూంలోకి వచ్చి కూర్చుంది.

"చెప్పండి అనసూయగారూ! ఏమిటి విశేషం?"

అనసూయ నిట్టూర్చింది. "నా డబ్బుకోసమే పురుషోత్తంగారు నన్ను పెళ్ళిచేసుకున్నారు. ఇప్పుడు ఆ డబ్బుకోసమే నన్ను చంపాలని చూస్తున్నారు."

శిరీష్ నిర్ఘాంతపోయాడు. "అనసూయగారూ! మీర నేదేమిటి?"

"నిజం శిరీష్‌గారూ! ఆయన నా అడ్డు తప్పించుకోవాలని చూస్తున్నారు. మీరు నన్ను నమ్మాలి!" అంది.

శిరీష్‌కు వాళ్ళ కుటుంబంతో మంచి పరిచయం వుంది.

"యవ్వనం వుద్రేకంలో ఏదో తప్పుపని జరిగిపోయింది శిరీష్‌గారూ! అందుకు నేను అనుక్షణమూ చింతిస్తున్నాను. నా పాపం మూలంగా నాకు సరయిన పెళ్ళి సంబంధం ఏదీ రాలేదు. నన్ను క్షమించి తనదాన్ని చేసుకున్నట్టుగా పురుషోత్తంగారు గొప్ప నాటకమాడారు. పెళ్ళయినప్పట్నించి కనిపెడుతున్నాను. నా మీద విష ప్రయోగం అమలు చేస్తున్నారు."

"విష ప్రయోగమా?"

"వారికి కేరెలెస్ యిన్వెస్ట్‌మెంట్స్‌లో ఉద్యోగం మూలంగా ప్రతినెలా సగంరోజులు కాంప్‌లో వుంటారు. ఆయన ఉద్యోగం భీమా ఏజెంట్ ఉద్యోగంలాంటిది. ఆయన యింట్లో వున్నకాలంలో నా మీద విషప్రయోగం చేస్తున్నారు."

"విషప్రయోగం ఎలా జరుగుతోంది?"

"అన్నంలో, కూరలలో, మజ్జిగలో, రాత్రిపూట తాగే పాలలో, అవకాశం దొరికితే మంచినీళ్ళలో... అన్నింట్లోనూ నాకు రుచిలో తేడా కనిపిస్తోంది."

"అంటే ఆయన మీకంటె ముందుగానే వెళ్ళి ఆ యా

పదార్థాల్లో విషం కలుపుతున్నారంటారా?"

"అవును శిరీష్‌గారూ! ఆయన జేబులో విషంతో నిండిన 'ఫిల్లర్' ఎప్పుడూ వుంటుంది. రెండుబొట్లు పిండి ప్రక్కకు తప్పుకుంటూంటారు."

"పురుషోత్తంగారు విష ప్రయోగం చేయడం మీ కంటితో మీరు చూశారా?"

"లేదు"

"ఆయనే విష ప్రయోగం చేస్తున్నట్టుగా మీరెలా భావిస్తున్నారు?"

ఆమె కొద్దిసేపు తటపటాయించి చివరకు అంది.

"ఆయన వూరినుండి రాగానే నామీద వల్లమాలిన ప్రేమ కురిపిస్తారు.

నేను సేవించ దల్చుకున్న ప్రతిపదార్థమూ ఆయనే స్వయంగా అందిస్తారు. నేను కాదనలేను. భయంతో కొయ్యబారిపోతాను. నా మీద విషప్రయోగం జరుగుతోందని తెలుసు. అయినా ఏమీ చేయలేని దుస్థితిలో పడిపోతూంటాను. నా పరిస్థితికి నేనే కుమిలిపోతూంటాను."

"పురుషోత్తంగారు ప్రస్తుతం నగరంలో వున్నారా?"

"లేరండి. ఈ రోజే కాంప్‌నుండి తిరిగి వస్తారు."

"ఎంతకాలమయింది. ఆయన కాంప్‌కి వెళ్ళి!"

"నాలుగు రోజులు!"

"నాలుగు రోజులుగా మీ మీద ఎలాంటి విష ప్రయోగమూ జరుగలేదు. అంతేకదా!"

"అవును శిరీష్‌గారూ!"

"ఇప్పుడు నన్ను ఏం చేయమని మీ వుద్దేశ్యం?"

"ఆయన నా మీద విష ప్రయోగం ఏ రకంగా చేస్తున్నారో, అసలది ఏం విషమో....ఎంతకాలంలో నా ప్రాణం

తీస్తుందో...." ఆమె గొంతు వణికింది.

శిరీష్ నిట్టూర్చి "అనసూయగారూ! మీ కంటితో చూడని విషయం గురించి విపరీతంగా వూహించుకుని భయభ్రాంతులవుతున్నారు. మీ వారిని వెంటాడుతాను. ఆయన మీ మీద విష ప్రయోగం చేస్తున్నదీ లేనిదీ తెలుసుకుంటాను అన్నట్టు....నాకో సందేహం...." అన్నాడు.

"అడగండి!"

"మీ వారు కాంప్‌లో వున్నప్పటికీ, కాంపు నుండి వచ్చినప్పటికీ మధ్య వ్యవధిలో మీకు పదార్థాల రుచిలో మార్పు కనిపిస్తోందన్నారు. ఆరోగ్య పరిస్థితిలో కూడా మార్పు వుందా?"

"ఆఁ! తప్పకుండా వుంటోంది. ఆయన యిక్కడ వున్నంత కాలం నిస్సత్తువా, నిరుత్సాహమూ ఒంట్లో చోటు చేసుకుంటాయి నాలుక అరుచిగా వుంటుంది. కడుపులో వికారంగా వుంటుంది."

"రక్త పరీక్ష చేయించుకుంటారా? విషప్రయోగం మాట నిజమే అయితే రక్త పరీక్షలో ఆ విషయం నిర్ధారణ అవుతుంది."

ఆమె తలూపింది.

"బయల్దేరదామా?"

ఆమె లేచింది. డిటెక్టివ్ శిరీష్ కారు తీశాడు.

2

"స్ట్రిక్‌నైన్ హైడ్రోక్లోరైడ్!" అన్నాడు కెమిస్ట్.

డిటెక్టివ్ శిరీష్ పరిశోధనా నాళికలోకి చూశాడు. తలూపి అతడందించిన కాగితం చదివాడు అనసూయ రక్తంలో స్ట్రిక్‌నైన్ హైడ్రోక్లోరైడ్ విషం ఏ మోతాదులో వుందో తెల్లకణాల ఎర్ర రక్తకణాల శాతం యెంతో వాటిలో

మరణించిన శాతం సంఖ్య యెంతో రాసివుంది.

"స్ట్రిక్నైన్ హైడ్రో క్లోరైడ్ నెమ్మదిగా పని చేసే విషం. ఈ పరిస్థితిలో ఎక్కువ మోతాదు తీసుకుంటే సులువుగా ప్రాణం పోతుందనుకోండి. ఆ విషయం మీరు వూహించగలరు" అన్నాడు కెమిస్ట్.

డిటెక్టివ్ శిరీష్ అతడిని రెండు మూడు ప్రశ్నలడిగి కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. ఫీజు చెల్లించి బయటకు నడిచాడు. బయట కుర్చీలో అనసూయ కూర్చునివుంది. శిరీష్‌తో కలసి బయటకు నడిచింది.

కారులో అడిగాడు శిరీష్.

"మీ మీద విషప్రయోగం జరుగుతోంది. మీ అనుమానం నిజమే! మీ అనుమానాన్ని మీ మేనకోడలు వాసంతికి చెప్పారా?"

"లెదు శిరీష్‌గారూ!"

"విష ప్రయోగం జరుగుతున్నట్టు మీకే అనుమానం వచ్చిందా?"

ఆమె ఒకటి రెండు క్షణాలు తటపటాయించి తలూపింది.

కారు ఆమె యింటి ముందాగింది.

"మా వారు యింకా రాలేదు" అంది అనసూయ.

డిటెక్టివ్ శిరీష్ యింట్లోకి నడిచాడు. వాసంతి నవల చదువుకుంటోంది. శిరీష్ యిల్లంతా వెతకడం మొదలు పెట్టాడు. విషం సీసా కానీ అలాంటి అనుమానించదగిన పదార్థంగానీ, అపాయకరమైన మాత్రలు కానీ భస్మంకానీ కనిపించలేదు.

"మీ వారు వచ్చాక పరిస్థితిలో మార్పు రావచ్చును" అన్నాడు శిరీష్.

అనసూయ తలూపింది.

"ఆయన రాగానే మీకు ఫోన్ చేయనా?" అంది అనసూయ.

"తప్పకుండా."

"నన్ను ఎలాంటి జాగ్రత్తలు తీసుకోమంటారో చెబుతారా?"

"నిశితమైన పరిశీలన! ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించండి. గుంభనంగా వుండండి. అంతే నేను కోరేది" శిరీష్ పెద్ద పెద్ద అంగలేసుకుంటూ బయటికి నడిచాడు.

3

టెలిఫోన్ గణగణలాడింది. డిటెక్టివ్ శిరీష్ బద్ధకంగా నోరావలించి బెడ్ మీద యిటు తిరిగి రిసీవరందుకున్నాడు.

"శిరీష్‌గారూ! అనసూయను మాట్లాడుతున్నాను."

"చెప్పండి!"

"నిన్న వారు రాగానే మీకు ఫోన్ చేసి తెలిపాను కదా!"

"అవును. నిన్నంతా మీ జాగ్రత్తలో మీరున్నారు కదా!"

"ఉన్నాను. అంతేకాదు శిరీష్‌గారూ! ఆయన నాకు విష ప్రయోగం యెలా చేస్తున్నారో అర్థమయింది!"

"ఎలా?" శిరీష్ లేచి కూర్చున్నాడు.

"నేను వాడే టూత్ పేస్ట్ మారిపోయింది."

"ట్యూబ్ మారిందా?"

"అవును సార్! అదే కంపెనీది. రాత్రి వరకూ నేను వాడిన ట్యూబ్ వేరు. ఇప్పుడు బాత్‌రూంలో వున్న ట్యూబ్ వేరు."

"గుడ్. దాన్ని భద్రపరచండి! కొద్దిసేపట్లో వస్తు

న్నాను."

"థాంక్స్ సార్!" అవతల క్లిక్ మంది.

డిటెక్టివ్ శిరీష్ కాలకృత్యాలు ముగించుకుని కారులో అనసూయ యింటిముందు దిగాడు.

పురుషోత్తం బల్లముందు కూర్చుండి ఏదో రాసుకుంటున్నాడు. శిరీష్‌ను చూస్తూనే తెల్లబోయి అంతలోనే తేరుకుని, "రండి, బాగున్నారా?" అన్నాడు.

శిరీష్ తలూపి, అతడి కెదురుగా కుర్చీ లాక్కుని కూర్చున్నాడు.

"ఏమిటిలా వచ్చారు?" అడిగాడు పురుషోత్తం.

"మీ శ్రీమతిగారితో రెండు ముక్కలు చెప్పాలి!"

"తప్పకుండా! పిలిపించ మంటారా? లోపలకు వెళ్తారా?"

"లోపలికే వెళ్తాను!" శిరీష్ లేచాడు. లోపలి గదిలోకి వెళ్ళాడు.

అనసూయ వంటింట్లో వుంది.

"ట్యూబ్ చూపిస్తారా?" అడిగాడు శిరీష్.

ఆమె అటూ యిటూ చూచి, మూలనున్న చెత్తబుట్ట లోంచి టూత్‌పేస్ట్ ట్యూబ్ తీసింది.

"నేను మామూలుగా వాడే ట్యూబ్ మధ్యలో సొట్టపడి వుండదు. అడుగుభాగం నుండీ పిండుకుంటూ వస్తాను. ఇది కూడా యింతమించు అలాగే వాడినా అవనంగా మధ్యలో సొట్టపడివుంది. మీరు నన్ను నిశితమైన పరిశీలన చేయమని సూచించారు. కాబట్టే ట్యూబ్ మారినట్టు కని పెట్టగలిగాను" అంది అనసూయ.

శిరీష్ దాని మూత తెరిచాడు. ట్యూబ్‌లో పేస్ట్ మామూలుగా వుంది. మూతమూసి వెనుకవైపు సీల్

చూశాడు. అది కంపెనీవారు వేసిన సీలే! ట్యూబ్‌ను జేబులో వేసుకున్నాడు.

"విషం సీసాకానీ .... పొట్లంకానీ .... దొరికాయా!" అన్నాడు.

ఆమె తల అడ్డంగా త్రిప్పింది.

"మీవారు మీతో మామూలుగా వున్నారా?"

"ఘండబోయారు. కాని మీరు సూచించినట్టుగా నా హద్దులో వున్నాను."

"ఆయన కోపం తెచ్చుకున్నారా?"

"లేదనుకుంటాను. మామూలుగానే వున్నారు."

"పరిశోధనశాలకు వెళ్ళి మరల వస్తాను."

ఆమె తలూపింది.

శిరీష్ కారులో బయలుదేరాడు. పేస్ట్‌ను రసాయనిక పరీక్ష చేయించాడు. కెమిస్ట్ ఆశ్చర్యంగా చూశాడు.

"స్ట్రిక్నైన్ హైడ్రోక్లోరైడ్ వుంది!" అన్నాడు కెమిస్ట్

"పేస్ట్ అంతటా సరిసమానంగా పరచుకుని లేదు—కదా!"

"అవును సార్! సరిసమానంగా పరిచిలేదు. ద్రవ పదార్థ రూపంలో పేస్ట్‌లోకి నాలుగుప్రక్కలా యింజెక్ట్ చేశారు."

డిటెక్టివ్ శిరీష్ ట్యూబ్‌ను తిరిగి జేబులో వేసుకున్నాడు. తిరిగి వచ్చి పురుషోత్తం యింటికి ఎదురుగా వున్న లైబ్రరీలో కాపు వేసుక్కూర్చున్నాడు. కారును వెనుక వీధిలో పార్క్ చేశాడు.

అనసూయ, పురుషోత్తం యింట్లోంచి బయటపడ్డారు. రోడ్డు అంచున నిలబడి అటూ యిటూ చూస్తున్నారు.

కొన్ని నిమిషాలతర్వాత ఖాళీటాక్సీ పట్టుకుని వెళ్ళిపోయారు.

నిమిషాలు గడుస్తున్నాయి. ఆ యింట్లోంచి వాసంతి యివతలకు వచ్చింది. యింటికి తాళంపెట్టి రోడ్డుమీదకు వచ్చింది.

ఆమె ముందు కారాగింది. కారులోకి చూచి వులిక్కి పడ్డాడు శిరీష్. డ్రయివింగ్ సీట్లో కూర్చున్న యువకుడిని చూస్తూ అతడిలో ఆలోచనలు పరి పరి విధాలపోతున్నాయి.

కారు కదిలిపోయింది.

డిటెక్టివ్ శిరీష్ రోడ్డుదాటి గుమ్మంముందు నిలబడ్డాడు. జేబులోంచి మారు తాళంచెవులగుత్తి తీశాడు. యింట్లోకి నడిచాడు. తలుపుదగ్గరకు చేరవేసి పురుషోత్తం వాడుకునే గదిలోకి నడిచాడు. జేబులు సొరుగూ, బట్టలస్టాండూ వెతకసాగాడు. బట్టలపెట్లో చివరకు సిరంజి దొరికింది.

గదిలో ఒకమూలగా కాగితాలు కాల్చిన మసివుంది. డిటెక్టివ్ శిరీష్ వాటిని పరిశీలించి చూశాడు. కాగితం కాలకుండా మిగిలిన చిన్న ముక్క వుంది.

కాగితం అందుకున్నాడు శిరీష్. వాక్యం ముక్క మాత్రమే వుంది.

'కాల్చేయ్. వుంచకు!'

కాగితం ముక్కను జేబులో వుంచుకున్నాడు.

డిటెక్టివ్ శిరీష్ యింట్లోంచి బయటపడ్డాడు.

4

"మిస్టర్ భరణీ! మీతో చిన్న విషయం మాట్లాడాలి!"

భరణి తలెత్తిచూశాడు. డిటెక్టివ్ శిరీష్.

"కూర్చోండి సార్! చెప్పండి!" అన్నాడు భరణి.

"వాసంతిని ప్రేమిస్తున్నారా మీరు?"

"అవునుసార్! త్వరలో పెళ్ళి చేసుకోవాలనుకుం

టున్నాం."

"ఆలస్యం.... అమృతం.... విషం!"

"నిజమేసార్! నాకు యింకా సరయిన ఉద్యోగం రాలేదు. ఒకటి రెండు నెలలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగం వస్తుంది. అంతవరకూ కాచుక్కూచోవాలి."

"అనసూయగారి మీద విష ప్రయోగం చేస్తున్నారు పురుషోత్తంగారు. మీకు తెలుసా?"

"తెలియదు సార్! చేస్తారని మాత్రం నాకు తెలుసు!"

"చేస్తారని తెలుసా? అదేమిటి?"

"పురుషోత్తంగారికి నా మీదా, అనసూయగారి మీదా అనుమానం సార్? నేను వాసంతిని కలుసుకోవడానికి కాకుండా అనసూయగారి కోసం ఆ యింటికి వస్తున్నానని ఆయన అనుమానం!"

"అలాగా!"

"అవును సార్! ఆయన వొట్టి అనుమానం మనిషి!"

"అనసూయగారికి ఆయనను పెళ్ళాడకముందు ఒకరితో ప్రేమ వ్యవహారం నడిచిందట ఆ విషయం పురుషోత్తం గారికి తెలుసు!"

భరణి తలూపాడు.

"మీ యింటి అడ్రసు రాసియిస్తారా?"

భరణి కాగితం ముక్కమీద అడ్రసు రాసియిచ్చాడు.

5

అనసూయ, పురుషోత్తంగారు భోజనం బల్లముందు కూర్చున్నారు. భోజనం మధ్యలో అనసూయ లేచివెళ్ళి పచ్చడి సీసా తీసుకువచ్చింది.

"వాసంతి ఎటువెళ్ళింది?" అడిగాడు పురుషోత్తం.

"ఏమో.... మనం యిక్కడ వున్నామని అటుప్రక్క

తన గదిలోకి వెళ్ళిపోయిందేమో!"

ఇద్దరూ భోజనం ముగించుకున్నారు. పురుషోత్తం తన గదిలోకి వెళ్ళిపోయాడు. వాసంతి భోజనానికి వచ్చింది. పది నిమిషాల తర్వాత ఆడవాళ్ళిద్దరూ హాలులో కూర్చు న్నారు.

టెలిఫోన్ గణగణ లాడించి.

అనసూయ రిసీవరెత్తింది. అవతలనుండి చెప్పేది విన్నది. తరువాత. "సారీ....రాంగ్‌నంబర్...." అని ఫోన్ పెట్టేసింది. తిరిగి కుర్చీలో కూర్చుంది.

అయిదు నిమిషాలు గడిచాయి. అనసూయ కడుపు పట్టుకుంది. వెక్కింది. బరువుగా వూపిరి పీల్చుతూ ఆయా సంగా కుర్చీలో కదలసాగింది.

"అత్తయ్యా. ఏమయింది?" అడిగింది వాసంతి.

"కడుపులో వికారంగా వుంది. ప్రేగులు ఉండలు చుట్టుకుంటున్నటూ అజీర్ణం నొప్పిలాంటి బాధా అను భవిస్తూన్నట్టు ఆవేదనా...." అనసూయ అల్లల్లాడిపోతోంది. వాసంతికి కాళ్ళూ చేతులూ ఆడటంలేదు.

"మామయ్యా....మామయ్యా...." అరచింది వాసంతి.

పురుషోత్తం పరుగెత్తుకువచ్చాడు.

"డాక్టర్‌కి ఫోన్‌చెయ్యి వాసంతీ!" అరిచాడు పురు షోత్తం.

"అమ్మా....అయ్యో....ఆ దారిన........భరణికి...." మూలుగుతోంది అనసూయ చెంగున కట్టిన మాత్ర అందు కుంది. చటుక్కున గొంతులో వేసుకుంది.

పురుషోత్తం ఆమెను జాలిగా చూశాడు.

అనసూయకు కళ్ళు మూతలు పడుతున్నాయి.

6

డిటెక్టివ్ శిరీష్ ఆమె చెయ్యిపట్టుకుని నాడి చూశాడు. పెదిమ విరచి చేతిని మెల్లగా మంచంమీద పెట్టేశాడు. మంచం చుట్టూ డాక్టరూ, భరణీ, వాసంతీ చుట్టు ముట్టి వున్నారు.

"ఏం జరిగింది శిరీష్‌గారూ? ఇదంతా నాకు అయోమయంగా వుంది. ఇద్దరమూ కలసి భోజనం చేశాం. ఒక గంట తేడాలో నా భార్యకు ఏం జరిగింది?" పురుషోత్తం దుఃఖిస్తున్నాడు.

శిరీష్ అతడిని సమీపించి, "దయచేసి మీ జేబులు ఒకసారి వెతకనిస్తారా?" అన్నాడు.

పురుషోత్తం అయోమయంగా చూచి చేతులెత్తాడు. డిటెక్టివ్ శిరీష్ చేతికి పల్చటి గ్లవ్స్ తొడుక్కొని అతడి జేబులు వెతికాడు. చొక్కా ప్రక్కజేబులో సీసా దొరికింది. సీసాకు ఫిల్లర్ తగిలించివుంది. మూత తప్పించి సీసా తలకిందులు చేశాడు. సీసాలోంచి బొట్లు బొట్లుగా ద్రవం పడుతోంది.

సీసాను యధా ప్రకారంగా మూత మూసి "ఇది స్ట్రిక్నైన్ హైడ్రోక్లోరైడ్ అనే విషం: ఆమె రక్తంలో యిదే విషం చాల మొత్తంలో జమ అయివుంది. ఏమంటారు?" అన్నాడు శిరీష్.

పురుషోత్తం ఆశ్చర్యంలోంచి తేరుకోలేదు.

శిరీష్ చురుకుగా అనసూయ వైపుగా కదిలి, "ఈ అమాయకురాలు తన మీద విషప్రయోగం జరుగుతోందని గగ్గోలెత్తిపోయి ఆత్మరక్షణ కోసం నన్ను పరిశోధనకు

నియమించుకుంది. అయినా సరే ఈ పూట ఆమె సేవించిన పదార్థాలలో స్ట్రిక్నైన్ హైడ్రోక్లోరైడ్ కలిపి ఆమె ప్రాణాలు తీశారు. నేను ఒక అమాయకురాలిని కాపాడలేక పోయాను" అన్నాడు.

"నేను నా భార్యను హత్యచేశానని కదూ మీ వుద్దేశ్యం?"

వాసంతివైపు తిరిగాడు శిరీష్. "ఒక నయవంచకుడిని నీ ఆత్మీయుడిగా అంగీకరించగలవా వాసంతీ?" అన్నాడు.

వాసంతి తల అడ్డంగా తిప్పింది.

"నువు కోరుకుని జీవితం పంచుకోవాలనుకున్న నీ భరణి హంతకుడు అంటే సహించి వూరుకోగలవా?"

భరణి చివాలున తలెత్తి చూశాడు.

"ఏం భరణీ! వులిక్కిపడ్డావ్....అనసూయను హత్య చేసిన నేరం నీ మీదకు రాదనుకున్నావ్. అనసూయ మీద విష ప్రయోగం చేశావు. ఆమె మీద పురుషోత్తంగారు విషం ప్రయోగిస్తున్నట్టుగా అమెకు ఆకాశరామన్న చీటీలు రాశావు. పరోక్షంగా విషం ఎలా అందుతోందో ఆమెకు రాయడమే కాకుండా, ఆమెను అనుక్షణం వెంటాడుతూ విష సేవనంపట్ల విపరీతమైన భయభ్రాంతులు పెంచేశావు.

నిజానికి ఆమెమీద విషం ప్రయోగిస్తోంది నువ్వు! ఆమె సేవించే పదార్థాలలో, తాగే పానీయాలలో స్ట్రిక్నైన్ హైడ్రోక్లోరైడ్ కలుపుతున్నది నువ్వు! అనుమానం అతడి మీద కేంద్రీకరిస్తూ నువ్వు అనసూయకు అందించే వుత్తరాలు పురుషోత్తంగారి గదిలో కాల్చమని నిన్న సలహా యిచ్చావు. కాలకుండా మిగిలిన కాగితం ముక్కలో రాతతో నీరాత పోల్చి చూసుకున్నాను.

నేను అనసూయను ఉత్తరాల విషయం అడిగి నిర్ధా

రించుకున్నాను. లిమ్కా సీసాలలో స్ట్రిక్నైన్ హైడ్రో క్లోరైడ్ పెద్ద మొత్తంలో కలిపి ఫ్రిజ్‌లో సిద్ధంగా వుంచావు. అనసూయ తప్ప ఇంట్లో లిమ్కా ఎవరూ త్రాగరు. వాటిని రసాయనిక పరీక్ష జరిపి లిమ్కాసీసాలు మార్పించాను. అనసూయకు మరణ ముహూర్తం యీ రోజు పెట్టేశావని పసికట్టి ఆమెచేత బలమైన నిద్రమాత్ర మింగించాను. కొద్దిసేపట్లో ఆమె నిద్రలేస్తుంది" అన్నాడు శిరీష్.

పురుషోత్తం మరల ఆశ్చర్యంతో తలమునకలయాడు.

భరణి గుమ్మంలోకి పరుగెత్తబోయాడు. వాకిట్లో పోలీస్‌జీపు ఆగింది.

భరణి నిలబడిపోయాడు.

వాసంతి అరచేతులలో మొహం కప్పుకుంది.

శిరీష్ ఆమెను భుజంతట్టి "భరణి చంచలుడు. తనకు సరయిన ఉద్యోగంగానీ, తగినంత ఆస్తిగానీ లేకపోవడం వలన మీ మేనత్త ఆస్తిమీద కన్నువేశాడు. ఆమెను పురుషోత్తంగారు హత్యచేసినట్టు రుజువయితే, ఆమె తర్వాతి ఏకైక వారసురివి నువ్వే! అందుకే పురుషోత్తంగారి పెట్టెలో పిరంజీ, ఆయన జేబులో స్ట్రిక్నైన్ హైడ్రో క్లోరైడ్ విషం వున్న ఫిల్లరూ ప్లాంట్ చేశాడు భరణి.

అతడు యిప్పుడు లోపలికివస్తూ ముందు పురుషోత్తం గారి ప్రక్కకు చేరాడు. ఆయన కమీజ్ ప్రక్కజేబులోకి సులువుగా విషం ఫిల్లర్ వదిలాడు. అతడిని రప్పించమని అనసూయకు నేనే సలహా యిచ్చాను." అన్నాడు.

వాసంతి కళ్ళు వర్షిస్తున్నాయి. □



ఎన్ని సంవత్సరాలక్రితం ఆ గోడలు నిర్మించారోగాని అవి నల్లగానూ, భయంకరంగానూ ఉన్నాయి. నల్లటి ఆ గోడల నడుమ వాటికి దీటుగావున్న ఓ వ్యక్తి కూర్చుని కటకటాల వంక చూస్తున్నాడు. అతని ముందు ఓ పళ్ళెం

ఉంది. అది ఖాళీగా ఉంది. అతను గాలి పీలుస్తూ, వదలటం ఆ నిశ్శబ్ద వాతావరణాన్ని చీలుస్తున్నాయి.

అతని కళ్ళు తీక్షణంగా ఉన్నాయి ఇక్కడకు తీసుకు రాబడి రెండురోజులవుతుంది ప్రభుత్వం ప్రమాదకరంగా పరిగణిస్తున్న 'గ్రెగరీ' అతనే. అతన్ని పట్టిచ్చినవారికి ఏభై వేల రూపాయల బహుమానం ప్రకటించింది ప్రభుత్వం. తమలోని ఓ వ్యక్తి నమ్మకద్రోహంవల్ల అతను పట్టుబడటం జరిగింది.

గ్రెగరీకి ప్రాణాలమీద తీపిలేదు. తను పట్టుబడినట్లుగా తనవాళ్ళెవరికీ తెలియదు. తనింకా ఎక్కువకాలం బ్రతకడని స్పష్టంగా తెలుసు. కానీ....కానీ....తన చివరి రోజుల్లోని విషయాలు తనవారికి, ప్రజానీకానికి చేరాలి. ఎలా? దుర్భేద్యమైన ఈ జైలు గోడల్ని బద్దలు చేసుకొని బయటపడటం సంభవమా? ఎవరైనా దేవత ప్రత్యక్షమయి తనను మాయంచేస్తేగాని అది సాధ్యం కాకపోవచ్చు. గ్రెగరి ఆలోచనలు చిందర వందరగా ఉన్నాయి.

అతని సెల్ ప్రక్కనే మరో సెల్‌లో బంధించబడ్డాడు జేమ్స్.

అతను తెల్లగా వున్నాడు రాత్రంతా తెగతాగి ఆ ప్రభావంతో పదహారు సంవత్సరాల పిల్లని బలవంతంగా చెరిచి ఆ తర్వాత గొంతు పిసికి చంపి పట్టుబడి వచ్చాడు. అతనికి కూడా ప్రాణం అంటే తీపిలేదు. అందుకు కారణం తను చచ్చిపోగలననిగాని, తనను ఉరి తీయగలరనిగాని అతను భావించటంలేదు.

కాని జేమ్స్ ఆలోచిస్తున్నది ఈ నడుమ కాలం అంతా జీవితమంతా నిస్సారంగా గడిచిపోతుందనే. అంతకు

మించి అతన్ని బాధిస్తున్న విషయం మరోటుంది.

తన గది ప్రక్కన నల్లజాతి వాడున్నాడు!

తమ బానిసలుగా బ్రతుకుతున్న బ్రతకాల్సిన వారి ప్రక్కన తనున్నాడు. ఇది తనకు జరిగిన అవమానం కాదు. మొత్తం శ్వేతజాతికి జరిగింది. ఈ ప్రభుత్వం ఎందుకిలా చేసింది? జేమ్స్ తల పట్టుకొని కూర్చుండి పోయాడు.

జేమ్స్ కో విషయం తెలియదు.

శ్వేతజాతి ప్రభుత్వం నల్లవారిమీద ప్రేమతో ఈ చర్య తీసుకోలేదు.

ఆ చర్య వెనుక ఓ భయంకరమైన కుట్ర ఉంది.

ఆ గదిలో సమావేశమయిన అధికారులందరి చేతు ల్లోనూ వైన్ నింపబడిన గ్లాసులున్నాయి.

"ఛీర్స్"

"అత్యంత ప్రమాదకరమైన నల్లజాతి వీరుడు మనకు పట్టుబడిన శుభ సందర్భంలో" అన్నాడో ఆఫీసర్....

సిప్ చేస్తున్నారు.

"వాడితో చాలా డేంజర్. పట్టుకోగానే కాల్చి పారే యాల్సింది" అసహనంగా అన్నాడోవ్యక్తి.

"నిజమే. దట్ ఫెలో ఈజే డేంజరస్ ఏనిమల్".

"వాడ్ని పట్టుకొన్నట్లు ప్రపంచానికి తెలిస్తే మన మీదకు వత్తిడి వస్తుంది."

"వెంటనే వాడ్ని ఉరితీయాలి."

అన్నికంఠాలు ఏకగ్రీవంగా పలికాయి.

ఆ అధికారి చిరునవ్వు నవ్వేడు. అతని కళ్ళు నీలం రంగులో ఉన్నాయి. మీసాలు గొంగళిపురుగుల్లా ఉన్నాయి. ఆ కళ్ళలోకి చూస్తుంటే వెంటనే విషపు పురుగు గుర్తు

కొస్తుంది. అతను మెల్లగా సిప్ చేసి: అనంతరం గ్లాసు క్రిందపెట్టాడు.

అందరూ అతనివంక ప్రశ్నార్థకంగా చూస్తున్నారు.

"నిజమే. మీరు చెప్పినట్లు అతనో డేంజరస్ మేన్. అతన్ని కాల్చి చంపటమో, ఉరితీయటమో చేయాలి. అయితే ప్రభుత్వం ఆలోచనలు వేరే ఉన్నాయి. ఆ విషయంలో సక్సెస్ అయితేగాని చూచాయగానైనా మీకు చెప్ప దలుచుకోలేదు కాబట్టి ప్రెస్ చెయ్యకండి. వన్ థింగ్. వాడు మనకు దొరికిన విషయం మాత్రం రహస్యంగా ఉంచాలి. మన దేశంలో ప్రెస్ సెన్సార్‌షిప్ ఉంది. కాగా మన పత్రికలద్వారా ఈ విషయం బయటకు పొక్కే అవకాశం లేదు. నల్లవాళ్ళ లెటర్సన్నీ సెన్సారవుతున్నాయి. మన ప్రభుత్వ ప్రచారంవల్ల ఆ నల్లజాతిగొడ్లని ఏ శ్వేత జాతీయుడు అభిమానించగలడని నేననుకోను. అయినా అనుమానం వచ్చినవారి విషయంలో ఓ కన్నేసి ఉంచుతాం"

అంతా నిరాశగా చూశారు.

గ్రెగరీ వాళ్ళ దృష్టిలో ఎంత ప్రమాదకరంగా పరిణమించాడో వారి చూపులు తెలియచేస్తున్నాయి.

"ఏది ఏమైనా వాడిశవాన్ని త్వరగా చూడాలి" అన్నారు.

"ఖచ్చితంగా ఈలోపు మనం ఫార్మల్‌గానైనా వాడి మీద విచారణ జరిపించాలి."

"ఎందుకదంతా" అరిచాడొకతను.

"మనం ఏంచేసినా ప్రజా స్వామ్యయుతంగాచెయ్యాలి. సాక్షులు మనవారు. నేరారోపణలు చేసేది మనం. తీర్పు ఇచ్చేది మనం. జైలుగోడల నడుమ విచారణ గురించి అనుమానాలెందుకు?"

"అవునవును"

అధికారి తిరిగి గ్లాసందుకున్నాడు.

అతను ఎంత హుందాగా కనిపిస్తున్నా,

మేకమీద దూకుతున్న తోడేలులా ఉన్నాడాక్షణం.

2

అర్థరాత్రి ఎందుకో లేచాడు గ్రెగరి.

గాఢాంధకారం. ఆ కటిక చీకట్లో.

ముందేముందో కూడా కనిపించటంలేదు. కొంచెంసేపు అలానే చూస్తుండిపోయాడు.

అతనిలో ఏవేవో భావాలు ఎగిసిపడుతున్నాయి. అవన్నీ కాయితంమీద పెట్టగలిగితే ఎంత బాగుంటుంది. కానీ తనకు కలం, కాయితం ఎక్కడనుండి దొరుకుతాయి? తనచుట్టూ ఉంది బండరాళ్ళు, ఇనుపచువ్వలు. వాటికి మాత్రం తాను గొంతెత్తి చెప్పగలడు. రాతికి మొరపెట్టుకుంటే ఏం లాభం?

అవునూ ...ఇంతకూ మెలకువెందుకొచ్చింది?

తన శరీరంమీద ఏవో ప్రాకుతున్నట్లుగా అనుభూతి.

ఏమయి ఉంటాయి? చీమలా! అయితే మరికుట్టవే....

కుట్టని చీమలయితే చేతికి తగలాలి. శరీరం అంతా తడువుకున్నాడు. ఏమీ తగలటం లేదు.

శరీరంనిండా మెల్లగా సూదుల్తో గుచ్చుతున్నట్లుగా ఉంది. బాగా తిమ్మిరెత్తినప్పుడు కలుగుతుండే బాధకు గ్రెగరీ లోనయ్యాడు. ఏమిటిది? తన ఆరోగ్యంలో మార్పా?

వీల్లేదు. తన జీవితం ఎన్నెన్ని కంటక ప్రాయమైన మార్గాల్లో నడుస్తుందో తనకు తెలుసు. నీళ్ళు త్రాగకుండా రోజులు గడిపాడు తను. మైళ్ళకొలది దూరం నడిచాడు. అడవుల్లో వెళుతున్నప్పుడు ఎన్నెన్ని క్రూరమృగాలు

తటస్థపడ్డాయో! వర్షం కురిసి వెలిశాక అడవి దోమలు లేచి నిద్రిస్తున్న తనని బాధించినప్పుడు కూడా తన ఆరోగ్యం మీద ఎలాంటి ప్రభావం లేదు.

ఏదో జరుగుతోంది?

గ్రెగరి అంతరంగం హెచ్చరిస్తోంది,

ఏం చేయగలడు తను? ఏం చేయగలడు?

తిరిగి కళ్ళు మూసుకున్నాడు గ్రెగరీ.

అదే ఫీలింగ్!

శరీరం మీద కంటికి కనపడని శక్తులేవో దాడి చేస్తున్నట్లు....గ్రెగరి ముఖం నిండా చెమటలు. సన్నటి వెలుగు రేఖలు చొచ్చుకురావటం స్పష్టంగా తెలుస్తూనే వుంది. గ్రెగరికి తెల్లవారుతుందని అర్థమయింది. ఆ వెలుగులో ఈ మిస్టరీ విడిపోతుందికదా అని భావించాడు.

తెల్లవారింది.

తన శరీరంవంక ఆత్రంగా చూసుకున్నాడు. ఏమీ కనిపించటంలేదు. కానీ ఎందుకో తనలో వణుకు మొదలయింది. జ్వరం రాదుకదా....!

జ్వరం రాలేదుగాని మోషన్స్ ప్రారంభమయ్యాయి. సాయంకాలానికల్లా నీరసంగా తయారయ్యాడు.

తిరిగి గాఢాంధకారం!

"ఎందుకలా అయిపోయారు"

ఆశ్చర్యంగా తలెత్తాడు గ్రెగరి. అవును తను వింటున్నది మనిషి మాటల్నే. అవి తనను కాపలాకాస్తున్న సెంట్రీనుండి వస్తున్నాయి. కొంచెంసేపు మాట్లాడలేదు. ఇదో కుట్రకాదు గదా!

"గ్రెగరీ....మేం ఉద్యోగులమనే విషయం నిజమే. మాకూ హృదయం వుంది. ఈ దేశం మనది. నల్లవారూ,

తెల్లవారు అందరూ సమానమే" మెల్లగా అంటున్నా ఆ కంఠంలోని దృఢత్వానికి సంతోషంతో కదిలిపోయాడు గ్రెగరీ.

"అభినందనలు.... మీ పేరు"

"సెంట్రీ" అన్నాడతను.

తిరిగి ఆశ్చర్యపోయాడు గ్రెగరీ.

"అవును. అంతకంటే ప్రత్యేకత నా కవసరంలేదు. మీ త్యాగాలు నేను విన్నాను. శ్వేతజాతి జాత్యహంకారాన్ని నేనూ నిరశిస్తున్నాను."

అతని కంఠంలో నిజాయితీ ఉందనిపించింది. ఓవేళ అతను ప్రభుత్వంచే నియమించబడ్డా తను చేయగలిగిందేమీ లేదు. ప్రపంచ ప్రజల అభిప్రాయాల్ని పెడచెవినపెట్టి ఈ ప్రభుత్వం చాలామందిని ఉరితీయించింది.

అయినా గ్రెగరీకి ఆశ్చర్యం కలిగించే అంశం ఒక టుంది. తమ జాతివాడయిన ఓ వ్యక్తి విద్రోహం వలన తాను పట్టుబడటం జరిగింది. తమ జాతిని బానిసలుగా చూస్తున్నదానికి వ్యతిరేకంగా మాత్రమే తాము పోరాడేది. తనతోపాటు తన జాతి బానిసత్వంలో మగ్గిపోయినా ఫర్వా లేదు. అతను మాత్రం డబ్బుకు అమ్ముడుపోయాడు.

సరిగ్గా అందుకు వ్యతిరేకంగా ఓ శ్వేత జాతీయుడు తమపై ప్రేమను ప్రకటిస్తున్నాడు. విద్రోహం, వెన్నుపోటు ఎక్కడుంటాయో వాటి ప్రక్కనే ఉంటుంది— చైతన్యం కూడా.

"నువ్వో సహాయం చెయ్యగలవా" అన్నాడు గ్రెగరి.

"చెప్పండి. ప్రయత్నిస్తాను"

"నాకో కలం. కాయితాలు తెచ్చివ్వగలవా?"

సెంట్రీ వెంటనే జవాబివ్వలేదు.

"సాధ్యం కాదంటావా?" తిరిగి అడిగాడు గ్రెగరి.

"సాధ్యం అవుతుంది. ఏం చేద్దామని మీ ఉద్దేశ్యం"

"నా చివరికాలపు జీవితాన్ని చిత్రిస్తాను. ఏ రోజుకయినా అది వెలుగుచూస్తే"

"గ్రెగరీ....అదంత సులభంకాదు. ఈ గది గోడల నడుమకు కాయితాలు రావటం....వాటిని మీరు రాశాక బయటకు తరలించటం"

"నిజమే. మానవుడు ఆశాజీవి"

సెంట్రీ నిశ్శబ్దంగా విన్నాడు.

"వెల్ గ్రెగరీ....అవి నేను తెస్తాను. కానీ అవి నేను రాత్రి డ్యూటీలో ఉండగా తెస్తాను. మీరు రాసిస్తే నేను తీసుకువెళతాను. వాటిని బయటకు చేర్చే సంగతి తర్వాత ఆలోచించవచ్చు."

"సెంట్రీ" ఆనందంగా కటకటాల అవతలవున్న అతని చేతులు తడివాడు. భాషకందని కృతజ్ఞతలు చోటు చేసుకున్నాయా స్పర్శలో.

"మీరు చాలా నీరసంగా ఉన్నారు"

"అవును. రాత్రినుండి శరీరమంతా దేంతోనో గుచ్చుతున్నట్లుగా బాధ....ఉదయంకల్లా మోషన్స్ మొదలయ్యాయి"

"ఎందుకలా జరిగింది"

"ఏమో"

అంతలోనే సెంట్రీ మారిపోయాడు. అతని భుజానికున్న తుపాకి సర్దుకున్నాడు టకటకమంటూ అటూ ఇటూ నడుస్తున్నాడు. గ్రెగరీకి ఆ తర్వాత అర్థం అయింది వార్డెన్ చెకింగ్‌కు వచ్చాడని. నిజంగా సెంట్రీది ఎంత సాహసం! ఏ మాత్రం ఈ విషయం బయటపడ్డా ఈ ఆవరణలోనే

పిచ్చికుక్కను కాల్చినట్లు కాల్చుతారు!

రెండు రోజుల తర్వాత....

నల్లటి చీకటిమాటున గ్రెగరీకి అందచేయబడ్డాయి కాగితాలు. నీళ్ళలో మునిగిపోతున్న వ్యక్తికి ఆధారం దొరికినట్లయింది. ఎడారిలో ఒయాసిస్సు లభించినట్లయింది.

ఆ చీకట్లో గ్రెగరీ చకచక రాస్తున్నాడు అతనిలో ఊపిరిపోసుకుంటున్న భావాల్ని. తానెలా పట్టుబడింది. ఆ ద్రోహం వెనుక ఎవరుఉంది? ఇక్కడ తాను ఉంటున్న జైలు వివరాలు....తన ఆరోగ్యంలో వస్తున్నమార్పులు.... చీకట్లో ఆ అక్షరాలు ఒకదానిమీద ఒకటి పడుతున్నాయి. అయినా అదో ప్రవాహం.... తన జాతివారి నుద్దేశించి రాస్తున్న మాటలు.... సెంట్రీ కళ్ళు ఎంతో జాగ్రత్తగా గమనిస్తుండగా కాయితాలు, కలం ఇచ్చేశాడు.

సెంట్రీ వాటిని బూటుక్రింద దాచేశాడు.

3

గ్రెగరి ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది. దుక్కలా ఉండే గ్రెగరీ రెండు నెలల్లో పూర్తిగా మారిపోయాడు. సెంట్రీకి కూడా ఈ విషయం ఎంతగా ఆలోచించినా అర్థం కావటంలేదు. కానీ త్వరలోనే ఆ మిస్టరీ విడిపోగలదని మాత్రం భావిస్తున్నాడు.

గ్రెగరి ప్రక్క సెల్ లోని జేమ్స్ పైతం ఇటీవలకాలంలో కొంత అనారోగ్యానికి గురయ్యాడు. అయితే గ్రెగరీ పరిస్థితి దారుణంగా ఉంది.

"ఈ రోజు కొంచెం హడావుడిగా ఉంది" అన్నాడు సెంట్రీ.

"ఎందుకని"

"మీరు అరెస్టు కాబడ్డారని, కాల్చేశారో, ఏంచేశారో

తెలియదని ఏదో రేడియో ప్రకటించిందట."

గ్రెగరీ ఏం మాట్లాడలేదు.

"బహుశా ఎక్కువకాలం మీరు జీవించకపోవచ్చు" సెంట్రీ కంఠం వణికింది.

"నిజమే" గ్రెగరీ కంఠం దృఢంగా ఉంది.

కొంచెంసేపు భయంకరమైన నిశ్శబ్దం వారిద్దరి నడుమ చోటుచేసుకుంది.

"సెంట్రీ....నా బాధ చావుగురించి కాదు. ఇలా చని పోతున్నాననే. నువ్వందించిన సహాయం వెలకట్టలేనిది. నీ ధైర్యం అమూల్యమైంది. చరిత్ర పుటల్లో నువ్వు నిలిచి పోతావు. నల్లజాతివారంతా నీకు ఋణపడి ఉంటారు. నా కాయితాల్ని నువ్వు ప్రపంచానికి అందించాలి"

"నా ప్రాణం పోయినా ఆ కర్తవ్యం నెరవేరుస్తాను గ్రెగరీ. నల్లజాతివారు నాకు ఋణపడటమేమిటి? మనమంతా ఒక దేశప్రజలం. అన్నదమ్ములం. నన్ను అంతగా పొగడ టం బాగుండలేదు. మీ త్యాగాల్లో నాదెన్నోవంతు"

"సెంట్రీ" ప్రేమగా అన్నాడు గ్రెగరీ.

"జేమ్స్ అని శ్వేతజాతీయుడు. మీరు వినే ఉండొచ్చు. మీ ప్రక్కసెల్ అతనిది. అతని ఆరోగ్యం కూడా ఈ నడుమ దెబ్బతింది. అయితే మీ అంతగాకాదు."

గ్రెగరీ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. తీవ్రంగా ఆలో చన....ఎక్కడో ఏదో లింక్....తళుక్కున మెరిపింది.

"సెంట్రీ" పెదవులు అదురుతుండగా అన్నాడు.

"అమెరికా - వియత్నాం యుద్ధంలో సూక్ష్మ క్రిములు ప్రయోగించారని నువ్వు విన్నావా?

"ఎందుకు?"

"రోగాలు వ్యాపింప చెయ్యటం కోసం"

"మైగాడ్! దారుణం" అన్నాడు సెంట్రీ.

"యుద్ధమే భయంకరమైనది సెంట్రీ. యుద్ధానికి కాలు దువ్వేవాడెవడైనా ఎంతటి నీచానికయినా పాలుపడతాడు"

"ఎంతటి దానవత్వం?" అన్నాడు సెంట్రీ

"సెంట్రీ....నా అంచనా గనక నిజమయితే ప్రపంచం త్వరలోనే ప్రమాదం పాలవుతుంది"

"ఏమిటది గ్రెగరీ" సెంట్రీ కంఠంలో ఆందోళన.

"నా మీద సూక్ష్మక్రిముల ప్రయోగం చేస్తున్నారు"

"నిజమా?" అన్నాడు సెంట్రీ దిగ్భ్రాంతితో....

"లేకపోతే ఇంత త్వరగా నా ఆరోగ్యం చెడిపోదు. జేమ్స్ ఆరోగ్యం కూడా పాడయిందన్నాక నాకీ ఆలోచన వచ్చింది. ఏ దేశంలోనైనా ఖైదీలమీద దారుణమైన నిర్బంధాలుంటాయి. ఆరోగ్యంగా ఉండేవారి మీద ఈ క్రిముల ప్రయోగంతో వారిని మృత్యు ముఖంలోకి ఈడుస్తున్నారు."

"ఇందులో ప్రపంచానికి ప్రమాదం ఏమిటో అర్థం కావటంలేదు"

"శ్వేతజాతి అహంకారం సెంట్రీ" కఠినంగా వెలువడ్డాయి గ్రెగరీ నోటినుండి ఆ మాటలు.

సెంట్రీ ఏం మాట్లాడలేదు.

"జేమ్స్ ఎంత బలహీనుడో నాకు తెలుసు. కానీ నా అంతగా అతని ఆరోగ్యం పాడవలేదంటే ఇందులోని లింక్ అర్థమవుతుందా?"

సెంట్రీ ఆశ్చర్యంగా తలెత్తాడు

"ఈ క్రిములు తెల్లజాతివారిని మాత్రం ఏం చేయకూడదు. ఇది మన ప్రభుత్వ ఉద్దేశ్యం. ఇందులో వారింకా విజయం పొందలేదనే విషయం జేమ్స్ ఆరోగ్యం సాక్షి

కంగా చెడిపోవటం సూచిస్తుంది. అంటే తెల్లవారిని తప్పితే మిగతావారందరినీ ఈ క్రిములు నాశనం చెయ్యాలి. ప్రపంచ ప్రజలంతా తెల్లవారు కాదుగా సెంట్రీ.... శ్వేత జాతి అహంకారం ఏ రూపంలోకి మారుతుందో చూశావుగా'' భారంగా అన్నాడు గ్రెగరీ.

సెంట్రీ మాట్లాడలేకపోయాడు. గ్రెగరీ చెప్పిన ప్రతి అక్షరం వాస్తవమే అనిపిస్తుంది. పరిస్థితుల్ని గమనిస్తే.

"జాత్యహంకారమెంత అమానుషమైనది" అనిమాత్రం అనగలిగాడు.

"అవును సెంట్రీ.... మా జాతే ప్రపంచాన్ని ఏలాలన్న హిట్లర్ దిక్కులేని చావు చచ్చాడు. ఈ విషయం ప్రపంచానికి తెలియాలి నేస్తం. కాయితాలు తెచ్చావా?"

"లేదు గ్రెగరీ"

"అయ్యయ్యో.... ఇప్పుడెలా"

''రేపు తెస్తాను"

"ఇప్పటినుండి మనకు ప్రతిక్షణం విలువయినదే"

అది మాత్రం నిజం!

"సిగరెట్ పెట్టె ఉంది గ్రెగరీ" అన్నాడు సెంట్రీ.

"చించి ఇటివ్వు"

అతను గొప్ప టెంక్షన్‌లో ఉన్నాడు. తానో భయంకరమైన నిజం కనుక్కున్నాడు అది ప్రపంచాన్ని కబళించక ముందే హెచ్చరించాలి.

సిగరెట్లు జేబులో వేసుకొని చించి ఇచ్చాడు.

గ్రెగరీ చీకట్లో రాస్తున్నాడు.

"శ్వేతజాతి జాత్యహంకారపు సీలి. పిడలు ప్రపంచం మీద పరుచుకునున్నాయి. తెల్లవారిని మాత్రం ఏం చేయకుండా మిగతావారిని కబళించే క్రిముల సృష్టికి ప్రయత్నం

జరుగుతుంది. ప్రపంచ ప్రజలంతా ఈ దుర్మార్గాన్ని ఖండించండి. దీనికి వ్యతిరేకంగా కదలండి."

అప్పటికి అయిపోయింది.

క్రింద గ్రెగరీ సంతకం చేశాడు.

క్షణాల్లో వాటిని దాచేశాడు సెంట్రీ.

4

అత్యవసర రహస్య సమావేశంలో అతను మాట్లాడుతున్నాడు.

"గ్రెగరీ అరెస్టు విషయం అప్పుడే కొన్ని వార్తాసంస్థలు ప్రకటించాయి ఇప్పటివరకు బ్రతికిన గ్రెగరీని ఇంక వదిలించుకోవాలి. ఈ సందర్భంలో మీకో సీక్రెట్ వెల్లడిస్తున్నాను. శ్వేతజాతేతరులమీద తమ ప్రభావాన్ని చూపించే ఓ వైరస్ సృష్టికి మన ప్రభుత్వం ప్రయత్నం ఆరంభించింది. ఇందులో మనం చాలావరకు విజయవంతం కాగలిగామని ప్రకటిస్తున్నాను. ఇందుకు మనకు సహకరిస్తున్న సి ఐ.ఎ. వారికి మన ధన్యవాదాలు.

నీగ్రో జాతికి చెందిన ప్రమాదకారి అయిన గ్రెగరీ మీ.. శ్వేత జాతీయుడైన జేమ్స్ మీద ఈ వైరస్‌ను ప్రయోగించటం జరిగింది. అయితే జేమ్స్ కూడా ఏభై శాతం ఆ ప్రభావానికి గురయ్యాడు. అంటే ఈ ప్రయోగంలో మనం ఏభై శాతం మాత్రమే విజయం సాధించాం. మిగతాశాతం విజయవంతమైతే ఈ ప్రపంచాన్ని శ్వేతజాతి పాలిస్తుంది"

చప్పట్లు....

"ఈ విషయం గ్రెగరీ కనుక్కొని ఉంటే"

"ఏమవుతుంది. ఆ నాలుగు గోడల నడుమ అంతమవుతుంది. ఆ నల్లజాతిని సమర్థించే ఏ రంగు ప్రజల్ని శ్వేత జాతి క్షమించదు. అందుకే ఈ వైరస్ సృష్టి జరుగుతుంది

మరో శుభవార్త .. ”

అందరూ చెవులు రిక్కించారు.

“రేపు తెల్లవారుఝామున గ్రెగరీ ఉరి తీయబడుతున్నాడు”

5

ప్రపంచ ప్రజలందరూ ఈ విషయం తెలుసుకొని ఆశ్చర్యపడ్డారు. ఆందోళన చెందారు ఈ అంశం గురించి రకరకాలుగా తర్జన భర్జనలు జరిగాయి. శ్వేతజాతి జాత్యహంకారం మీద అందుకు సహకరిస్తున్న వారిమీద ప్రపంచ ప్రజల నిరసన వెల్లడయింది.

ఈ దెబ్బకు తట్టుకోలేకపోయింది శ్వేతజాతి ప్రభుత్వం. అత్యంత టాప్ సీక్రెట్ ఎలా బయటపడింది? పి.ఐ డీలను రంగంలోకి దించింది.

ఓ పత్రిక గ్రెగరీ ఆఖరు ప్రకటనను ప్రకటించింది. మరుసటివారం గ్రెగరీ స్వయంగా రాసిన ఆ సిగరెట్ పెట్టె అట్టను సైతం ప్రచురించింది.

శ్వేతజాతి ప్రభుత్వానికి “క్లూ” అందింది.

క్షణాల్లో సెంట్రీ అరెస్టు చెయ్యబడ్డాడు

అక్కడున్న సెంట్రీలలో ఆ బ్రాండ్ సిగరెట్లు కాల్చేది అతనొక్కడే.

క్షణాల్లో మరణశిక్ష విధించారు.

సెంట్రీని తీసుకెళ్ళి నిలబెట్టారు. అతని పెడరెక్కలు విరిచి కట్టారు. కళ్ళకు గంతలు కట్టారు.

“ఫైర్” అరుపు వినపడింది.

“ధన్ .... ధన్ .... ధన్”

బుల్లెట్లు శరీరాన్ని తూట్లు పొడిచాయి.

మూలుగుతూ కూలిపోయాడు సెంట్రీ.

పిల్లలదొంగ

ఎమ్.డి. చైతన్య

సాయంత్రం నాలుగున్నర అయింది.

శారద శ్రీనివాస్ కోసం ఎదురు చూస్తోంది. స్కూలు నుంచి నాలుగు గంటలకల్లా వచ్చేసే శ్రీనివాసు అరగంట గడిచినా ఇంకా రాకపోయేసరికి ఆమె కంగారు అధిక

మైంది.

స్కూలు దగ్గరే ఉంది కాబట్టి—అక్కడికి వెళ్ళి శ్రీనివాస్ కొరకు చూసింది. స్కూలు దగ్గర ఎవ్వరూ లేరు. నిర్మానుష్యంగా ఉంది. టీచర్లు కూడా వెళ్ళిపోయారు. ఆమెకు కంగారు ఇంకా ఎక్కువై పోయింది.

శ్రీనివాస్‌కు అయిదేళ్ళుంటాయి. ఎర్రగా ముద్దుగా వుంటాడు. లాల్‌బహద్దూర్‌శాస్త్రి మెమోరియల్ హైస్కూల్‌లో యు. కే. జి. చదువుకుంటున్నాడు. ప్రొద్దున్నే 9 గం॥లకు వెళ్ళి సాయంత్రం నాలుగింటికి తిరిగి వస్తాడు. శారద మధ్యాహ్నం పూట భోజనం తీసుకెళ్ళి తినిపించి తిరిగి వస్తుంది.

శ్రీనివాస్ స్నేహితులు ప్రసాద్, రాధ, ప్రసూన ఇళ్ళకి వెళ్ళి అడిగితే 'రాలేదని' చెప్పారు.

శారదకు ఏం చేయాలో తోచక ఇంట్లో ఏడుస్తూ కూర్చుంది.

ఆరుగంటల ప్రాంతంలో శారద భర్త రామారావు ఆఫీసునుండి ఇంటికొచ్చాడు.

శారద ఏడుస్తూ కనిపించడంతో అతను కంగారు పడి పోయాడు. అతని మనస్సు ఏదో కీడును శంకించింది. వాళ్ళ నాన్నగారు ఏమైనా పోయారేమో అనుకున్నాడు. కొన్నాళ్ళుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు.

"శారద ఏమైంది, ఎందుకేడుస్తున్నావ్?" ఆతృతగా అడిగాడు.

"మన శ్రీనివాస్ కనిపించడంలేదండి!" రుద్ధకంఠంతో అంది.

ఆ మాట వినగానే ఆందోళన ఎక్కువై—అతని హృదయం మామూలుకన్నా ఎక్కువగా కొట్టుకోవడం

మొదలుపెట్టింది. ఏదో నిస్సహాయత, ఎక్కడలేని నీరసం అతన్నావహించాయి. కొంతసేపు కర్తవ్య విమూఢుడై నిలబడిపోయాడు.

"ఏమండి. ఏంచేద్దామండీ?" బేలగా అడిగింది శారద.

"నేవెళ్ళి—వాళ్ళ క్లాస్‌టీచర్‌ను కనుక్కుంటాను." అని బయటకొచ్చి. సైకిలెక్కి అమీర్ పేటలో ఉంటున్న నిర్మల ఇంటికొచ్చాడు.

ఆమె సాయంత్రం నాలుగు గంటలకు తను శ్రీనివాస్‌ను చూసానని, ఇవేళంతా స్కూల్లోనే ఉన్నాడని. ఇంతలో ఎలా మాయమయ్యాడో ఆశ్చర్యంగా ఉందని విచారం ప్రకటించింది.

రామారావుకు ఏం చేయాలో తోచలేదు అక్కడినుండి పంజగుట్ట పోలీసు స్టేషనుకెళ్ళాడు.

యస్. ఐ. పద్మాకర్ స్టేషన్‌లో ఏదో సీరియస్‌గా వ్రాసుకుంటూ కూర్చున్నాడు.

"నమస్కారం!"

ఎస్. ఐ. తలెత్తి చూసి, ప్రతి నమస్కారంచేసి— "టేక్ యువర్ సీట్" అని కుర్చీ చూపెట్టాడు.

రామారావు కూర్చున్నాడు.

"టెల్ మీ వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ!"

"మా అయిదేళ్ళ బాబు శ్రీనివాస్ స్కూలుకెళ్ళి మళ్ళీ తిరిగి రాలేదండి! అతనికోసం అన్నిచోట్ల వెతికాను. కాని జాడ దొరకలేదు. ఏంచేయాలో తోచక మీ దగ్గరికొచ్చాను." దిగులుగా అన్నాడు.

"స్కూలు వదలిపెట్టగానే—మీకు బాబును పిల్చుకొచ్చే అలవాటుందా?"

"లేదండి స్కూలు మా ఇంటికి చాలా . . . లోపలండి

ప్రక్కింటి పిల్లలతో కలసి ఇంటికొస్తాడు."

"ఇలా ఎప్పుడైనా ఇంతకుముందు జరిగిందా?"

"లేదండి. ఎప్పుడూ జరగలేదు."

యస్ ఐ. క్షణంసేపు ఆగి—"బాబును కిడ్నాప్ చేసారని అనుమానంగా వుందా?"

"అదే అర్థంకావటం లేదు సార్!"

"సరే. నేను ఇన్వెస్టిగేట్ చేస్తాను. మీరొక దరఖాస్తు వ్రాసి ఇవ్వండి!" అంటూ ఒక తెల్లకాగితం ఇచ్చాడు.

రామారావు కాస్సేపట్లో దరఖాస్తు రాసి—యస్. ఐ గారి చేతికందించాడు.

2

నెలరోజులు గడిచాయి.

పోలీసులు శ్రీనివాస్ ఆచూకి తీయలేకపోయారు.

శారదకు శ్రీనివాస్ ఏకైక సంతానం. బాబు ముగ్ధ మనోహర రూపం కళ్ళముందు కదలాడుతూవుంటే— ఆమెకు భోజనం సహించడంలేదు. శ్రీనివాస్ జ్ఞాపకాలు బాధిస్తుంటే, ఆమె ఇంట్లో సరిగ్గా పనిచేయలేక పోతోంది. వాడు టూ ఇంటెలిజెంట్. పెద్దయితే డాక్టరో, ఇంజనీరో అవుతాడని కలలు కనేది తను.

శ్రీనివాస్ మీద బెంగతో శారద చిక్కి శల్యమై పోయింది.

రామారావు శారదను ఓదార్చడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాడు. కానీ అవేమీ ఆమె మీద పనిచేయడంలేదు. మరో ఏడాదిలో తమకొక బాబు పుడతాడని—జరిగిన సంఘటనను మరిచిపొమ్మని చెప్పి ఆమెను ఓదార్చసాగాడు.

ఆ రోజు శారద ఇంటి అడ్రసుకు ఒక ఉత్తర

మొచ్చింది.

అందులో శ్రీనివాస్ ప్రసక్తి ఉండటంతో గబగబా చదవడం మొదలు పెట్టింది.

"శ్రీనివాస్ తల్లిదండ్రులు శారద రామారావుగార్లకు -

మీ కన్నకొడుకు పోయినందుకు మీరెంత బాధపడుతున్నారో నేను వూహించగలను. మీ శ్రీనివాస్ నా వద్ద క్షేమంగా వున్నాడు. అతని అవసరం నాకెంతో వుంది. అందుకే నేనతన్ని కిడ్నాప్ చేసి తీసుకొచ్చుకున్నాను. కానీ, మీ నుంచి డబ్బు వసూలు చేయాలన్న ఆలోచన నాకెంత మాత్రం లేదు.

నా భార్యకు పిల్లలంటే ఎంతో మోజు. ప్రేమ. ఏ అనాధ బాలుణ్నయినా దత్తతకు తీసుకుందామని అనేక అనాధ ఆశ్రమాలు తిరిగాము. కానీ— నా భార్యకు నచ్చిన బాబు ఏ అనాధ ఆశ్రమంలోనూ దొరకలేదు. స్కూలుకెళ్ళే మీ బాబుని ముందుగా రెండు రోజులు గమనించాను. మూడో రోజు నేనతన్ని కిడ్నాప్ చేసి— నా కార్లో తీసుకెళ్ళిపోయాను. మీ బాబు నా దగ్గర సుఖంగా బ్రతకగలడని నేను హామీ ఇస్తున్నాను. అతడిని గొప్పవాణ్ని చేసే బాధ్యతకూడా నాదే! ఏనాటికైనా శ్రీనివాస్‌ను మీతో కలుపుతాను.

—భవదీయుడు"

సంతకంలేదు

ఆ ఉత్తరాన్ని చదువుకున్న శారద ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయింది. కానీ— తన కొడుకు కిడ్నాప్ చేయబడి ఒకరి ఆధీనములో ఉండటం గుర్తొచ్చి బాష్పసర్పదష్టురాలయింది.

ఆ ఉత్తరాన్ని పదే పదే చదువుతూ కూర్చుంది. ఎంత

చదివినా తన కొడుకు మళ్ళీ దక్కుతాడనే ఆశ ఏ కోశాన కనిపించడంలేదు. శారదకు ఇంట్లో పనిచేయ బుద్ధికాలేదు. క్రమంగా తలనొప్పి ప్రారంభమైంది.

అప్పుడే శారద అన్నయ్య వెంకటేశ్వర్రావు వచ్చాడు. అతన్ని చూడగానే శారద ముఖం విప్పారింది అంతలోనే ఆమె ముఖంలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి. "శ్రీనివాస్ ఎక్కడా?" అని అడిగితే తను ఏమని చెప్పాలి. వాడంటే అన్నయ్యకు యెంతో ప్రేమ అనుకుంది.

శారద అదోమాదిరిగా వుండటం గమనించి—కారణ మేమిటో అడిగాడు వెంకటేశ్వర్రావు.

"శ్రీనివాస్‌ను యెవరో కిడ్నాప్ చేసారన్నయ్యా!" అంటూ శారద భోరున ఏడ్చింది.

"శ్రీనివాస్‌ను కిడ్నాప్ చేశారా!" అంటూ నోరు తెరి చాడు ఆశ్చర్యంతో.

చేతిలోని ఉత్తరాన్ని శారద అతనికి అందించింది.

వెంకటేశ్వర్రావు ఉత్తరాన్ని అందుకొని—క్షుణ్ణంగా చది వాడు. ఆ ఉత్తరాన్ని ఎవరో ఎడమచేత్తో రాసారు. ఉత్తరం అదేవూళ్ళో పోస్టు అయినట్టు పోస్టల్‌ముద్ర తెలుపుతోంది.

వెంకటేశ్వర్రావు పోలీసు డిపార్టుమెంటులో ఫింగర్ ప్రింట్ యస్ ఐ గా పని చేస్తున్నాడు. అతను రేంజి డ్యూటీ మీట్‌లో పాల్గొనడానికి హైద్రాబాదు వచ్చాడు.

తన చేతిలో వున్న ఉత్తరాన్ని చూడగానే అందులో ఉత్తరం రాపిన తాలూకూ వ్యక్తి వేలిముద్రలు వుంటా యని అతనికి అనుమాన మొచ్చింది. వెంటనే తనతోపాటు తెచ్చుకున్న సరకు సరంజామా తీసి—ఉత్తరం మీద డాక్టో పౌడర్ స్ప్రే చల్లి లైటింగ్ అరేంజ్‌మెంటు వున్న కోడక్ స్పెషల్ కెమేరాతో ఫొటోలను తీసాడు.

అందులో తనవి శారద వేలిముద్రలే కాకుండా మరో వ్యక్తి వేలిముద్రలు చాలా స్పష్టంగా వుండటం గమనించి తన వూహ కరక్టే అయినందుకు సంతోషించాడు.

ఆ వేలిముద్రలు కలిగిన మనిషి యెవరో తాను పట్టుకోవాలి.

అదెంత కష్టమైన పనో వూహించి—బెంబేలు పడి పోయాడు. దొంగతనం, హత్య మొదలైన విషయాల్లో నైతే—పాతనేరస్థుల తాలూకూ వేలిముద్రలతో—నేరస్థలలో దొరికిన వేలిముద్రలతో పోల్చిచూసి—నేరస్థుల్ని ట్రేస్ చెయ్యడానికి ప్రయత్నిస్తారు. కానీ—ఇక్కడ ఆ అవకాశం లేదు. అనుమానమున్న వ్యక్తుల వేలిముద్రలను పోల్చి చూడటమే గత్యంతరం.

అదే విషయం శారదను అడిగాడు.

ఆమె కొంచెంసేపు ఆలోచించి—తన కెవ్వరిమీద అనుమానము లేనట్లు వెల్లడించింది.

వెంకటేశ్వర్రావు ఈ సమస్య నెలా పరిష్కరించాలా అని ఆలోచనలోపడ్డాడు. రాత్రి పొద్దు పోయేవరకు ఆలోచిస్తూనే వున్నాడు.

3

రామారావు ఆఫీసుకు వెళుతూ దారిలో వున్న పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో దూరాడు.

సబ్ ఇన్‌స్పెక్టర్ పద్మాకర్ నేరస్థుల ఫొటో ఆల్బం చూస్తూ కూర్చున్నాడు.

"నమస్కారం సార్!" రామారావు చేతులు జోడించాడు.

"నమస్కారం, చెప్పండి!" పద్మాకర్ అతన్ని వెంటనే గుర్తుపట్టలేదు.

"అదే. మా బాబు శ్రీనివాస్ విషయం?"

పద్మాకర్‌కు విషయం గుర్తొచ్చింది—"ఔను, మీ బాబు కిడ్నాప్ చేయబడ్డాడు కదూ. నేను నెల రోజులు ఎరన్డ్ లీవులో వెళ్ళాను. ఇన్‌చార్జ్ యస్ ఐ.గారు ఇతర డ్యూటీల వత్తిడి, లా అండ్ ఆర్డర్ ప్రొబ్లమ్స్‌వల్ల మీ కేసు విషయం అంతగా పట్టించుకున్నట్లు లేదు. రెండు రోజుల్లో మీ బాబును ట్రేస్ చేస్తాం. మీరు నిశ్చింతంగా వుండండి!"

రామారావు ముఖంలో వెలుగురేఖ కనిపించింది.

"మంచిది సార్! మళ్ళీ కలుస్తాను" రామారావు వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

సబ్ ఇన్‌స్పెక్టర్ పద్మాకర్ చూస్తున్న ఆల్బంలో ఇద్దరు కిడ్నాపర్‌లు కూడా వున్నారు. ఫొటోల క్రింద వాళ్ళ అడ్రసులు, క్రైం నెంబర్లు, పీనల్ కోడ్ సెక్షన్లు మరియు ఇతర వివరాలు వున్నాయి.

ఆల్బం నుండి వాళ్ళిద్దరి ఫొటోలు తీసుకొని—సరాసరి రామారావు యింటికి బయలుదేరాడు సైకిల్‌మోటారు మీద.

కాస్సేపట్లో రామారావు యింటి ముందు వాలాడు.

తలుపులు వేసివున్నాయి.

సన్నగా తలుపు తట్టాడు.

అప్పుడు మధ్యాహ్నం ఒంటిగంట.

రామారావు ఆఫీసు కెళ్ళాడు

శారద, వాళ్ళ అన్న వెంకటేశ్వర్రావు కలిపి భోజనం చేస్తున్నారు.

తలుపు శబ్దం విని ఎంగిలి చేత్తోనే వచ్చి—తలుపు తీసింది శారద.

ఎదురుగా యూనిఫాంలో వున్న సబ్-ఇన్‌స్పెక్టర్

పద్మాకర్ కనిపించాడు.

"గుడ్ మార్నింగ్! రామారావుగారి యిల్లు ఇదేనా?"

"ఔను, ఇదేనండి! మా శ్రీనివాస్ విషయం ఏమైనా తెలిసిందాండి!" ఆతృతగా అడిగింది.

"లేదండి. అదే ఎంక్వయిరీ చేయడానికి వచ్చాను. ఈ విషయంలో మీతో ఇంకొంచెం మాట్లాడాలి!"

"లోనికి రండి!" అంటూ ఆహ్వానించింది.

ఇద్దరూ లోనికి వచ్చారు.

కుర్చీ చూపెట్టింది.

అతను కూర్చున్నాడు.

"ఇప్పుడే వస్తానండీ!" అంటూ బాత్‌రూంలోనికి వెళ్ళి చేయి కడుక్కొని—గ్లాసెడు మంచినీళ్ళు తాగి—టీ కొరకు నీళ్ళు పడేసి కేవలం రెండు నిమిషాల్లోనే తిరిగొచ్చింది శారద.

ఈలోగా శారద వాళ్ళ అన్నయ్య భోజనం చేయడం పూర్తిచేసి—హాల్లోకి వచ్చాడు.

కిడ్నాపర్ రాసిన ఉత్తరాన్ని తెచ్చి శారద యస్.ఐ. గారికి ఇచ్చింది.

యస్.ఐ.గారు వుత్తరాన్ని పూర్తిగా చదివి- "ఇది నేను తీసుకెళ్తాను" అన్నాడు.

"తీసుకెళ్ళండి. కానీ—ఆ వుత్తరం జాగ్రత్త, అందులో కిడ్నాపర్ వ్రేలిముద్రలు దొరికాయి. వాటిని నేను సేకరించి భద్రపరిచాను." అన్నాడు వెంకటేశ్వ్రరావు.

యస్.ఐ. గారు ఆశ్చర్యపోయి— "మీరు...." అర్థోక్తిలో ఆగాడు.

వెంకటేశ్వర్రావు తనను తాను పరిచయం చేసు

కున్నాడు.

అతను సంతోషించి—పరిశోధనను చాలా వరకు ముందుకు తీసుకెళ్ళిన అతన్ని అభినందించి—తనూ ఆ వుత్తరాన్ని ఫింగర్ ప్రింట్స్ బ్యూరోకు, మరో జెరాక్సు కాపీని హాండ్ రైటింగ్ ఎక్స్పర్ట్‌కు పంపిస్తాను అని చెప్పాడు.

ఇటువైపు తిరిగి—"మీ కెవరిమీదనైనా అనుమానంగా వుందా?" శారదను అడిగారు యస్. ఐ. పద్మాకర్.

"నా కెవరిమీదా అనుమానం లేదండి. స్కూల్లో జరిగింది కదా, అందుకని ఏమీ చెప్పలేకపోతున్నానండి!" నిస్పృహాయతను ప్రకటించింది శారద.

"ఈ ఫొటోల్లోని వ్యక్తులను ఎప్పుడైనా చూశారా?" అంటూ రెండు క్వార్టర్ సైజు ఫోటోలను ఆమె చేతికందించాడు పద్మాకర్.

ఆమె రెండు ఫోటోలను బాగా పరిశీలించి—"ఇతన్ని చాలా రోజుల క్రితం చూశానండి! ఉంగరాల జుత్తు బాగా గుర్తు!"

"ఎక్కడ చూశారు?"

ఆమె కాస్సేపు ఆలోచించి—"బహుశా మా శ్రీనివాస్ చదివే స్కూలు ప్రాంతాల్లోనే చూసి వుంటానండి!" అంది.

"ఇతని పేరు గంగులు. వృత్తి కిడ్నాపింగ్. ముఖ్యంగా చిన్న పిల్లలను ఎత్తుకుపోతూ వుంటాడు. సోమాజిగూడలో వుంటున్న ఇతను యూసుఫ్‌గూడాకు రావల్సిన అవసరమేముంది. ఆల్ రైట్ ఇతన్ని పిలిపించి నేను కనుక్కుంటాను బహుశా ఏమైనా వివరాలు దొరకవచ్చు!" అన్నాడు దృఢ విశ్వాసంతో.

శారద మూడు టీలు చేసి పట్టుకొచ్చింది.

పద్మాకర్ టీ త్రాగి—"శ్రీనివాస్‌ను త్వరలోనే మీ కప్పగిస్తాను." అని చెప్పి వెళ్ళిపోయాడు.

4

"శారదా! శ్రీనివాస్ ఆచూకి తెలిసింది!" అంటూ ఆనందంగా వచ్చాడు వెంకటేశ్వర్రావు.

శారద ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయి—"శ్రీనివాస్ ఆచూకి తెలిసిందా? ఎక్కడున్నాడు? ఎలా వున్నాడు? అసలు ఎవరు ఎత్తుకెళ్ళారు? గంగులేనా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

"శ్రీనివాస్ ఒక అనాథ శరణాలయంలో క్షేమంగానే వున్నాడు. అతన్ని కిడ్నాప్ చేసింది గంగులుకాదు. నీ భర్తే! వుత్తరం మీద దొరికిన వేలిముద్రలు కూడా ఆయనవేనని బుజువైంది!"

శారద ఆశ్చర్యంతో నోరు తెరిచింది.

ఆమె గుండెల్లో అగ్ని పర్వతాలు బ్రద్దలయ్యాయి. క్షణాల్లో తన భర్తపై కొండంత అసహ్యం పేరుకు పోయింది ఆమె హృదయంలో.

అతనలా ఎందుకు చేశాడో ఆమెకు అర్థమైంది.

శారద పెళ్ళయిన ఏడు నెలలకే శ్రీనివాస్‌ను కన్నది. తన అత్తమామలతో పాటు, భర్తకూడా అనుమాన పడ్డాడు. పెళ్ళికి ముందే శారద రెండునెలల గర్భంతో వున్నదని వాళ్ళ అనుమానం. పెళ్ళయిన నెలే నెల తప్ప డానికీ, ఏడు నెలలకు కూడా పురుడు రావడానికీ అస్కారముందని డాక్టర్లు చెప్పినా, వాళ్ళు నమ్మినట్లు లేదు. తన భర్తకు శ్రీనివాస్ తన కొడుకు కాదని, వాడిని ఎలాగైనా

ఒదిలించుకోవాలని యోచించి — చివరికి ఈ అఘాయిత్యం చేశారన్నమాట.

శారద తేరుకొని — "ఏం చేద్దామంటావు అన్నయ్యా! ఇప్పుడు ఆయన ఎక్కడ వున్నారు?" దిగులుగా అడిగింది.

"జైల్లో వున్నాడు. అలాంటి నరరూప రాక్షసుడికి అటువంటి శాస్తి జరగాల్సిందే" కసిగా అన్నాడు.

శారద కనుకొలుకుల్లోంచి రెండు కన్నీటిబొట్లు రాలి నేలమీద పడ్డాయి.

అప్పుడే "అమ్మా!" అంటూ శ్రీనివాస్ పరుగెత్తుకుంటూ రావడం మసకగా కనిపించింది ఆమెకు.

యస్. ఐ. పద్మాకర్ తల్లీకొడుకుల ఆనందపారవశ్యాన్ని చూసి - సంతృప్తిగా తల పంకించాడు. □

భయపడకు!



అల్లుడిగుట్టు

కాశీభట్ల భానుమూర్తి

రవికిరణ్ నడుస్తున్నవాడల్లా ఆగి. ఒకసారి జేబులోంచి తండ్రి వ్రాసిన అడ్రస్సు కాగితం తీసి చూసి. ఎదురుగా వున్న ఇంటివంక చూశాడు.

'సందేహం లేదు అదే'. సజ్జాపురం అంతా తిరగ్గా,

తిరగ్గా దొరికింది ఆ ఇల్లు. రవికిరణ్ వుత్సాహంగా ఆ ఇంటివంక చూశాడు.

'తనకొకాబోయే భార్య ఆ ఇంటిలోనే వుంది' అన్న ఆలోచన వచ్చేసరికి రవికిరణ్‌కి చెప్పరానంత ఆనందం కలిగింది. తండ్రి అతడిని పెళ్ళి చూపులకు పంపించాడు.

గేటు తీసి లోపలికి నడిచాడు రవికిరణ్. వరండా తలుపు మూసివుంది. అప్పుడు సమయం ఏడు గంట లయింది. అయితే శీతాకాలం అవటం మూలాన ఏడింటికే దట్టంగా చీకట్లు కమ్మాయి.

"ఏమిటిది తను వస్తున్నట్టు నాన్నగారు, భాస్కరరావు గారికి చెప్పారుకదా, మరి తలుపులు మూసుకొని వున్నా యేమిటి" అని సందేహిస్తూ, తలుపు కొడదామని తలుపు మీద చేయి వేసాడు రవికిరణ్.

అయితే తలుపులు దగ్గరగా వుండటంతో రవికిరణ్ చేయి పడగానే తెరుచుకొన్నాయి. నెమ్మదిగా లోపలికి ప్రవేశించాడు రవికిరణ్.

"భాస్కరరావుగారూ" అని పిలిచాడు నెమ్మదిగా. ఇంతలో అకస్మాత్తుగా కరెంటుపోయింది. రవికిరణ్‌కి ఏం చేయాలో పాలుపోవటం లేదు. ఎవరూ పలుకటంలేదు. ఆ చీకట్లోనే కర్టన్ తొలగించుకొని లోపలికి వెళ్ళాడు రవికిరణ్.

రవికిరణ్ కాళ్ళకి ఏదో తగిలింది. అంతే 'ధనేల్' మంటూ క్రిందపడ్డాడు. అతని చేతికి ఏదో శరీరం తగి లింది.

అంతే —రవికిరణ్ శరీరంలో వణుకు ప్రారంభం అయింది జేబులోంచి సిగరెట్టు లైటర్ తీసి వెలిగించాడు, ఆ వెలుతురులో ముందుకి చూసిన రవికిరణ్‌కి భయంతో

నోట మాట రాలేదు.

ఎదురుగా ఒక ముప్పై ఏళ్ళ యువతి శవం వుంది. సరిగ్గా ఆమె గుండెల్లో ఒక కత్తి దిగబడి వుంది. ఆ ప్రదేశం అంతా రక్తం మడుగులు కట్టింది. ఆ యువతి శవం రక్తంలో స్నానం చేస్తున్నట్టు వుంది.

అప్పుడు చూసుకున్నాడు రవికిరణ్ తన శరీరం వంక. బట్టల నిండా రక్తం మరకలు. చేతులకి రక్తం అంటి ఇంకులో ముంచినట్టు వుంది వెంటనే రవికిరణ్ కి కర్తవ్యం గుర్తుకొచ్చింది.

వెంటనే లైటర్ వెలుగు సహాయంతో వెతుకుతుంటూ బాత్రూంలో జొరపడ్డాడు రవికిరణ్. పాంటు, షర్టు విప్పి శుభ్రంగా నీళ్ళతో కడిగి, చేతులు, కాళ్ళు సబ్బుతో కడుక్కున్నాడు. బట్టలమీద రక్తం మరకలు పూర్తిగా పోలేదు కాని, కొట్టొచ్చినట్టు కనపడటంలేదు.

ఆ తడి బట్టలనే వేసుకొని, బాత్రూంలోనుంచి బయట పడి, ముందు గదిలోకి వచ్చాడు రవికిరణ్. నెమ్మదిగా ఆ చీకట్లో శవాన్ని దాటుకొని, వరండాలోకి వచ్చి, తలుపులు దగ్గరగా వేసి ఆ ఇంట్లోనుంచి బయటపడ్డాడు.

ఆ యింటికి వచ్చేముందు వున్న ఆనందం అంతా ఆవిరి అయిపోయి, ఆ స్థానంలో భయం చోటు చేసుకొంది రవికిరణ్ లో.

2

"కాని అన్యాయం బాసు. అమెరికా వెళ్ళిన అన్న తిరిగొచ్చేలోపల వెన్నుపోటు పొడవటం అన్యాయం. సీటు ఖాళీ అయింది సరే ఆ సీటుమీద రామారావు జేబురుమాలు వేసుకోకపోవటం పొరపాటే. అంతమాత్రంచేత ఆ సీటుని ఆక్రమించుకోవటమే" అన్నాడు శ్రీకారం బాధగా.

"ఇప్పుడు మాత్రం మించుకుపోయింది ఏమిటి? మళ్ళీ అతని సీటు అతనికి యిచ్చారు కదా!" అన్నాడు ఓంకారం నెమ్మదిగా.

"చూసారా బాసు, అసలు ఓంకారానికి ఈ విషయం చీమ కుట్టినట్టు కూడా లేదు. రేపు మీరు ఏదన్నా వూరు వెడితే మీ సీట్లో తానే కూర్చొని, తానే బాసుననేట్లు వున్నాడు బాసు, ఈ ఓంకారం" అని ఆరోపించాడు శ్రీకారం.

"అన్యాయం, అన్యాయం బాసు" అని అరిచాడు ఓంకారం

"సరే మీ వాగుడు కేంగాని, నాకు విపరీతంగా ఆకలి వేస్తోంది. అప్పుడే తొమ్మిది గంటలు అయింది. నేను శ్రీదేవి హోటల్‌కి వెళ్ళి భోజనంచేసి వస్తాను. మీరిద్దరు కొట్టుకొని చావకుండా రూమ్‌లోనే వుండండి. నేను వచ్చాక మీరు యిళ్ళకి పోదురుగాని" అని ఓంకారానికి, శ్రీకారానికి చెప్పి బయటకి వెడదామని తలుపుదాకా వచ్చిన పరిశోధన రావు 'కాలింగ్‌బెల్' చప్పుడు విని ఆగిపోయాడు.

ఆ కాలింగ్‌బెల్ చప్పుడు ధనలక్ష్మి కాలిగజ్జెల చప్పుడులా వరలక్ష్మి వరాలు యివ్వటానికి పిలిచిన పిలుపులా అనిపించి ఆనందంగా తలుపు తీసాడు పరిశోధనరావు. ఎదురుగా అతనికి ఒక అపరిచిత యువకుడు కనపడ్డాడు.

"ఎవరు మీరు? ఏం కావాలి" అని అడిగాడు పరిశోధన రావు.

"సార్! నా పేరు రవికిరణ్" అని వణకసాగాడు రవి కిరణ్.

అతన్ని సముదాయించి నెమ్మదిగా లోపలికి తీసుకొని వెళ్ళాడు పరిశోధనరావు. అతన్ని ఒక కుర్చీలో కూర్చో

పెట్టాడు.

"చెప్పు బాబు! నీకేం భయంలేదు. మావల్ల నీకేం సహాయం కావలసి వచ్చిన నిరభ్యంతరంగా చెప్పు" అని అభయం యిచ్చాడు శ్రీకారం.

"సార్! నేను మా నాన్నగారి బలవంతం మీద భాస్కర రావు వాళ్ళింటికి వెళ్ళాను" అంటూ మొదలుపెట్టి. జరిగిందంతా వివరంగా చెప్పాడు రవికిరణ్. వింటున్న డిటెక్టివ్‌ల నోళ్ళు తెరుచుకున్నాయి ఆశ్చర్యంతో.

"సార్. ఈ విషయంలో నేను గొంతువరకు ఇరుక్కుపోయాను. నన్ను మీరే రక్షించాలి" అని మళ్ళీ ఏడవ సాగాడు రవికిరణ్.

"మీరు గొంతువరకు ఇరుక్కుపోయినా, పైన వున్న తలకాయ పట్టుకొని మా బాసు మిమ్మల్ని బయటపడేస్తారు" అన్నాడు శ్రీకారం.

"అవును. మనం మళ్ళీ అక్కడికి ఒకసారి వెళ్ళాలి" అన్నాడు పరిశోధనరావు. రవికిరణ్ భయంగా పరిశోధన రావు వైపు చూశాడు.

"మరేం భయంలేదు. అక్కడ నీ వేలిముద్రలు చాలా వున్నాయంటున్నావు. అవన్నీ మనం మాయం చేయాలి. శవాన్ని కూడా వీలైతే మాయం చేయాలి. అప్పుడు నీ మీద కేసు పోతుంది. ఆ తరువాత తీరుబడిగా వున్నప్పుడు హంతకుడు యెవరన్నదీ తేల్చాలి" అన్నాడు పరిశోధన రావు.

"ఏం చేసినా. ఎలా చేసినా సరే, నన్ను మాత్రం యీ కేసులో నుంచి బయటపడవేయండి. మీకు పదివేల రూపాయలదాకా ఫీజు యివ్వగలను" అన్నాడు రవికిరణ్ బయటపడితే చాలునన్న ఆలోచనతో.

'పదివేల'నగానే పరిశోధనరావు ఆకలి గాలిలో కలిసిపోయింది. వెంటనే రూమ్‌కి తాళంవేసి రవికిరణ్‌ని తీసుకొని, ఓంకారం, శ్రీకారం వెంట రాగా హత్య జరిగిన యింటికి బయలుదేరాడు పరిశోధనరావు.

నలుగురూ కలిసి నెమ్మదిగా గేటు తీసుకొని వరండాలోకి వచ్చారు ఓంకారం, భయం భయంగా వీధి తలుపుని నెట్టాడు. నెమ్మదిగా తెరుచుకొన్నాయి "బాసు. ఫ్యూజు పోయినట్టుంది. లైట్లు వెలగటంలేదు" అన్నాడు ఓంకారం.

"ఆ విషయం నాకు తెలుసులే. నువ్వు అరవకు" అని ఓంకారాన్ని కసిరి జేబులోంచి చిన్న టార్చిలైటు తీసి వెలిగించాడు పరిశోధనరావు

ఆ వెలుగులో వాళ్ళకి కనిపించింది ఒక యువతి శవం. ఓంకారం శ్రీకారం భయంతో వణకసాగారు. పరిశోధనరావు వాళ్ళని కసిరాడు.

"మీరు భయపడటమేమిటి నాన్సెన్స్. ఈ రవికిరణ్ ఎక్కడెక్కడ ముట్టుకొన్నాడో చెబుతాడు. అతను ముట్టుకొన్న చోటల్లా వేలిముద్రలు కనపడకుండా తుడిచేయి" అని ఓంకారానికి చెప్పి. రవికిరణ్‌ని ఓంకారం వెంట పంపాడు పరిశోధనరావు.

"శ్రీకారం నువ్వు నెమ్మదిగా వెళ్ళి ఒక గోనెసంచీ తీసుకొనిరా, ఇదిగో ఈ టార్చి పట్టుకొనివెళ్ళు" అని టార్చిలైటు శ్రీకారానికి యిచ్చి పరిశోధనరావు ఆలోచనలో పడ్డాడు.

ఈ లోపుగా ఓంకారం రవికిరణ్ తిరిగి వచ్చారు. ఇప్పుడు రవికిరణ్ ముఖంలో కొద్దిగా సంతృప్తి కనపడుతోంది తణుకులో వున్న పెద్ద డిటెక్టివ్‌లలో ఒకరైన పరిశోధనరావు తనకి అండగా వున్నాడన్న సంతృప్తి అత

నిలో కనపడుతోంది. మరొక ఐదు నిముషాలకి ఒక గోనె సంచితో శ్రీకారం అక్కడికి వచ్చాడు

మరుక్షణంలో శవం తన స్థానాన్ని గోనెసంచిలోకి మార్చుకొంది వెంటనే ఓంకారం. శ్రీకారంలు, పరిశోధన రావు పర్యవేక్షణలో ఆ ప్రదేశం అంతా శుభ్రంగా కడిగేసారు. ఆ మరుక్షణంలో రవికిరణ్, ఓంకారం. శ్రీకారం. పరిశోధనరావులు, శవంతోసహా ఆ ప్రదేశాన్నుంచి నిష్క్రమించారు.

3

"బాబూ, మా అమ్మాయి జాడ తీయాలి బాబు" అన్న కేకతో అప్పటివరకు ఏదో ఫైలు చూసుతుంటున్న శశికాంత్ తలెత్తాడు.

"ఎందుకయ్యా! రావటంతోనే అలా కేకలు పెడతావు. నేనేం యిక్కడ ఖాళీగా కూర్చొనున్నానా" అని కసిరాడు ఇన్స్పెక్టర్ శశికాంత్.

నిజానికి శశికాంత్‌కి నెల రోజుల నుంచీ అసలు ఖాళీ అనేదే లేదు. ఎప్పుడూ ప్రశాంతంగా వుండే తణుకులో ఎన్నో నేరాలు. ఘోరాలు జరిగిపోతున్నాయి. నెలరోజులలో పోలీసువారికి ఓ డజను శవాలదాకా దర్శనమిచ్చాయి. అయితే ఆ శవాలలో వేటికీ కళ్ళులేవు. కళ్ళు తీసేసుకొని నిర్దాక్షిణ్యంగా చంపేసారు హంతకులు.

దానికి తోడు దొంగనోట్ల మార్పిడి ఒకటి. పదిరూపాయల నోట్లని ఎవరో ఎడాపెడా గుద్దిపడేసారు. తణుకులో ఏ బ్యాంకుకి వెళ్ళినా, ఏ షాపుకి వెళ్ళినా అవే దర్శనమివ్వసాగాయి. దొరికిన వాటిని దొరికినట్టు పట్టుకొన్నాడు శశికాంత్. అయితే పై నుంచి అక్షింతలు మాత్రం తప్పలేదు అసలు నేరస్థులని ఇంకా పట్టుకోనందుకు.

అందుకే శశికాంత్ దీక్ష వహించాడు. తణుకు పోలీసుల సామర్థ్యాన్ని, చాకచక్యాన్ని చూపించే అవకాశం వచ్చింది. దానికోసమే ఇన్‌స్పెక్టర్ శశికాంత్ పట్టుదలగా వున్నాడు.

"అది కాదు బాబు! మా అమ్మాయి వరలక్ష్మి వారం క్రితం నాకు లెటర్ వ్రాసింది బాబు. 'అల్లుడుగారు కట్నం డబ్బులకోసం తనని చిత్రహింసలు పెడుతున్నట్టు, వచ్చి రక్షించమని' వ్రాసింది బాబు. నేను ఈ రోజే తణుకు వచ్చాను బాబు! అసలు విషయం తెలుసుకోవటానికి. మాది రావులపాలెం లెండి. కాని నేను వచ్చి చూసేసరికి మా అమ్మాయి వరలక్ష్మి ఇంట్లో లేదు బాబు నేను అల్లుడిగారిని అడిగితే 'ఏమో! మీ అమ్మాయి నిన్న రాత్రినుంచీ కనిపించటంలేదు. ఒకవేళ మీ ఊరే న్నా వెళ్ళిందేమో అనుకొన్నా' అంటూ తడబడుతూ చెప్పాడు బాబు. అందుకే నాకు అనుమానం వేసి మీ దగ్గరికి వచ్చాను" అని వివరంగా చెప్పాడు ఆ మనిషి.

ఆ మనిషికి ఏభై ఏళ్ళుంటాయి. బహుశా పదవ తరగతి వరకు చదివివుండవచ్చని శశికాంత్ అంచనా వేశాడు.

"ఇంతకీ మీ పేరు, మీ అల్లుడిగారి పేరు, మీ అల్లుడిగారి చిరునామా" అని అడిగాడు శశికాంత్ ఫైలు మూసేస్తూ.

"నా పేరు అప్పారావండి. మాది పొగాకు వ్యాపారం, రావులపాలెం దగ్గర చిన్న పల్లెలో. మా అల్లుడి పేరు చంద్రశేఖర్ అండి. సజ్జాపురంలో వాళ్ళకి స్వంత ఇల్లు వుంది" అంటూ చంద్రశేఖర్ అడ్రస్సు వున్న కాగితాన్ని ఇన్‌స్పెక్టర్ శశికాంత్‌కి ఇచ్చాడు అప్పారావు.

"ఈ ఇంటిలో ఇంకెవరన్నా వుంటున్నారా?" అని అడ్రస్సు వంక చూస్తూ ప్రశ్నించాడు శశికాంత్.

"ఎవరూ వుండరండి. మా అల్లుడికి తల్లీ, తండ్రీ ఎవరూలేరు. నా కూతురూ, అల్లుడే వుంటున్నారు ఆ యింట్లో" అని జవాబిచ్చాడు అప్పారావు.

"అయితే మీ అమ్మాయి ఫోటో ఒకటిచ్చి, ఒక కంప్లయింట్ వ్రాసి యివ్వండి" అని చెప్పాడు శశికాంత్.

వరలక్ష్మి ఫోటో ఒకటి శశికాంత్‌కి ఇచ్చి శశికాంత్ చెబుతుండగా ఒక కంప్లయింట్ వ్రాసి, సంతకం పెట్టి శశికాంత్‌కి ఇచ్చాడు అప్పారావు.

"మీరు యిక్కడే వుండండి. నేను కొంతమంది పోలీసులతో మీ అల్లుడి యింటికి వెళ్ళి ఎంక్వయిరీ చేసి వస్తాను" అని అప్పారావుకి చెప్పి, ఎస్సై ముకుంద రావుని, మరి ఇద్దరు కానిస్టేబుల్స్‌ని తీసుకొని పోలీసు జీపులో సజ్జాపురంలో వుంటున్న చంద్రశేఖర్ యింటికి బయలుదేరాడు శశికాంత్.

పోలీసులని చూడగానే ఖంగు తిన్నాడు చంద్రశేఖర్.

"మిస్టర్ చంద్రశేఖర్! మీ మామగారు కంప్లయింట్ యిచ్చారు. వారి అమ్మాయి వరలక్ష్మి అదే నీ భార్య కన పడ్డంలేదని. దానిమీద ఎంక్వయిరీ కొచ్చాం" అన్నాడు శశికాంత్ అటూ యిటూ చూస్తూ.

"మా మామగారిది మరీ చాదస్తమండి. అంతా కంగారు. సరే పోయిందేంవుంది. కావాలంటే మా ఇల్లు అంతా సోదా చేసుకోండి" అన్నాడు చంద్రశేఖర్ ఖంగారును అణుచుకుంటూ.

ఎస్సై ముకుందరావు, మరి ఒక కానిస్టేబుల్ కలసి

దొడ్డి అంతా చెడామడా వెతికిపారేస్తుంటే, ఇన్‌స్పెక్టర్ శశికాంత్, మరియొక కానిస్టేబుల్ కలిపి ఇల్లంతా చకచకా వెతికిపారేయసాగారు.

ఉన్నట్టుండి సూర్యకిరణాలు కళ్ళకి తగిలేసరికి ఎస్సై ముకుందరావుకి కళ్ళు మసకలు కమ్మినాయి. తరువాత కళ్లు చికిలించుకొని చూసిన ముకుందరావుకి, అక్కడే వున్న బాత్రూం తూములో వున్న సిగరెట్ లైటర్ కనిపించింది. సూర్య కిరణాలు దానిమీద పడి, అవి పరావర్తనం చెంది ముకుందరావు కళ్ళమీదకి వచ్చాయి.

అతృతగా ఆ తూములో చేయిపెట్టాడు ముకుందరావు.

"ఏమిటి, తూముల్లోను, కన్నాల్లోను చేతులు పెడుతున్నావు" అని అడిగాడు అప్పుడే అక్కడికి వచ్చిన ఇన్‌స్పెక్టర్ శశికాంత్.

తూములోంచి తీసిన లైటర్, శశికాంత్ చేతికి ఇచ్చాడు ముకుందరావు. ఆ లైటర్ మూత తెరిచే వుంది

ఆ లైటర్‌ని పక్కకి తిప్పి చూసిన శశికాంత్ కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవి అయ్యాయి. 'పి. రవికిరణ్, నియర్ ఎలక్ట్రికల్ ఆఫీసు, తణుకు' అన్న అడ్రస్సు అందంగా ఆ లైటర్‌మీద చెక్కబడి వుంది.

"ఇది మీ ఫ్రెండ్స్‌ది ఎవరిదన్నానా?" అని ప్రశ్నించాడు అప్పుడే అక్కడికి వచ్చిన చంద్రశేఖర్‌ని శశికాంత్.

ఆ లైటర్‌ని చూసి 'కాదని' చెప్పేశాడు చంద్రశేఖర్.

వెంటనే చంద్రశేఖర్‌ని తీసుకొని, పోలీసు జీపులో రవికిరణ్ యింటికి బయలుదేరాడు ఇన్‌స్పెక్టర్ శశికాంత్.

పోలీసులని చూస్తూనే భయంతో నోరు వెళ్ళబెట్టారు రవికిరణ్ ఇంట్లో వాళ్ళు.

"మీ అబ్బాయి రవికిరణ్ ఎక్కడ?" అని ప్రశ్నించాడు శశికాంత్.

"డిటెక్టివ్ పరిశోధనరావుగారి ఆఫీసుకి వెళ్ళాడు సార్!" అని జవాబిచ్చాడు రామారావు భయంగా.

"ఈ లైటర్ అక్కడ యెలా వుందా, అని నేను తికమక పడుతుంటే, ఈ లైటర్ తాలూకు ఓనర్ పరిశోధనరావు దగ్గర వుండటం మరీ విడ్డూరం. ఏదో జరిగింది" అని మనసులో అనుకొని, పోలీసుల్ని తీసుకొని పరిశోధనరావు ఆఫీసుకి బయలుదేరాడు శశికాంత్. చంద్రశేఖర్ కూడా అయిష్టంగా జీపులో కూర్చున్నాడు.

4

కాలింగ్ బెల్ చప్పుడుకి తలుపు తీసిన ఓంకారం పోలీసుల్ని చూస్తూనే "బాబోయ్, బాబాయిల్" అని అరిచాడు.

రవికిరణ్ పారిపోదామనుకొన్నాడు. కాని అప్పటికే ఆలస్యం అయింది. పోలీసులు చుట్టుముట్టేశారు.

"మిష్టర్ పరిశోధనరావు. ఇప్పటిదాకా మీమీద నాకు గౌరవం వుంది ఏం నేరం చేశాడో తెలియదుగాని, యీ రవికిరణ్ మట్టుక్కు నేరం ఏదో చేసేవుంటాడు. అది ఏమిటో మీరు చెప్పండి. ఒక నేరస్థుడికి ఆశ్రయం యిచ్చి మీరు మాత్రం నేరంలో ఇరుక్కోకండి" అని హెచ్చరించాడు ఇన్‌స్పెక్టర్ శశికాంత్ తీవ్రంగా.

రవికిరణ్ రావటం మొదలుకొని అంతా వివరంగా చెప్పి "ఆ శవాన్ని యెక్కడ పారేయాలో తేల్చుకోలేక దానిని మా ఆఫీసులోనే భద్రపరిచాను. ఇంతలో మీరు వచ్చారు" అని వివరంగా చెప్పాడు పరిశోధనరావు.

"మిష్టర్ రవికిరణ్! మీరు అక్కడ శవాన్ని చూసారే

అనుకోండి. మాకు చెప్పాలి. అంతేగాని ఈ విధంగా చేయకూడదు" అని మందలించి, పరిశోధనరావుని "ఆ శవం వున్న గోనెసంచిని" తీసుకొని రమ్మని చెప్పాడు ఇన్‌స్పెక్టర్ శశికాంత్.

పరిశోధనరావు, ఓంకారం కలపి ఆ గోనెసంచిని ఈడ్చుకొచ్చి గది మధ్యలో పడేసారు. చంద్రశేఖర్ భయంగా చూస్తున్నాడు.

సంచిలో నుండి శవాన్ని బయటకు తీశాడు శ్రీకారం. ఆ శవాన్ని చూసిన శశికాంత్, వెంటనే తన జేబులో నుంచి వరలక్ష్మి ఫొటో తీపిచూశాడు. కరక్టే. అది వరలక్ష్మి శవమే!

శశికాంత్ కోపంతో చండశాసనుడు అయ్యాడు.

"దుర్మార్గుడా! కట్నం కోసం ఒక ఆడమనిషిని నిర్దాక్షిణ్యంగా చంపేస్తావా? నువ్వు మనిషివి కాదు" అని కోపంగా చంద్రశేఖర్‌ని నాలుగు వడ్డించాడు శశికాంత్.

తర్వాత చంద్రశేఖర్ చెప్పింది వినేసరికి, అక్కడ వున్న అందరికీ మతిపోయింది.

తణుకులో జరిగిన డజను హత్యలకీ చంద్రశేఖరే కారణం. మనుషుల్ని చంపి, వాళ్ళ కళ్ళు తొలగించి, వాటిని భద్రంగా ప్యాక్ చేసి విశాఖపట్నం పంపటం చంద్రశేఖర్ బాధ్యత. అక్కడనుంచి విదేశాలకు వెళ్ళిపోతాయి. ఆ గ్రూపువాళ్ళే చంద్రశేఖర్‌కి దొంగనోట్లు పంపుతారు. వాటిని మార్చాలి.

అయితే ఈ విషయం వరలక్ష్మికి తెలిసిపోయింది. పోలీసులకి చెబుతానని మొండిపట్టు పట్టుకొని కూర్చొంది. అప్పటిదాకా కట్నంకోసం హింసిస్తున్న చంద్రశేఖర్,

ఎప్పుడైతే అసలు విషయం భార్యకు తెలిసిపోయిందో అప్పుడే వరలక్ష్మిని చంపేశాడు. ఆమెని చంపి శవాన్ని మాయం చేద్దామనుకొంటుండగా భాస్కరరావుగారు అనే పిలుపుతోపాటు అడుగుల చప్పుడు వినపడింది.

వెంటనే వెళ్ళి మెయిన్ స్విచ్ ఆపేసి, బయటికి జారుకున్నాడు చంద్రశేఖర్. తిరిగి వచ్చి చూసేసరికి శవం కాదుగదా, చంపిన ఆనవాళ్ళు కూడా ఏవీలేవు. ఏం జరిగిందో అర్థంకాక భయంతోనే పడుకున్నాడు చంద్రశేఖర్. తెల్లారిలేచి చూసేసరికి పోలీసులు!

"పెళ్ళి చూపులకు రవికిరణ్‌ని పంపించారు రామారావుగారు. అయితే వారిచ్చిన అడ్రస్సులో భాస్కరరావుగారిఇంటి నంబర్ 30 అని వ్రాయటానికి బదులుగా 80 అని వ్రాసారు. 3 అంకె కలిసిపోయి 8 గా పడింది. తెలీక రవికిరణ్ మీ యింటికి వచ్చాడు. శవాన్ని చూపి భయపడినా, తేరుకొని మీ బాత్రూంలో రక్తాన్ని కడుక్కొని, తనకు అప్పటిదాకా వెలుగు చూపిన లైటర్‌ని అక్కడే వదిలేసిపోయాడు. అది సరిగా తూములో పడటంతో ముకుందరావుకి కనిపించింది. దాంతో నీ గుట్టు బయటపడింది" అన్నాడు ఇన్‌స్పెక్టర్ శశికాంత్, చంద్రశేఖర్ చేతులకు బేడీలు వేస్తూ.

చంద్రశేఖర్ తల వంచుకున్నాడు.

పరిశోధనరావు ఆఫీసు నుంచే తన పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చేయసాగాడు ఇన్‌స్పెక్టర్ శశికాంత్ విజయ గర్వంతో.

తనకి ఇంత క్రితం రవికిరణ్ ఇచ్చిన పదివేల రూపాయల ఫీజుని జేబు లోనుంచే తడుముకుంటూ ఇన్‌స్పెక్టర్ శశికాంత్ కేసి భయంగా చూడసాగాడు పరిశోధనరావు. □

వృత్తాల శత్రువు

కె.వి.రమణ

"నా పేరు రఘుపతి రత్నం!" మొహానికి పట్టిన చెమటను జేబు రుమాలుతో అద్దుకుంటూ అన్నాడు ఆ వ్యక్తి.

సుమారు నలభై ఏళ్ళ వయసుంటుందతనికి. మనిషి

పొడవుగా బలంగా వున్నాడు. ఎందుకో బాగా కలతచెందు తున్నవాడికి మల్లే మొహం పీక్కుపోయి నీరసంగా అగు పిస్తున్నాడు

కుర్చీకి జారబడుతూ చెప్పండన్నట్టు చూశాడు ఇన్స్పెక్టర్ షరీఫ్ అతని వంక.

రఘుపతి మరోసారి రుమాలుతో మొహాన్ని రుద్దుకున్నాడు. "నేను స్టేట్ బ్యాంక్‌లో వుద్యోగం చేస్తున్నాను ఆరోగ్యం బాగులేక ఈ మధ్య అంటే ఇంచుమించు రెండు నెలలుగా సిక్‌లో వున్నాను. ఈ మధ్య యెవరో నాకు తరచు బెదిరింపు వుత్తరాలు పంపుతున్నారు" అన్నాడు రఘుపతి. ఆ మాటలు చెబుతుండగా అతని కళ్ళల్లో భయం ఛాయలు స్పష్టంగా అగుపించాయి.

"బెదిరింపు వుత్తరాలా? ఏమని వస్తున్నాయి?" ప్రశ్నించాడు ఇన్స్పెక్టర్ షరీఫ్.

రఘుపతి ఆ మాటకు ఏ సమాధానమూ ఇవ్వక జేబులో నుండి ఒక కవరుతీసి టేబిలు మీదుంచాడు.

కవరు తెరిచి అందులో నుండి ఒక కాగితం తీసాడు షరీఫ్. సుమారు నాలుగంగుళాల పొడవూ రెండంగుళాల వెడల్పూ కలిగిన తెల్లకాగితం ముక్క అది దానిమీద ఎర్ర రంగుతో వ్రాయబడి వున్నాయి అక్షరాయి.

"ఒరేయ్! రఘుపతీ! నీకిక చావే గతి! నీకే కాదు నీ కుటుంబ మంతటికీ ఇదే పరిస్థితి! మీ మనసుల్లో యిక సదా నింపుకోండి ఆ దేవుని స్మృతి!"

ఎవడీ బెదరింపు కవి! నవ్వుకున్నాడు షరీఫ్. దిగువన ఏ సంతకమూ ఎటువంటి వివరమూ లేదందులో.

"ఇటువంటివి యింతకుముందు ఓ రెండు వుత్తరాలొచ్చాయి. అదెవరో గిట్టనివాళ్ళు వ్రాసిన పిచ్చిరాతలుగా

భావించి వాటిని అప్పుడే చించిపారేసాను. రాత్రి జరిగిన సంఘటనతో భయంవేసి యిక్కడికొచ్చాను" అన్నాడు రఘుపతి.

"రాత్రి ఏం జరిగింది?"

"రాత్రి సుమారు పదిగంటల వేళప్పుడు మా యింటికి వెళుతున్నాను. మా యిల్లు వూరికి చివరగా మిగతా ఇళ్ళకు కాస్తంత ఎడంగా వుంటుంది. అదెప్పుడో మా పూర్వీకులు కట్టిన ఇల్లు. మా వరకు వచ్చేసరికి మేం బాగా చితికి పోయినా మా తాతతండ్రులు బాగా స్థితిమంతులే.

మా ఇల్లు చేరాలంటే రోడ్డుదిగి ఓ ఫర్లాంగు దూరం గజిబిజిగా వున్న పొదల బాటలో చెట్లకింద నుండి వెళ్లాలి. ఈ ఫర్లాంగు దూరమూ లైట్లేవీ లేవు.

రాత్రి నేను ఆ తోవలో వస్తుండగా ఒక చెట్టు చాటు నుండి నల్లని ముసుగు కప్పుకొని ఎత్తుగా బలంగా వున్న వ్యక్తి ఒకడు నా దిక్కుగా దూసుకురాసాగాడు. అతని చేతిలో సుమారు ఆరంగుళాల బాకు మెరుస్తోంది. అతడు నన్ను చేరకముందే రాబోయే ప్రమాదం వూహించి నేను శక్తికొద్దీ మా యింటివేపు పరుగుతీశాను. అలా ఆ గండ మేదో గడచి గట్టెక్కింది" అని నిట్టూర్చాడు రఘుపతి.

ఇన్‌స్పెక్టర్ షరీఫ్ తన చేతిలో వున్న కవరును అటూ యిటూ తిప్పి చూశాడు. పోస్టుముద్రను బట్టి అది ఆ వూళ్లోనే వెంద్రోజుల క్రిందట పోస్టు చేయబడిందని గ్రహించాడు.

"మీకు యెవరయినా విరోధులు బంధువుల్లోగాని ఇతరత్రాగాని ఎవరయినా వున్నారా? బాగా ఆలోచించి చెప్పండి. విరోధులంటే కేవలం మీకు సంబంధించే కాదు. మీ పూర్వీకులతో ఆస్తి తగాదాలూ లేక మరే యితర తగాదా

లయినా పడినవాళ్ళు" అన్నాడు షరీఫ్.

రఘుపతి తల అడ్డంగా వూపుతూ "నేను ఎవరికీ అప కారం చెయ్యలేదు. నాకు విరోధులెవరూ లేరు నాకు తెలిసి మా పెద్దలు కూడా ఎవరితోనూ విరోధపడలేదు" అన్నాడు.

షరీఫ్ తల వూపుతూ "ఏది ఏమయినా మీకు బెదిరింపు వుత్తరాలొస్తున్నాయి మీ మీద హత్యాప్రయత్నం సయితం జరిగింది. ఇవేవీ శ్రేయోభిలాషులు చెయ్యరు కదా! కాబట్టి మీకు తెలియకుండానే మీకు శత్రువులు ఏర్పడ్డారు. ఇక మీదట మీరు జాగ్రత్తగా తిరగడం మంచిది. మీ యింట్లో ఇంకా ఎందరున్నారు?" ప్రశ్నించాడు షరీఫ్.

"నా తమ్ముడు జగన్, చెల్లెలు సుమిత్ర. మా అబ్బాయి శ్రీధర్, చిన్నమ్మాయి నళిని. పెద్దపిల్ల జగదీశ్వరి పెళ్ళయి అత్తారింటికి పోయిందనుకోండి. వీరుకాక పనివాడు నారాయణ. నా భార్య మరణించి రెండేళ్ళయింది. ఇదీ మా యింటి సంగతి" చెప్పాడు రఘుపతి.

"మీకు వచ్చిన బెదరింపు వుత్తరాలలో మీ కుటుంబ సభ్యులను సయితం చంపగలనని చెప్పాడు. కాబట్టి మీరందరూ జాగ్రత్తగా వుండడం మంచిది. ఈలోగా మా ప్రయత్నాలు మేం చేస్తాం. అయితే ఇటువంటి విషయాల్లో అవతలి వ్యక్తి అంత వేగంగా ఒక పట్టాన దొరకడం కష్టం. ఎందుకంటే వాళ్ళో ఏ మూల ఇంట్లోనో కూర్చొని వుత్తరంరాసి చడీచప్పుడు లేకుండా ఆ వుత్తరాన్ని పోస్టులో పడేస్తారు. కాబట్టి ప్రస్తుతానికి మీ జాగ్రత్తలో మీరుండడమే మంచిది" అన్నాడు షరీఫ్.

రఘుపతిరత్నం తల వూపుతూ షరీఫ్‌కి నమస్కరించి లేచాడు.

2

మరునటి రోజు షరీఫ్ స్టేషన్లో ఇలా అడుగు పెట్టాడో లేదో, ఫోన్ మ్రోగింది. రిసీవరెత్తి "హల్లో! ఇన్ స్పెక్టర్ షరీఫ్ హియర్" పలికాడు షరీఫ్.

అవతలి నుండి "నేను సార్! రఘుపతిరత్నాన్ని! నిన్న మీకు బెదరింపు వుత్తరాల విషయమై రిపోర్టు యిచ్చాను" అని వినపడింది.

"అవును! జ్ఞాపకం వుంది. ఎవరికీ ఎటువంటి ప్రమాదమూ లేదుకదా?" ప్రశ్నించాడు ఇన్ స్పెక్టర్ ఆదుర్దాగా.

"లేదు సార్! అయితే అంతపనీ జరిగేదే! దేవుడి దయవలన నేను మరోసారి బ్రతికి బయటపడగలిగాను. కానీ నా బదులు ఒక కుక్క ప్రాణాలు కోల్పోయింది సార్! మీరు ఎలాగయినా ఒకసారి మా యింటికి రావాలి. నాకు భయంగా వుంది" అన్నాడు రఘుపతి. అతని కంఠంలో వణుకు యింకా తగ్గనేలేదు.

"ఇంతకూ మీరు ఎక్కడ నుండి మాట్లాడుతున్నారిప్పుడు." ప్రశ్నించాడు ఇన్ స్పెక్టర్.

"మా యింటి నుండే సార్!"

"అడ్రసు చెప్పండి!" అన్నాడు షరీఫ్.

"ఒక్క మాట సార్! మా యింట్లో ఈ వుత్తరాల సంగతులేవీ ఎవరికీ నే చెప్పలేదు. వాళ్ళు అనవసరంగా కంగారుపడతారు. భయపడతారు. మీరు తిన్నగా మా ఇంటికొస్తే ఇక్కడి విషయం నేను చూసుకుంటాను" అని చెప్పి అడ్రసు చెప్పాడు రఘుపతి.

అరగంటలో రఘుపతి ఇల్లు చేరింది పోలీసు జీప్. రఘుపతి చెప్పిన మాట నిజమే! రోడ్డుకు ఓ ఫర్లాంగు దూరంలో వుంది రఘుపతి నివాసం. రాత్రివేళప్పుడు అలా

వాటయినవాళ్ళు తప్ప కొత్తవాళ్ళకు ఆ తోవన నడవడం బెదురుగానే వుంటుంది.

కాంపౌండ్ గేటు దగ్గర ఎదురుతెన్నులు చూస్తూ నిలుచుని వున్నాడు రఘుపతి. జీపు ఆగీ ఆగకముందే పరుగెత్తుకు వచ్చాడు నమస్కరిస్తూ.

చేతులు చాస్తూ "రండి సార్!" అంటూ ఆహ్వానం పలికాడు.

కాంపౌండులో ప్రవేశిస్తూ చూసాడు షరీఫ్. అది చాలా విశాలమైన భవంతి. పురాతన పద్ధతుల్లో కట్టబడిన ఆ భవంతి అందంగా చెక్కుచెదరకుండా వుంది. కాకపోతే ఆలనా పాలనా లేనట్టు పడివుంది. దాదాపు మూడు నాలుగు లక్షలు ఖరీదు చేసే భవనమది.

ఒక బేంకు వుద్యోగి అంతపెద్ద భవంతిని నిర్వహించడం కష్టమే!

షరీఫ్ ఆ భవనం మెట్లు సమీపిస్తుండగా రఘుపతి పెద్ద గొంతుతో "చూడండి సార్! ఈ హోటల్ వాళ్ళ పనులు. ప్రజల ప్రాణాలతో ఎలా చెలగాటమాడుతున్నారో. కాఫీలో విషం ఎలా కలిసిందో, వాళ్ళ సంగతేమిటో మీరే తేల్చాలి" అన్నాడు.

"కాఫీ ఏమిటి? విషమేమిటి!" అని అడగబోయి అంతకు మునుపు రఘుపతి ఫోన్‌లో చెప్పిన మాటలు గుర్తుకొచ్చి తలాడించి ఊరుకున్నాడు ఇన్‌స్పెక్టర్.

సరిగ్గా ఆ మెట్లకు చేరువలో వరండా గట్టు దిగువన చచ్చిపడుంది ఒక కుక్క. రఘుపతి కుటుంబ సభ్యులంతా వరండాలో నిల్చొని కింద పడివున్న కుక్కను జాలిగా చూస్తున్నారు.

వాళ్ళను ఉద్దేశించి "మీరంతా లోనికి నడవండి. నారా

యణా నువ్విక్కడే వుండు'' అన్నాడు రఘుపతి.

ఆఫ్ పేంటు, కాకీ చొక్కా తొడుక్కున్న ఇరవై ఏళ్ళ యువకుడు తప్ప మిగిలిన వాళ్ళంతా ఆడా మగా కలపి లోనికి పోయారు. నారాయణ నల్లగా బలంగా వున్నాడు. ఇన్స్పెక్టర్ వంక బెదురు చూపులు చూస్తూ చేతులు కట్టుక నిలబడి వున్నాడు.

రఘుపతి "ఇవ్వాళ వుదయం డయిరీ పాలు రాలేదు సార్! ఆ కారణంగా మా యింట్లో పాలు లేవు. మిగిలిన వాళ్ళ సంగతేమైనా నేను మాత్రం కాఫీ తాగందే మరే పనీ ముట్టను. నారాయణ చేతికి డబ్బులూ ఫ్లాస్కూ యిచ్చి హోటల్ నుంచి ఒక కాఫీ పట్రమ్మని పంపాను'' అని చెప్పి మిగిలింది నువ్వు చెప్పు అన్నట్లు పనికుర్రాడికేసి చూశాడు.

నారాయణ గొంతు సవరించుకుంటూ "నేను హోటల్లో నుండి కాఫీ పట్టుకొని బయట కొచ్చేసరికి రోడ్డుమీద ఒక వ్యక్తి నిలబడివున్నాడండి. ఆతను నా దగ్గరకొచ్చి "బాబూ! లోపలికెళ్ళి నాకు టిఫిను పొట్లం కట్టించుకొస్తావా?'' అని అడిగాడండి.

నేను "నీ టిఫిను నేను తేవాలా?'' అని గట్టిగా అన్నానండి. అ మనిషేమో కొంచెం తటపటాయించి "మరేం లేదయ్యా! నేను వెళ్ళి తెమ్చుకోలేకకాదు హోటలు వాడికి నేను కొంత డబ్బు బాకీపడ్డాను. నేను వెళితే బాకీ కట్ట మంటాడు. అదీ సంగతి. బాబ్బాబు కొంచెం సాయ పడుదూ'' అని బ్రతిమాలాడు.

నేను జాలిపడి అతడిచ్చిన ఐదు రూపాయల నోటందు కుని తిరిగి లోనికి వెళ్ళబోతుండగా "అ ఫ్లాస్కు నే పట్టు కుంటాలే. ఇలా యివ్వు'' అన్నాడు.

ఫ్లాస్కు అతనికిచ్చి నేను టిఫిను కట్టించుకు వచ్చేసరికి ఆ మనిషి అక్కడ అలాగే వున్నాడు. టిఫిను పొట్లం అతని కిచ్చి ఫ్లాస్కు పట్టుకొచ్చి వరండాలో నిలుచున్న అయ్య గారి కిచ్చాను. అంతేసార్!" అన్నాడు.

అప్పుడు రఘుపతి "అది సార్! నారాయణ నా కిచ్చిన ఫ్లాస్కులోని కాఫీని గ్లాసులో వంపుకొని అదిగో ఆ కుర్చీలో కూర్చొని ఇలా నోటి దగ్గరకు తెచ్చేసరికి దురదృష్టవశాత్తూ, ఒక విధంగా అది అదృష్టవశాత్తు అనుకోండి! నా చేతిలో నుండి గ్లాసు జారిపడింది. ఈలోగా వీధిన పోతున్న ఈ కుక్క యిటుగా వచ్చి కింద పడిన ఆ కాఫీని నాకింది. వెంటనే నా ముందే మెలికలు తిరుగుతూ ప్రాణాలు వదిలే సింది. నిజానికి ఈ చావు నాది" దీర్ఘంగా నిట్టూర్చి కింద పడివున్న కుక్కను జాలిగా చూస్తూ అన్నాడు

ఇన్‌స్పెక్టర్ షరీఫ్ "మీరు హోటల్ వద్ద ఇంకెవరి కయినా యిటువంటి ప్రమాదం సంభవించిందేమో ఎంక్వయిరీ చేశారా?" ప్రశ్నించాడు రఘుపతిని.

"వెంటనే నారాయణ్ణి పంపాను సార్! అక్కడి ఏ అలి కిడీలేదు. దానినిబట్టే నారాయణ తిరిగి హోటల్లోనికి వెళ్ళి నప్పుడు ఆ మనిషి ఫ్లాస్కులో వున్న కాఫీలో విషం కలిపాడని నిర్ణయానికి వచ్చి మీకు ఫోన్ చేశాను" అన్నాడు రఘుపతి.

షరీఫ్ ఆ మాటకు ఔనన్నట్టుగా తల వూపుతూ నారా యణ వేపు తిరిగి "ఆ మనిషి పోలికలు చెప్పగలవా?" అన్నాడు.

"మనిషి ఎత్తుగా బలంగా వున్నాడు సార్! పెద్దమీసం గడ్డం వుంది. గడ్డం దగ్గర చిన్న పులిపిరికాయ. మనిషి కాస్తంత నలుపురంగు" అన్నాడు నారాయణ.

ఇన్‌స్పెక్టర్ రఘుపతికేసి తిరిగి "మొన్నరాత్రి మీ మీద హత్యాప్రయత్నం జరిపిన మనిషికి యీ పోలికలు సరి పోతాయా?" ప్రశ్నించాడు.

రఘుపతి బుర్ర గోక్కుంటూ "అప్పుడు బాగా చీకటి సార్! కాకపోతే ఆ మనిషి కూడా ఎత్తుగానే వున్నాడు. నల్లటి ముసుగు కప్పుకున్నాడు కదా! అంతకుమించి పోలి కలు దొరికే అవకాశంలేదు. అయినా అతనూ బలమైన మనిషే అనుకుంటాను. ఆ చీకటిలో మొహమే సరిగా అగు పించలేదు. మరి మీసం.... గడ్డం ... అంటే చెప్పడం కష్టమే!" అన్నాడు రఘుపతి.

"బహుశా! గడ్డం, మీసాలు పెట్టుడువి కావచ్చు. పగలు కదా! నారాయణ తనను గుర్తు పట్టకుండా ఆ మనిషి ఆ మాత్రం జాగ్రత్త పడివుంటాడు" చెప్పాడు ఇన్‌స్పెక్టర్ షరీఫ్.

రఘుపతి తల వూపుతూ "అదీ నిజమే కావచ్చు సార్!" అన్నాడు.

కుక్కను, ఆ పక్కనే నేలమీద ముక్కలుగా పడివున్న గాజు పెంకుల్నీ పరీక్ష నిమిత్తం హాస్పిటల్‌కు పంపి స్టేష నుకు తిరిగి వచ్చాడు షరీఫ్.

3

మరుసటిరోజు ఉదయం పదిగంటల సమయంలో రఘు పతిరత్నం ఓ పద్దెనిమిదేళ్ళ అమ్మాయిని వెంట బెట్టుకొని స్టేషనుకొచ్చాడు ఆ అమ్మాయిని అంతకు ముందురోజు రఘుపతి ఇంట్లో చూశాడు షరీఫ్.

"ఈమె నా చెల్లెలు సుమిత్ర!" ఆ అమ్మాయిని పరి చయం చేస్తూ చెప్పాడు రఘుపతి.

సుమిత్ర షరీఫ్‌కి వినయంగా నమస్కరించింది.

"కూర్చోండి" అంటూ వారికి కుర్చీలు చూపించి "మన వుత్తరాల మిత్రుడు తిరిగి ఏ హడావుడీ చేయలేదు కదా!" నవ్వుతూ అన్నాడు షరీఫ్.

రఘుపతి సుమిత్రకేసి తిరిగి "చెప్పమ్మా!" అన్నాడు సౌమ్యంగా.

సుమిత్ర "నిన్న మధ్యాహ్నం ఊళ్ళో జరిగిన మా స్నేహితురాలి పెండ్లికి వెళ్ళాను సార్! అన్నయ్య చీకటి పడకముందే యింటికి వచ్చెయ్యమన్నాడు. అన్నయ్య ఎప్పుడూ ఎక్కడికి వెళ్ళినా అలా అంటూనే వుంటాడు. కాని అక్కడ అంతా పూర్తయ్యి తిరిగి బయల్దేరేసరికి పది దాటుతోంది.

రోడ్డు దిగి చీకటిలో మా యింటికి దాపులనే వున్న చెట్ల తోపుగుండా గబగబా నడచి వస్తుండగా వెనక ఏదో అలికిడయి తిరిగి చూశాను. ఒక చెట్టు చాటునుండి ఒక ఆకారం నా వేపుకు దూసుకువస్తోంది. ఆ ఆకారం నిండా ముసుగులో వున్నట్టుంది. అటువంటి చీకటిలో సయితం ఆ ఆకారం చేతిలో తళుక్కున మెరిసిందో బాకు. భయంతో అరవబోయాను కానీ గొంతు పెగల్లేదు.

ఇంతలో బహుశా ఏ చెట్టువేరన్నా కాలికి అడ్డు పడిందో ఏమో! నా దిక్కుగా శరవేగంతో దూసుకువస్తున్న ఆ ఆకారం ముందుకు తూలి పడిపోయింది. వెంటనే నేను ధైర్యంచేసి మా యింటికేసి పరుగు అందుకున్నాను" అంది.

"ఆ ఆకారం స్త్రీయా? పురుషుడా? అదేమయినా చెప్ప గలవామ్మా?" ప్రశ్నించాడు షరీఫ్.

"ఊహూఁ! అంతా చీకటి సార్! పైగా ఆ ఆకారాన్ని చూడగానే నాకు మూర్ఛవచ్చినంత పనయింది" అంది

సుమిత్ర భయం భయంగా.

రఘుపతి, సుమిత్రతో "ఇక నీవు పోయి రిక్షాలో కూర్చో సుమిత్రా! నేను ఇన్‌స్పెక్టర్‌గారితో రెండు నిముషాలు మాట్లాడి వచ్చేస్తాను" అన్నాడు. సుమిత్ర షరీఫ్‌కి నమస్కరించి బయటకు నడిచింది.

"ఇలా వుంది సార్! అక్కడి పరిస్థితి దయవుంచి ఏదో రకంగా వాణ్ణి పట్టి బంధించకపోతే వాడెవడో గాని మమ్మల్ని మరి బ్రతకనిచ్చేట్టు లేదు" దీనంగా అన్నాడు రఘుపతి. ఈ నాలుగు రోజులకే రఘుపతి పదిరోజులు జ్వరంతో పత్యం వున్నవాడిలా తయారయ్యాడు.

షరీఫ్ తల వూపుతూ "తప్పకుండా! మేమూ అదే ప్రయత్నంలో వున్నాం జరుగుతున్న సంఘటనలను బట్టి మీ మీద పగబట్టిన వాడెవడో అనుక్షణమూ మీ యింటి పరిసరాల్లోనే తిరుగాడుతున్నట్టు కనపడుతోంది. నేను మా వాళ్ళను కొందర్ని పంపి వాడి ఆచూకీ తీసే ప్రయత్నం చేస్తాను. మీరేం ఆందోళన పడవద్దు. తొందరలోనే వాణ్ణి మనం బంధించగలం" రఘుపతికి ధైర్యం చెప్పాడు షరీఫ్.

రఘుపతి ఇన్‌స్పెక్టర్‌కి నమస్కరించి కుర్చీలోంచి లేచాడు.

4

గదిలో మంచంమీద వెల్లకిలా పడుంది పని కుర్రాడు నారాయణ శవం పీకవరకూ తెల్లని దుప్పటి కప్పబడి వుంది. దుప్పటిపై నుండి గుండెల్లో దిగబడి వుంది బాకు; పిడివరకు. దుప్పటీ పరుపూ అంతా రక్తమయం. రఘుపతి మొహం తెల్లగా పాలిపోయి వుంది.

నీట్‌గా వున్న ఆ గదిని పరికిస్తూ "ఈ గదిలోనేనా నారాయణ వుండేది?" రఘుపతిని అడిగాడు ఇన్‌స్పెక్టర్ షరీఫ్.

రఘుపతి తల అడ్డంగా వూపుతూ "ఇది మా తమ్ముడు జగన్ గది" అన్నాడు

షరీఫ్ నొసలు ముడుస్తూ "మీ తమ్ముడి గదిలో నారాయణ ఎందుకు పడుకున్నట్టు?" అన్నాడు.

రఘుపతి బొంగురు గొంతుతో "జరుగుతున్న సంఘటనలను బట్టి రాత్రివేళలో ఎవరూ బయట తిరక్కుండా కట్టడి చేసాన్నేను. అయితే అందుకు కారణాలేవీ మా వాళ్ళకు చెప్పలేదు నేను; చెబితే భయపడతారని జగన్‌కి సినిమాల పిచ్చి ఎక్కువ.

నిన్న వూళ్ళో ఏదో కొత్త పిక్చరు రిలీజయిందట. ఫస్ట్‌షోకి వెళతానన్నాడు జగన్. వీల్లేదన్నాన్నేను. అంతే కాదు. భోంచేసి పోయి గదిలో పడుకో నీ. మంచంమీద తను వున్నాడో లేదో రాత్రంతా కిటికీ ద్వారా చూస్తుంటానని చెప్పి వార్నింగిచ్చాను వాడికి. ఎందుకంటే నాకు బాగా తెలుసు ఫస్ట్‌షోకి వెళ్ళొద్దన్నాను గనక నాకు తెలియకుండా వాడు సెకండ్‌షోకి పోయే ప్రయత్నం చేస్తాడని.

ఇంత చేసినా జగన్ సెకండ్‌షోకి సినిమాకు వెళ్ళనే వెళ్ళాడు తను ఇంట్లోనే వున్నాడని నన్ను బోల్తా కొట్టించేందుకు పనిక్రరాడు నారాయణ్ని తన బదులుగా తన గదిలో మంచంమీద పడుకోమని బ్రతిమాలాడు. అందుకు ఒప్పుకొని జగన్ మంచంమీద దుప్పటి కప్పుకొని పడుకున్నాడు నారాయణ

నేను పదకొండు గంటలవరకూ మేల్కొని వుండి జగన్ గదిలోకి కిటికీద్వారా మూడునాలుగు పర్యాయాలు

చూశాను. నారాయణా మా తమ్ముడూ ఇంచుమించు ఒకే ఎత్తూ లావున్నా. ఆ కారణంగా తలనిండా దుప్పటి కప్పు కున్న నారాయణ్ణి తమ్ముడనే అనుకున్నాను. పదకొండు దాటాక ఇక సెకండ్‌షోకి వేళ్ళే టయిము అయిపోయింది గనక మరేం ఫరవాలేదనే వుద్దేశంతో నేను గదిలోకిపోయి పడుకున్నాను.

రాత్రి సినిమా నుండి తిరిగొచ్చే జగన్‌కోసమని తలుపు గడియ వేయకుండా పడుకున్నాడు నారాయణ. ఆ సంగతి తెలియక తిన్నగా సినిమానుండి వచ్చి నారాయణ గదిలోకి పోయి పడుకున్నాడు జగన్. ఆ రకంగా జరిగిందీ ఘోరం'' అన్నాడు.

యథావిధిగా పంచాయితీ జరిపి నారాయణ శవాన్ని పోస్టుమార్టంకు పంపారు. హత్యాస్థలంలో హంతకుణ్ణిగూర్చి ఎటువంటి ఆధారాలూ లభించలేదు. కత్తి పిడిమీద వేలి ముద్రలేవీ లేవు. హంతకుడు కత్తిని బహుశా గుడ్డతోనో గ్లౌస్‌తోనో పట్టి వుండాలి.

5

నారాయణ హత్యాసంఘటన జరిగి మూడు రోజు లయింది. ఈలోగా మరే సంఘటనలూ జరుగలేదు.

ఆ రోజు మధ్యాహ్నం మూడు గంటలు దాటుతోంది. రఘుపతి వరండాలోని సోఫాలో కూర్చొని కునికిపాట్లు పడుతున్నాడు. రఘుపతి గెడ్డం బాగా మాసివుంది. ప్రతి రోజూ క్రమం తప్పకుండా షేవింగ్ చేసుకోవడం అతనికి అలవాటు. ఆ కారణంగా బాగా పెరిగిన గెడ్డంతో చూసే వాళ్ళకు రఘుపతి మరీ నీరసంగా అగుపిస్తున్నాడు.

"అన్నయ్యా!" నెమ్మదిగా పిలిచింది సుమిత్ర.

వులిక్కిపడుతూ కళ్ళు తెరచి "ఏమ్మా" అన్నాడు

రఘుపతి.

"మా ఫ్రెండ్ సవిత పుట్టినరోజు పండగ ఇవ్వాళ. రమ్మని పిలిచింది."

"వెళ్ళక తప్పదామ్మా!"

"నా పుట్టినరోజు నాడు సూర్యోదయం కాక మునుపే వచ్చి అన్నిటిలోనూ తానుగా మెసిలింది. కనీసం నేను సమయానికయినా వెళ్ళకపోతే సవిత బాధపడుతుం దన్నయ్యా!" కాలి బొటనవ్రేలును నేలకు రాస్తూ తల వంచుకొని అంది సుమిత్ర.

"అవును! బాధపడుతుంది. నీకు తోడుగా జగన్‌ని వెంటబెట్టుకు వెళ్ళు. పెందలాడే వచ్చెయ్యాలి సుమా!" అన్నాడు రఘుపతి.

"అలాగే!" హుషారుగా అంది సుమిత్ర!

రాత్రి ఎనిమిదిన్నర కావస్తోంది. ఆసరికే ఆ ప్రాంత మంతటా బాగా సద్దుమణిగిపోయింది. అమావాస్య రాత్రి కావడంవలన మరింత చీకటిగా వుంది

ముందు జగన్ గబగబా అడుగులు వేస్తున్నాడు. సుమిత్ర అతని వెంట దాదాపుగా పరుగెడుతోంది. చెట్ల తోపులో మరీ చీకటి! అది వారు పుట్టినప్పటినుండీ మసలిన ప్రాంతం. ఆ కారణంగా ఎంత చీకటిలో నయినా దారి వెతుక్కునే పనిలేదు వారికి. చకచకా నడుస్తున్నారు అన్నా చెల్లెళ్ళు.

ఇంతలో ఓ చెట్టు చాటునుండి ఒక ఆకారం హఠాత్తుగా దూసుకు వచ్చింది. ఆ ఆకారం ఒంటినిండా నల్లటి ముసుగు వుంది.

ఆ ఆకారం విసురుగా వచ్చి ముందున్న జగన్ గుండె ల్లోకి తన చేతిలోవున్న బాకును దించే ప్రయత్నంలో

వుండగా చుట్టూవున్న చెట్లపై నుండి లెక్కలేనన్ని టార్చిలైట్ల వెలుగు ఒక్కసారిగా ఆ ఆకారాన్ని వుక్కిరి బిక్కిరి చేసింది.

ఈ హఠాత్సంఘటనకు బెదరిపోయిన ఆ ఆకారం తన ప్రయత్నాన్ని విరమిస్తూ వెనుతిరిగి పారిపోయేంతలో చెట్ల పై నుండి దూకిన ఆకారాలు విజిల్స్ వూదుతూ అతన్ని చుట్టుముట్టాయి.

"ఐరావతం! ముందా ముసుగువీరుడి ముసుగు తొలగించు" గంభీరంగా వినపడింది ఇన్‌స్పెక్టర్ షరీఫ్ కంచు కంఠం.

హెడ్ ఐరావతం ఆ వ్యక్తి ముసుగు తొలగించాడు.

టార్చిలైట్ల కాంతిలో ఆ వ్యక్తి మొహాన్ని చూస్తూనే సుమిత్ర, జగన్‌లు ఒకేసారి దిగ్భ్రాంతిలో "అన్నయ్యా!" అని గావుకేక పెట్టారు.

"అవును! ఇంత నాటకానికీ సూత్రధారి సాక్షాత్తూ మీ అన్నగారయిన రఘుపతిరత్నంగారే! మిష్టర్ రఘుపతీ! ఇన్నాళ్ళు నీ అద్భుత నటనకు తెరపడిందిక. ఏదెలాగున్నా నీ నటన ముందు తల నెరిసిన నటులు సయితం బలాదూర్! అందుకు ప్రత్యేకించి నిన్నభినందించక తప్పదు" అన్నాడు షరీఫ్ హేళనగా.

ఆ మాటకు భరించలేని సిగ్గూ అవమానంతో శిరస్సు వాల్చేశాడు రఘుపతి.

జగన్ ఇదంతా నమ్మలేనివాడిలా ఇన్‌స్పెక్టర్ షరీఫ్ చేతులు పట్టుకుంటూ "సార్! ఏమిటిదంతా! ఎక్కడో పొరపాటు జరిగుంటుంది సార్! మా అన్నయ్యేమిటి! ఇదంతా చేయడమేమిటి?" అన్నాడు.

సుమిత్ర "అవున్సార్! ఈ మధ్య జరుగుతున్న సంఘ

టనలను బట్టి అన్నయ్య మనసేం బాగుండడంలేదు సార్! అందుకని యేదో యిలా జరిగింది. దయవుంచి అన్నయ్యను విడిచిపెట్టండి సార్" దాదాపుగా ఏడుస్తూ అంది సుమిత్ర.

షరీఫ్ వాళ్ళిద్దరి వంకా జాలిగా చూసి "మీకు ఈ కేసు పూర్వాపరాలు తెలియక యిలా బాధపడుతున్నారు. పోలీసులు ఒక వ్యక్తిని హత్యా, మోసం వగయిరా నేరాలతో అరెస్టు చెయ్యాలంటే మాటలు కాదు. అందుకుగానూ ముందు ఎంతో పరిశోధన జరుగుతుంది అదలా వుంచండి. మీ అన్నగారు సుమారు ఆరు నెలల క్రితం మీ భవంతిని అమ్మేందుకని ఒక పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు! అవునా!" ప్రశ్నించాడు షరీఫ్.

జగన్ తల వూపుతూ "అవును! మూడున్నర లక్షలకు బేరం కూడా కుదిరిపోయింది. అయితే తరతరాల నుండి మాకు నివాసంగా వున్న ఆ యింటిని అమ్మేందుకు మేమిద్దరం ఒప్పుకోలేదు. కావాలంటే అద్దెకు ఇచ్చుకోమన్నాం" అన్నాడు.

"అది! అప్పటి విషయం! ఆ తర్వాత ఆ సంగతి మా ముందెప్పుడూ తేలేదు అన్నయ్య" అంది సుమిత్ర.

షరీఫ్ నవ్వుతూ "అవును! మీరు అమ్మకం కుదరదని చెప్పాక ఇక ఆ సంగతెందుకు తెస్తాడు. మీ అంగీకారం లేందే ఆ యిల్లు అమ్మడం కుదరదు. అమ్మకానికి మీరొప్పుకోరు. అవతల మీ అన్నగారికి అప్పులిచ్చిన వాళ్ళూ వూరుకోవడంలేదు. ఏది దారి?"

"అన్నయ్యకు అప్పులా?" జగన్, సుమిత్రలు ఒకేసారి అన్నారు.

"అవును! ఒకటీ రెండూ కాదు! మూడు లక్షలకు పైమాటే."

"ఆఁ" ఒకేసారి అరిచారు అన్నాచెల్లెళ్ళిద్దరూ.

"అవును! కావాలంటే మీ అన్నగారినే అడగండి అదీ! అసలు కథకు ప్రారంభం. మీరు తనకు అడ్డుగా వుండడంతో బాగా ఆలోచించి ఒక చక్కని పథకం వేసాడు రఘుపతి. బెదరింపు వుత్తరాల పేరుతో హంతకుడు ఎవరో? ఎక్కడో? వున్నాడనే భ్రమను పోలీసులకు కలిగించి తను మాత్రం తప్పుకునేలా చక్కని ప్లానుతో మా వద్ద కొచ్చాడు.

మొదట మేమూ అతడు అమాయకుడనే భావించాం. అదే రీతిలో తనను ఎవరూ అనుమానించని పద్ధతిలో మొదట చెట్లతోపులోనూ రెండవసారి కాఫీలో విషం కలిపి తొలుత తనమీదే హత్యాప్రయత్నం జరిగి పోలీసులను తప్పుదోవ పట్టించాలని చూసాడు. అయితే ఆ కాఫీ సంఘటనలోనే అతను కొన్ని అబద్ధాలు చెప్పి దొరికిపోయాడు.

కాఫీగ్లాసు పెదాలకు చేరువవుతూ జారి పడిందన్నాడు రఘుపతి అదే గనుక జరిగితే గ్లాసులో వున్న కాఫీ అతని బట్టలమీదగాని. కుర్చీమీదగాని. కింద గచ్చుమీదగాని పడి వుండాలి. ఆ విషయం నేను జాగ్రత్తగా గమనించినప్పుడు గ్లాసు కేవలం మెట్ల దగ్గరే పడి పగిలినట్టు తెలుసుకున్నాను! కుర్చీలో కూర్చొని కాఫీ తాగే ప్రయత్నంలో వుండగా పడిన గ్లాసు నిజానికి అక్కడ పడి పగలడం అసాధ్యం.

ఇక రెండవది. ఆ వేళ డైరీపాలు రాలేదని చెప్పాడు రఘుపతి. ఆ విషయం సయితం మా పరిశోధనలో అబద్దమని తేలింది. నిజానికి అవేళ మామూలుకన్నా ఎక్కువ పాలు అక్కడ అమ్మారు డయిరీవాళ్ళు

రఘుపతి ఈ రకంగా మొట్టమొదట మా దృష్టిలో పడ్డాడు. ఇక తర్వాత హత్యాప్రయత్నం సుమిత్ర మీద

జరిగి అదృష్టవశాత్తూ తప్పించుకోగలిగింది. మరోసారి జగన్‌మీద జరిగిన హత్యాప్రయత్నం బెడిసికొట్టి నారాయణ బలయిపోయాడు.

వరుసగా మీ ఇద్దరిమీదా జరిగిన హత్యాప్రయత్నాలతో రఘుపతి మీద మాకు అనుమానం పూర్తిగా దృఢ పడింది. తోడబుట్టినవారిని యెవరయినా యెందుకు చంపాలని ప్రయత్నిస్తారు?

కేవలం ఆస్తికోసం!

ఆ దృష్టితో మేం మరింత వర్క్‌వుట్ చేయగా రఘుపతి బండారం బయటపడింది.

నిజానికి రఘుపతికి లేని వ్యసనమంటూ లేదు. రఘుపతి అసలు వుద్యోగం చేసేదే తక్కువ. ఇవన్నీ వెరసి రఘుపతి అప్పుల జాబితా మూడు లక్షలు దాటిపోయింది. వాస్తవానికి రఘుపతికి అప్పులిచ్చిన వాళ్ళు ఆ భవంతి మీద కన్నేసి వుంచిన వాళ్ళే!

ఏదోలా ఆ అప్పును తీర్చేందుకు రఘుపతి చేసిన ప్రయత్నాన్ని మీరు సాగనివ్వలేదు. ఆ స్థితిలో మిమ్మల్ని తొలగించడం మీ అన్నగారికి తప్పనిసరయింది. ఈ సంగతులు తెలుసుకోవడం ద్వారా మీమీద మరోసారి హత్యాప్రయత్నం తప్పక జరుగుతుందని గ్రహించి, తగిన బందోబస్తు ఏర్పాటు చేశాం.... రెడ్‌హేండెడ్‌గా పట్టుకోగలిగాం" అని ముగించాడు షరీఫ్.

రఘుపతిని పోలీసులు అప్పటికే వేనెక్కించేశారు.

జగన్, సుమిత్రలు షరీఫ్‌కి నమస్కరిస్తూ "మా ప్రాణాలు కాపాడినందుకు థాంక్స్ సార్" అన్నారు బొంగురు గొంతులతో. తమ క్షేమం కోరే మనిషిగా

భావించిన రఘుపతి అన్నయ్య ఇంత దారుణంగా తమపట్ల ప్రవర్తించగలడని వాళ్ళు ఏనాడూ వూహించక పోవడంతో నిజంగా షాక్ తిన్నారు వారు.

ఇద్దరూ మాటాడకుండా తమ భవంతికేసి పోతుండగా షరీఫ్ "మీకు తోడుగా మా వాళ్ళను ఇంటివరకూ రమ్మంటారా?" అన్నాడు.

జగన్ వెనక్కి తిరిగి విషాదంగా నవ్వుతూ "మమ్మల్ని ఇక చంపేదెవరు సార్! మాకేం భయంలేదు. మీరు వెళ్ళండి" అంటూ ముందుకు సాగిపోయాడు.

"పూర్ ఫెలోస్! బాగా అప్సెట్ అయ్యారు" అనుకుంటూ "ఓకె పోనివ్వండి" అన్నాడు షరీఫ్ వేనెక్కుతూ! □

రోజుకో బంద్!



తప్పుచేసి తప్పించుకోలేవు!

శివరాజ్

"నమస్తే! నా పేరు ప్రతిమ"

అంటూ వినరాగానే ఉలిక్కిపడి తలెత్తి చూశాను.

ఎదురుగ్గా ఓ పాతికేళ్ళ అమ్మాయి నిల్చునుంది. పాపిట మధ్యలో సింధూరం, పసుపురాసినందున మెరిసేటి ముఖం.

అందంగా వుంది అయినింటి ఆడపడుచులా ఉంది.

చూపులు మరల్చుకొంటూ,

"నమస్తే! రండి! కూర్చోండి!" అన్నాను.

కూర్చుంటూనే "మీరు నాకో సాయం చేయాలి"

తల ఊపాను. నా వృత్తే అది.

"నా పేరు ప్రతిమ. ప్రతిమా ఇండస్ట్రీస్ రావుగారు మా వారు సిటీలో పేరున్న వ్యక్తి"

"ఐసీ!"

"నేను చెప్పే విషయం" అంటూ ఆగిపోయింది.

"పర్లేదు. చెప్పండి. మీరు చెప్పే ఏ విషయమైనా ఈ గది గోడలు దాటదు."

అనునయంగా అన్నాను.

ఎందుకో ఆమెమొఖం ఎర్రగా అయిపోయింది. సిగ్గుగా తల దించుకొంటూ.

"మీరు ఆయన్ని వెంబడించాలి. ఆయన ప్రవర్తన గురించి నాకు వివరంగా కావాలి" అంది గోళ్ళకున్న రంగు చూసుకొంటూ.

కుర్చీలో రిలాక్స్‌డ్‌గా ఫీల్ అయ్యాను. చాలా చిన్న కేసు.

"పూర్తిగా చెప్పండి" అంటూ సిగరెట్ వెల్గించి "ఎనీ అబ్జెక్షన్" అన్నాను.

"పర్లేదు. మా వారు గూడా కాలుస్తారు" అంటూ చిన్నగా గొంతు సవరించుకొంది.

"వివరంగా చెప్పాలంటే నేను, నా భర్త ప్రేమించి, పెళ్ళి చేసుకొన్నాం. మా ఇంట్లో ఇష్టపడినా, వారింట్లో ఈ పెళ్ళి జరక్కూడదని వాళ్ళ నాన్నగారు పట్టుబట్టారు."

"కారణం?"

తల దించుకొంటూ, "మా అక్క కారెక్టర్ మంచిది కాదని."

"తర్వాత"....ఆసక్తిగా అడిగాను.

"ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆయన పట్టుబట్టి నన్నే వివాహం చేసుకొన్నారు. చిన్న చిన్న కాంట్రాక్టులు చేపట్టి కొద్దిరోజుల్లోనే బాగా పైకొచ్చాం నాపేరు బలం కల్సి వచ్చిందని ప్రతి బిజినెస్సూ నా పేరుమీదే ప్రారంభించే వారు. నేనంటే ఆయనకు అంత అభిమానం.

"కానీ, కొద్ది రోజులుగా ఆయన ప్రవర్తన మారి పోయింది. చీటికీ, మాటికీ నన్ను విసుక్కునేవారు. దేవతను పూజించినట్టు ప్రవర్తించే ఆయన కళ్ళకు నేను దయ్యంలా కన్పించాను కాబోలు" అంటూ కళ్ళు తుడుచు కొంది.

"ప్లీజ్!" అభ్యర్థనగా అన్నాను.

రెండు నిమిషాల్లో తేరుకొంది.

"సారీ!"

"నెవర్ మైండ్! చెప్పండి!"

"ఆయన అలా మారిపోవడానికి కారణం ఏమిటో నా కర్థం కాలేదు. ఆయనకు ఇతర స్త్రీలతో పరిచయం వలన ఆ విధంగా ప్రవర్తిస్తున్నాడని నా అనుమానం."

"అలా రుజువైతే ఏంచేస్తారు?"

"లాయర్ద్వారా ప్రొసీడ్ అవుతాను" కఠినంగా పలికింది ఆమె స్వరం.

"సరే! మీ అడ్రస్ ఇచ్చి వెళ్ళండి!"

ఆ మాట వినగానే ఆమె ముఖంలో రంగులు మారాయి.

"అడ్రస్ అవసరమంటారా?"

ఆశ్చర్యంగా చూశాను.

"అదికాదు" కంగారుగా అంది. "ఆయనసలే అను మానం మనిషి. మీరువచ్చి నన్ను కలిస్తే...."

"పోనీ! ఫోన్ నెంబర్ చెప్పండి" అన్నాను రైటింగ్ ప్యాడ్ ముందుకు లాక్కొంటూ.

"ఎందుకండీ! వారం రోజుల తర్వాత నేను వచ్చి మిమ్మల్ని కలుస్తాను. మావారి ఆఫీసు సనత్‌నగర్‌లో. ఇండస్ట్రి ఉప్పల్‌లో. అయినా ఎక్కువ భాగం ఆఫీసులోనే వుంటారు" అంది గబగబ.

"ఎట్‌లీస్ట్ ఆయన ఫొటో...."

"తెచ్చాను" అంటూ హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి తీసిచ్చింది.

దీక్షగా చూశాను ఆమెవైపు. ఆమేదో దాస్తుందన్పించింది నాకు. అడ్రెస్ సరే! ఫోన్ నెంబరుకూడా చెప్పలేని పిరికి వ్యక్తికి ఓ ప్రైవేట్ డిటెక్టివ్‌ని భర్త గురించి ఆరా తీయమనే ధైర్యం ఎలా వచ్చిందో?

తల గట్టిగా విదిలించాను. మౌనంగా ఫొటో అందుకొన్నాను.

"మీ ఫీజు?"

"నా సెక్రటరీని కలవండి!"

"థ్యాంక్స్! మళ్ళీ వచ్చేవారం వస్తాను" అంటూ లేచి వెళ్ళింది.

ఫొటోవైపే చూస్తూ, కేసు స్వరూపాన్ని ఊహించడానికి ప్రయత్నించసాగాను.

2

మరుసటి రోజు ఉదయం.

వెస్పా తీసుకొని సనత్‌నగర్ వైపు వెళ్ళాను. ఆఫీసు

పెద్దదే.

గేటుదగ్గరే ఆపి, వాచ్‌మెన్‌ను పిలిచాను.

"కోన్ సాబ్!" అన్నాడు వాడు.

నా స్కూటర్, నా డ్రస్ జాలీగా తిరిగే జులాయి మాదిరిగా వుంది.

పాకెట్‌లోనుంచి సిగరెట్ తీస్తూ.

"జర అంగడబ్బా దేవ్!" అన్నాను.

అగ్గిపెట్టె తీసిచ్చాడు.

సిగరెట్ వెల్గించి, గాఢంగా పొగ పీల్చాను.

"నువ్ నాకో సాయం చేయాలి" అన్నాను.

అతని ముఖంలో అనుమానం కన్పించింది.

"ఏమిటి?"

పాకెట్‌లోనుంచి పర్సతీసి, ఓ పది రూపాయలు అందిచ్చాను.

తీసుకోలేదు.

"ముందు విషయం చెప్పండి?"

"ఈ ఆఫీసు ఓనరు రావుగారేనా?"

"ఆనందరావుగారు."

ఓహ్! రావు పూర్తి పేరు ఆనందరావన్న మాట.

"ఈ ఆఫీసులో మొత్తం స్టాఫ్ ఎంతమంది? అందులో ఆడవాళ్ళెంతమంది? మగవాళ్ళెందరు? చెప్పు చాలు" అన్నాను సిగరెట్ దమ్ము లాగుతూ.

"అంతేనా! ఆ పదిలాగియ్యండి!"

అంటూ పది నిక్కర్ జేబులోకి తోసేశాడు.

"ఆడవాళ్ళు అయిదుగురు. మగవాళ్ళు అంతే! ఆడ వాళ్ళలో నల్గురి వయస్సు 40 పైన. టైపిస్టుది మాత్రం ఇరవై. మగాళ్ళ వయస్సు...."

"అక్కర్లేదు. లైపిస్టు పేరేంటి?"

"ఛాయ. మనిషి చామనఛాయ."

వాచ్‌మెన్ మరీ అసాధ్యుడిలా వున్నాడు. వసపిట్టలా వున్నాడు. 'తిరిగి ఆఫీస్ వదిలే టైముకొస్తే చాలు' అను కొంటూ స్కూటర్ స్టార్ట్‌చేయబోయి ఆగిపోయాను.

మెదడులో ఫ్లాష్ వెల్గింది.

వాచ్‌మెన్‌ను దగ్గరికి పిల్చాను.

"చూడు! ఇంకో పదిస్తాను. మీ అయ్యగారెటువంటి వారో చెప్పు చూస్తాం?"

"దేవుడు లాంటోడండి."

నీరసంగా ముఖంపెట్టాను. వాడు అది గమనించి,

"అదేనండి! ఛాయమ్మగారు చేరక ముందు రాముడండి. ఆ తర్వాత కృష్ణుడయ్యాడండి" అన్నాడు ముసి ముసిగా నవ్వుతూ.

మబ్బు విడిచిపోయినట్టయింది.

రెండో పది కూడా అందించి స్కూటర్ తిప్పాను. సనత్‌నగర్ సెంటర్లో రెడ్డి ఎదురొచ్చాడు.

రెడ్డి నా క్లాస్‌మేట్. సిటీలో నే క్రైమ్‌బ్రాంచిలో వున్నాడు. మంచి దోస్తీ.

"ఎక్కడనుంచి రాక?" అన్నాడు బుల్లెట్‌ని ఆపుతూ.

"ఓ చిన్న పనిమీద వెళ్ళి...." అన్నాను.

వృత్తి రహస్యాలు చెప్పడం నాకిష్టం వుండదు. అయితే అన్ని కేసుల్లో కాదు. ఈ కేసుకి పోలీసులు అవసరం లేదు. అందుకే అలా అన్నాను

"అలా వెళ్దాం పద. అక్కడేదో అల్లరి చెలరేగిందట. ఓ వ్యక్తి మరణించాడట...." అన్నాడు తాపిగా.

నిజమే! హైదరాబాద్‌లో మతకల్లోలాలు, కొట్లాటలు

సర్వసాధారణమై పోయాయి. చూసి, చూసి విసుగెత్తి పోలీస్ ఆఫీసర్లు అలానే మారిపోయారు. రాజకీయ నాయకుల అండదండ లున్నంతవరకు అల్లర్లు అణచడం కష్టం. అలా అని రెడ్డిలాంటి వ్యక్తి చేతులు ముడుచుకొని కూర్చో లేడు. కానీ తప్పదు. అతనూ సంఘజీవే.

'పద!' అంటూ అతనితో కూడ స్కూటర్ తిప్పాను.

పది నిమిషాల్లో ఆ ప్రదేశాన్ని చేరుకున్నాం.

అయితే, అక్కడ గలాటా జరిగినట్టు కన్పించటంలేదు. అగ్నిప్రమాదం జరిగిన సూచనలు కన్పిస్తున్నాయి. ఫైరింజన్ పనిచేస్తున్నది.

మమ్మల్ని చూడగానే ఓ కానిస్టేబుల్ పరిగెత్తుకొచ్చాడు, సెల్యూట్ చేస్తూ.

"సారీ సర్! అగ్నిప్రమాదం జరిగితే, అల్లర్లని తప్పుడు రిపోర్టు వచ్చింది. వంట అయిన తర్వాత పొయ్యి ఆర్పడం మర్చిపోవడంతో గుడిసె అంటుకొంది. బయటికి రాలేక ఓ అమ్మాయి మరణించింది" అన్నాడు.

"డామిట్!" అన్నాడు రెడ్డి విసుగ్గా.

గుడిసెలో అడ్డంగా పడి వుంది శరీరం. పూర్తిగా కాలిపోయి వుంది. ఆనవాలు కూడా పట్టలేం. వయస్సు పాతికేళ్ళుండవచ్చు.

నిర్లిప్తంగా చూస్తూ నిలబడ్డాను. అక్కడే ప్రక్కన ఓ వ్యక్తి గోలగోలు మని ఏడుస్తున్నాడు. శ్రమజీవిలా వున్నాడు.

చనిపోయింది అతని భార్య కాబోలు!

వెనుతిరగబోయిన నేను, రెడ్డి కింద పడివున్న ఫోటోని చూస్తుండటంతో యధాలాపంగా చూశాను.

పెళ్ళి ఫోటో కాబోలు! నల్లగా కమిలిపోయి వుందది.

అమ్మాయి రూపం కన్పించటం లేదు కాని, మగ వ్యక్తి మటుకు హుందాగా వున్నాడు. మంచి అందగాడు.

మౌనంగా చూపి, దాన్ని అక్కడే వదేసి రెడ్డి, నేను ముందుకు నడిచాం.

ఫైరింజన్ సకాలానికి రావటంతో మంటలు ప్రక్క గుడిసెలకు వ్యాపించలేదు.

రెడ్డికి వస్తానని చెప్పి, స్కూటర్ స్టార్ట్‌చేసి, ఇంటి వైపుకి తిప్పాను.

3

సాయంత్రం—

నేను సనత్‌నగర్ చేరేసరికి ఆఫీసు ఇంకా వదిలినట్టు లేదు. కొద్ది దూరంలోనే కిళ్ళీ దుకాణం ముందు స్కూటర్ ఆపి సిగరెట్ వెలిగించాను.

టైము నాల్గూ యాభై కావొస్తోంది. ఆఫీసు వైపు చూసాను.

ఓ లావుపాటి ఆవిడ హడావిడిగా వచ్చి, బస్టాండ్ వైపు వెళ్ళింది.

మరో ఐదు నిమిషాల తర్వాత వరుసగా అందరూ రాసాగారు. వారిలో ఛాయ ఎవరో?

అర్ధగంట గడిచినా 20 ఏళ్ళ వయస్సుగల అమ్మాయి రాలేదు. వాచ్‌మేన్ అబద్ధం చెప్పాడా?

ఇంతలో, హఠాత్తుగా ఓ అమ్మాయి పరుగులాంటి నడకతో బయటికి వచ్చింది.

మాటిమాటికి కళ్ళు తుడుచుకొంటూ బస్టాండ్ వైపు నడిచింది.

కాచిగూడా వైపు వెళ్ళే బస్సు రాగానే, అందులోకి

ఎక్కింది.

బస్ వెనకనే ఫాలో చేసాను. మిస్ కాకుండా జాగ్రత్తగా గమనించసాగాను.

మూడో స్టాపింగ్‌లో దిగి, చకచక ఓ సందువైపు వెళ్ళింది చిన్న మలుపుతిరిగి ఓ ఇంట్లో ప్రవేశించింది.

ఏం చేయాలి?

ఇంట్లోకి వెళితే? "ఆ! వెళ్ళి" చిరాగ్గా ప్రశ్నించింది అంతరాత్మ.

"అవును. వెళ్ళి...." అనుకున్నాను నేనే.

"ఏం చేయాలి? బహుశా రావుగారిక్కడికి వస్తారేమో వెయిట్ చేద్దాం"

ఎదురుగ్గా చూసాను ఎదురుగ్గా లేముగాని కొద్దిదూరంలో ఓ టీకొట్టుంది

అక్కడ సిట్టింగ్ వేసేసాను 'ఇక ఆనందరావు రావడమే కావల్సింది!'

అనుకొంటూ సిగరెట్ వెలిగించాను.

గడియారంలో ముళ్ళు తిరుగుతున్నాయి నా మెదడులో ఆలోచనల సుళ్ళు తిరుగుతున్నాయి

ఓ అర్ధగంట తర్వాత ఆ ఇంట్లోనుంచి ఓ యువకు డొచ్చాడు.

టీకొట్టు ముందునుంచి వెళ్ళాడు కోపంతో ముక్కు పుటాలు అదురుతున్నాయి

పెద్ద, పెద్ద అంగలు వేస్తూ బస్టాండ్‌వైపు వెళ్ళాడు.

అతనెవరో? అన్నట్టు రావు రాలేదేమిటి చెప్మా! అనుకొంటూ మళ్ళీ సిగరెట్ వెల్గించాను

టైము ఎనిమిదైంది. ఆ యువకుడు తప్ప పిట్ట పురుగు లోనించి రాలేదు.

"సార్!"

వెనుతిరిగి చూశాను. కొట్టువాడు.

"అంగడి మూసేయాలి సార్!"

లేచి నిలబడ్డాను. "రేపు ఉదయం ఛాయనే కదిలిద్దాం. అంతగా అయితే ఆనందరావునే ఓ పట్టు పడదాం" అనుకొంటూ ఇంటిదారి పట్టాను.

ఈరోజు పరిశోధన జరక్కపోయినా బాధలేదు. నాకింకా ఆరోజులు గడువుంది. నా శక్తిమీద నమ్మకం వుంది.

ఈలేసుకొంటూ స్కూటర్ నడుపుతున్న నా గొంతులో ఏదో అడ్డు డ్డబ్బ అయింది.

నా ఆఫీసుముందు పోలీస్ జీప్.

నన్ను చూడగానే రెడ్డి హడావిడిగా వచ్చాడు

"నీకోసమే వచ్చాను. పద! పద!" అంటూ తొందర చేశాడు.

"ఎక్కడికి? ఎంతసేపైంది వచ్చి?"

"రావడం ఇప్పుడేలే! ప్రతిమా ఇండస్ట్రీస్ ప్రొప్రయిటర్ని ఎవరో హత్యచేసారు ఆఫీసులోనే. క్విక్."

అంటున్నాడు రెడ్డి.

హఠాత్తుగా నాకేం అర్థంకాలేదు. తర్వాత ఆశ్చర్యపోయాను. పోనుపోను ఈ కేసు కాంప్లికేటేడ్ అయ్యేట్టుంది.

"పద!" అన్నాను.

4

అందరం సనత్నగర్కి వెళ్ళాం.

అక్కడి పరిస్థితి చూస్తే హృదయవిదారకంగా వుంది. ప్రతిమ ఆనందరావు శరీరంమీద పడి భోరున ఏడు

స్తున్నది.

"ఏమండీ! ఏమండీ!" శరీరాన్నంతా తడుముతున్నది.

రెడ్డి కాన్‌స్టేబుల్స్ వైపు చూపి,

"ఆమెని వారించండి! వేలిముద్రలు చెరిగిపోతాయి" అర్చాడు పెద్దగా.

బలవంతంగా ఆమెను ప్రక్కకు తీసుకెళ్ళాల్సి వచ్చింది.

శవాన్ని పరీక్షగా చూశాను. వెనుకనుంచి పొడిచారు. చైర్ మీదనుంచి టేబుల్‌మీదకు వాలిపోయి వున్నాడు. కళ్ళలో ఆశ్చర్యం కొట్టవచ్చినట్టు కన్పిస్తున్నది. ఎందుకో?

ప్రక్కనే చేతులు కట్టుకొని నిలబడి వున్న వాచ్‌మెన్‌ను పిల్చాను.

నన్ను చూడగానే కంగారుపడ్డాడు.

"మీరు.... మీరు...."

అతన్ని వారించి ఆఫీసు వరండాలోనికి తీసుకొచ్చాను.

"ఫోన్ చేసింది నువ్వేనా?"

అవునన్నట్టు తల వూపాడు.

పోలీసులతో కల్పివచ్చిన నన్ను చూసి పోలీసే అనుకున్నాడు! చేతులు వణుకుతున్నాయి.

అతని భుజంమీద చేయి వేశాను.

"భయపడకు నీకు తెల్సింది చెప్పు."

"అలాగే బాబు. ఆఫీసు వొదిలేసాక అందరూ వెళ్ళిపోయారండి. ఛాయమ్మగారు వుండిపోయారండి. బాబుగారిని బ్రతిమలాడుకొంటున్నారండి. ఆయనేమో కసురుకొన్నాడండి! ఆ తర్వాత వెళ్ళిపోయిందండి ఏడుస్తూ. తరువాత ప్రకాష్ బాబు వచ్చారండి!"

అతన్ని ఆపుతూ "ప్రకాష్....ఎవరు?" అన్నాను.

"ఛాయమ్మగారి అన్నండి. కోపంగా వచ్చాడండి. రావు

గారితో పెద్ద పెద్దగా దెబ్బలాడాడండి."

'నీ అంతం చూస్తానంటూ వెళ్ళిపోయాడండి' నేను యింటికెళ్ళి అన్నం తినొచ్చేసరికి ఈ ఘోరం జరిగిపోయిందండి.

"వెంటనే అమ్మగారికి, పోలీసులకు ఫోన్ చేశానండి" అన్నాడు ఏకధాటిగా.

ప్రకాష్ రూపం వర్ణించమన్నాను.

వాచ్‌మేన్ చెప్పిన పోలికలకి ఛాయ యింట్లో నుంచి నేను చూస్తున్నప్పుడు వచ్చిన వ్యక్తి పోలికలికి తేడాలేదు.

ప్రతిమను ప్రశ్నించడం వేస్టు. అందుకే రెడ్డిని పిల్చి అంతా చెప్పాను.

"పద! ప్రకాష్‌ని కలుద్దాం" అంటూ ముందుకు నడిచాడు.

ఇద్దరం అతని జీపులో వెళ్ళేసరికి ఛాయ వాళ్ళింట్లో లైట్లు ఆర్పివేసి వున్నాయి.

అందరూ పడుకొన్నట్టు వున్నారు.

వెళ్ళి తలుపు తట్టాను.

"ఎవరూ?" అంటూ తలుపు తీసిన ఓ ముసలి వ్యక్తి నన్ను చూసి వులిక్కిపడ్డాడు

"ఎవరు కావాలి?"

"ప్రకాష్" అంటూ రెడ్డి ముందుకొచ్చాడు.

పోలీస్ డ్రస్ చూడగానే,

"మావాడా? ఎందుకూ?" అన్నాడు కంగారుగా.

ఈలోగా ఈ సందడికి ఛాయ, ప్రక్కగదిలో నుంచి ప్రకాష్ వచ్చారు. మమ్మల్ని చూడగానే ప్రకాష్

"ఏం జరిగింది?" అన్నాడు ఆతృతగా,

అతన్నే పరీక్షగా చూడసాగాను.

"ఆనందరావు హత్య చేయబడ్డాడు."

"మైగాడ్!" అంటూ, "ఎవరు? ఎందుకు చేసారు?"

ఛాయ ఆమాట వినగానే పెద్దగా ఏడవసాగింది. నా జీవితమే నాశనమైపోయిందంటూ.

"మిష్టర్ ప్రకాష్! యూ ఆర్ అండర్ అరెస్ట్."

ప్రకాష్ ముఖం పాలిపోయింది.

"ఎందుకు?" అన్నాడు వణుకుతున్న గొంతుతో.

"ఆనందరావుని హత్య చేసినందుకు...."

"నేనా?" ఆశ్చర్యంగా అన్నాడు. "నో! నేనా హత్య చేయలేదు."

"ఎందుకులేదు. ఈ రోజు అతన్ని కల్సి అతన్ని అంతం చేస్తానని అనలేదా?"

"అన్నాను ఏదో కోపంమీద."

"అది చాలు."

"కానీ.... కానీ.... అతన్ని హత్యచేస్తే,"

హఠాత్తుగా ఛాయను ముందుకు లాగి,

"నా చెల్లె బ్రతుకు బజారుపాలవుతుంది."

"కరెక్ట్! నీ చెల్లి బ్రతుకు బజారుపాలు చేసాడనే హత్య చేసావ్!" అంటూ అతని చేతికి కఫ్స్ తగిలించాడు రెడ్డి

అతను నా వంక తిరిగాడు.

దీనంగా, "సార్! మీరన్నా అర్థం చేసుకోండి, నే నీ హత్య చేయలేదు" అన్నాడు.

మౌనంగా వుండిపోయాను. ఇంతకంటే ఈ కేసులో నేనేమీ చేయలేనా?

చూస్తుండగానే రెడ్డి ప్రకాష్ని స్టేషన్కు తీసికెళ్ళాడు.

ఎందుకో ఈ హత్య ప్రకాష్ చేయలేదనిపిస్తున్నది.

ఎక్కడో మెలికుంది. ఎక్కడ?

అర్థం కాలేదు. మరుసటి రోజే వెళ్ళి ప్రతిమకు డబ్బు రిటర్న్ చేయాలి. ఆమె కేసు పూర్తి కాలేదు కనుక.

5

మరుసటిరోజు ఉదయం 'ఈనాడు'లో వచ్చేసింది.

"ప్రఖ్యాత ఇండస్ట్రియలిస్ట్ ఆనందరావు హత్య—నిందితుడు ప్రకాష్ పట్టివేత" అంటూ హెడ్డింగులు పెట్టి రాసి వుంది.

"రెడ్డికి మంచి పేరొస్తోంది" అనుకొంటూ పేపరు తిప్పాను.

"అగ్నిప్రమాదంలో మరణించిన యువతికి ప్రభుత్వ సాయం రెండువేలు"—అంటూ ముఖ్యమంత్రి చెక్ యిస్తున్న ఫోటోతో సహా వేశారు.

"పర్లేదు! ప్రభుత్వం కూడా త్వరగా పని చేస్తున్నది" అనుకొంటూ బాత్‌రూమ్ వైపు నడిచాను.

ఫ్రెష్‌గా టాయిలెట్ అయి, స్కూటర్ తీసుకొని సనత్ నగర్ వెళ్ళాను.

వాచ్‌మేన్‌ను అడిగి ప్రతిమా వాళ్ళింటి వైపు స్కూటర్ తిప్పాను.

ఇల్లు పెద్దది చూడగానే ధనవంతులిది అన్పిస్తుంది. నా ఆలోచన నాకే నవ్వు తెప్పించింది.

ఆనందరావు ధనికుడేగా! అందుకే ధనికులకు శత్రువులు, మిత్రులు ఎక్కువగానే వుంటారు. 'ప్చ్' అనుకొంటూ లోనికి వెళ్ళాను.

ప్రతిమ ఒక్కతే కూర్చుని వుంది.

నన్ను చూడగానే కంగారుగా,

"రండి" అంది.

పాకెట్ లోనుంచి డబ్బు తీసిచ్చాను.

"ఎందుకూ?"

"మీరిచ్చిన ఫీజు. ఖర్చుపోను మిగతాది."

"వద్దు" ఖండితంగా అంది. "మిమ్మల్ని నేను నియమించాను. కానీ నా దురదృష్టం కొద్దీ...." అంటుండగానే ఆవిడ కళ్ళ నీళ్ళు తిరిగాయి.

"పూర్తి కాని కేసులో డబ్బు తీసుకోను."

ఆమె కళ్ళు తుడుచుకొంటూ,

"కూర్చోండి! కాఫీతెస్తాను" అంటూ లోపలికి వెళ్ళింది.

ఇంతలో "ప్రతిమా! ప్రతిమా!" అంటూ ఓ వ్యక్తి వచ్చాడు.

అతన్ని చూడగానే వులిక్కిపడ్డాను.

ఎక్కడో చూసాను! ఎక్కడబ్బా?

"మనిషి మంచి అందగాడు."

జ్ఞాపకశక్తి పని చేయడంలేదు.

అతను నన్ను చూడగానే, "మీరు ..." అంటూండగా, లోనుంచి ప్రతిమ వచ్చింది.

"వీరు.... ఆ రోజు నే చెప్పిన డిటెక్టివ్‌గారు బావా!" అంటూ కప్పు అందించింది.

అతను చేయిచాచి షేక్‌హాండిచ్చాడు.

ఎందుకో, కాఫీ చేదుగా అన్పించింది.

"వస్తాను" అంటూ బయటకు వచ్చేసాను.

హఠాత్తుగా మెదడులో ఫ్లాష్ వెల్గింది.

'మై గాడ్!' అనుకొంటూ ఇమ్మిడియట్‌గా స్కూటర్ స్టార్ట్ చేసి. క్రైమ్‌బ్రాంచి దగ్గరకు దూసుకెళ్ళాను.

లక్! రెడ్డి వున్నాడు.

చూడగానే, 'హలో!' అంటున్న అతన్ని ఆపి

"పరామర్శలు తరువాత. ముందు అగ్నిప్రమాదంలో మరణించిన యువతి భర్తను అర్జంటుగా నేను కలవాలి, డూ ఇట్" ఆతృతగా అడిగాను.

ఎదురుప్రశ్న వేయడం రెడ్డికి అలవాటులేదు. పనిచెబితే చేయడం తప్ప.

ఓ రెండు గంటల తరువాత 'అతను' నా ముందు వున్నాడు.

"మొన్న అగ్నిప్రమాదంలో చనిపోయిన అమ్మాయి నీ భార్యేనా?"

సీరియస్‌గా అడిగాను. అవునన్నట్టు తల వూపాడు.

విసురుగా లేచాను

"నిజం చెప్పు, నీ భార్యేనా?"

అవునన్నాడు.

'ఫట్!' మంటూ కొట్టాను.

తూలి రెడ్డిముందు పడ్డాడు.

"రెడ్డీ! ఏం చేస్తావో, ఏమో? ఈ వ్యక్తి నోటిగుండా నిజం రావాలి!"

ఓ అర్ధగంట తర్వాత నోరు విప్పాడతను. అతను చెప్పిన విషయాలు వింటుంటే, రెడ్డి కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవైనాయి.

"క్విక్! రెడ్డి! ఆలస్యం అయితే పిట్టలు ఎగిరిపోతాయి" అన్నాడు.

కొద్ది సేపట్లోనే ప్రతిమను, వాళ్ళ బావను 'ఆనంద రావుని, ప్రతిమను' హత్య చేసినందుకు రెడ్డి లోపలేసే సాడు.

* * *

సెల్‌లోనుంచి వచ్చిన ప్రకాష్ నా కాళ్ళు పట్టుకొన్నంత

పని చేసాడు.

అతన్ని వారిస్తూ, "ధర్మం, న్యాయం. ఇంకా వున్నా యబ్బాయ్" అన్నాను.

రెడ్డి కూడా వస్తూ,

"అసలెందుకు నీకు వాళ్ళమీద అనుమానం వచ్చింది?" అన్నాడు.

ప్రకాష్ ఆసక్తిగా చూసాడు నా వంక.

నెమ్మదిగా గొంతు సవరించుకొన్నాను.

ఒక్కసారిగా కేసు స్వరూపం రీలులా తిరగసాగింది.

"మొట్టమొదట నాకూ అనుమానం రాలేదు. నకిలీ ప్రతిమను ప్రతిమగా భావించాము. కానీ మనం అరెస్ట్ చేసింది ప్రమీలను.

ప్రమీలా, ప్రతిమా అక్కాచెల్లెళ్ళు. కవలలు. ప్రమీలకు అన్ని అలవాట్లు వుంటే, ప్రతిమ ఆనందరావును పెళ్ళాడి హాయిగా వుంది.

కానీ, కొన్నాళ్ళ తర్వాత ప్రమీల స్థితి దిగజారింది. ఎలాగైనా డబ్బు సంపాదించాలని ఆవిడ, ఆవిడ భర్త శ్రీకాంత్ అనుకొన్నారు. అందుకు తగ్గ ప్లాన్ వేసారు.

ప్రతిమలా ప్రమీల వచ్చి నన్ను కలిసింది. ఆనంద రావుకి ఎవరితోనో అక్రమసంబంధం వుందని వెలికి తీయ మని అడిగింది.

అందుకు తగ్గట్టే ఆనందరావుకి, ఛాయకు సంబంధం వుంది. ఆనందరావు హత్య చేయబడితే, సహజంగా అను మానం ఛాయమీదకే వస్తుంది.

తరువాత చకచక పని చేసారు. అగ్నిప్రమాదం సృష్టించి, ప్రతిమను చంపి, కాల్చేసారు. ఎవరికో డబ్బిచ్చి మొగుడిగా నటించమన్నారు.

ప్రతిమ స్థానంలో ప్రమీలను ప్రవేశపెట్టి, ఆ రోజే ఆనందరావుని చంపారు. అంతకుముందే ప్రకాష్ వచ్చి ఆనందరావుని బెదిరించడంతో, మన దృష్టి అటువైపే మళ్ళింది.

కానీ వీళ్ళ దురదృష్టం కొద్దీ, అగ్నిప్రమాదం జరిగిన చోట మనం ఓ ఫోటో చూసాము. ఆ వ్యక్తినే నేను ప్రతిమా వాళ్ళింట్లో సారీ: ప్రమీల ప్రక్కన చూసాను.

ఇమ్మిడియట్‌గా పరిశోధన ప్రారంభించాం. ప్రభుత్వ సాయం అందుకొన్న వ్యక్తిని ఓ రెండు పోలీసు దెబ్బలు చూపేసరికి వాడి నోటి సీలు ఊడింది. విషయాలన్నీ బయటకు వచ్చాయి. కొన్ని వూహించాను....ఎలాగైతేనేం వీళ్ళ ప్లాను ఫలించలేదు."

అంటూ ముగించాను.

రెడ్డి కంగ్రాట్స్, ప్రకాష్ కృతజ్ఞతాపూరిత చూపులు నన్ను తడిపేస్తుండగా నా వెస్పా వైపు నడిచాను. □

ఇదీ వరస-?

బ్రీఫ్‌కేసులో ఏముంది!

'విపంచి'

వేగంగా పరుగెడుతున్నాడతను. శరీరంలో లేని సత్తువను తెచ్చుకొని, పరుగు తీస్తున్నాడు. వెనకగా పోలీసు బూట్ల చప్పుడు అతడ్ని తరుముకొస్తుంది. "పారిపోవాలి ఈ చక్రబంధం నుండి పారిపోవాలి! తను పట్టుబడితే.... నో" ఆలోచించటానికి భయమేసి, తల విదిలించా డతను.

ఆ ఇరుకు సందులో నుండి రోడ్‌మీదికి వచ్చాడు. అటువైపే పోతున్న టాక్సీని ఆపి, అందులో యెక్కి చెప్పాడు "హోటల్ రాజా!". అతడు చెప్పటం పూర్తికాక ముందే టాక్సీ ముందుకు దూసుకుపోయింది.

'హోటల్ రాజా' దగ్గర టాక్సీ ఆగగానే మెరుపులా దిగి, హోటల్‌లోకి వెళ్ళిపోయాడతను. సీరియస్‌గా అటూ యిటూ చూసాడు రిసెప్షనిస్ట్ కౌంటర్ దగ్గర చాలా మంది వున్నారు ఆ హోటల్‌కి వెనుకనున్న మార్గం గుండా బయటి కొచ్చాడు. కొద్దిదూరం నడిచేసరికి రిక్షా కనిపించింది.

ఆ రిక్షాలో రైల్వేస్టేషన్ చేరుకొన్నాడు ఆ వూరి నుండి వెళ్ళిపోవడానికి అతను ముందుగానే అన్నీ సిద్ధం చేసుకొన్నాడు. అతనికోసం ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో టికెట్ ఒకటి రిజర్వ్ చేయబడింది.

స్టేషనంతా సందడిగా వుంది. ఎక్కడైనా 'గ్యాంగ్' మనుషులున్నారేమోనని భయం భయంగా చుట్టూ పరికించి, చూసాడతను. ఆ జన సమూహంలో ఎవరు ఎవరో గుర్తుపట్టడం కష్టం. 'కాలం త్వరగా గడిచిపోతే బాగుండు'నని మనసులోనే దేవుడ్ని ప్రార్థించాడు.

అతని కోరిక నెరవేరింది. ట్రెయిన్ వచ్చింది. 'ఇక తను తప్పించుకున్నట్టే!' ఆనందోద్వేగాలతో కాళ్ళు వణుకుతుండగా, ట్రెయిన్ ఎక్కాడతను.

అతనికి కేటాయించిన 'ఎ' కాబిన్‌లో ముగ్గురుకన్నా ఎక్కువలేరు. ఆ ముగ్గురు సహప్రయాణికులు బాగా డబ్బున్నవాళ్ళల్లా కనిపిస్తున్నారు. వాళ్ళకేసి చూసి, పలకరింపుగా నవ్వుతూ, సిగరెట్ వెలిగించుకొన్నాడతడు.

ఉండుండి నిముషానికోమారు వళ్ళోని బ్రీఫ్‌కేస్ తడుము

కుని, ఆనందపడసాగాడు.

ఆ బ్రీఫ్‌కేస్ పట్ల కొంచెం కుతూహలం పుట్టుకొచ్చిందా మ్గురికి. 'ఏముందా బ్రీఫ్‌కేస్‌లో?' అనే ఆసక్తి వాళ్ళ మెదడులోకి జొరబడింది.

ట్రెయిన్ స్టేషన్ విడిచిపెట్టి, గమ్యంవైపు ప్రయాణిస్తుంది కిటికీలో నుండి చూస్తుంటే చీకట్లు ముసురుకున్న ఆకాశం కన్పిస్తుంది. దూరంగా కని - కన్పించకుండా మాయమైపోతున్న కొండలమీద నుండి వీస్తున్న చలిగాలి రైలును తరుముకొస్తుంది.

సంతృప్తితో కళ్ళు మూసుకన్నాడతడు — 'చిన్న సాహసం చేసినందుకు ప్రతిఫలం ఈ బ్రీఫ్‌కేస్—' భవిష్యత్ ప్రణాళికల గూర్చి ఆలోచించసాగాడు. ఇంతలో అతనికి బాత్రూమ్‌కి వెళ్ళాల్సిన అవసరం ఏర్పడింది. బ్రీఫ్‌కేస్‌ని అక్కడ పెట్టి వెళ్ళిరావడానికి మనసొప్పలేదు.

దానితో బ్రీఫ్‌కేస్ తీసుకుని బాత్‌రూమ్‌కి వెళ్ళాడు. రెండు నిమిషాల్లో 'టాయ్‌లెట్ రూమ్' నుండి బయటపడి, యధాలాపంగా ట్రెయిన్ డోర్‌కేపి చూసాడు.

ఆ డోర్ దగ్గర నవ్వుతూ నిలబడివున్నాడు శివం. నవ్వుతుంటే అతని నోట్లోని బీడీ అటూ-యిటూ కదులుతుంది. "నాకు తెలుసు బే! నువ్విలాంటి ద్రోహం చేసి, పారిపోతావని. అనుమానమేసి, నీ కోసం స్టేషన్‌లో కాసుకుని కూర్చున్నాను. నా చేతికి చిక్కావ్! నమ్మకద్రోహం చేయటం నేను చస్తే సహించను!" కోరగా చూస్తూ అన్నాడతను.

అతడెదురు పడతాడని వూహించని రాజు శివాన్నిచూసి తెల్లబోయాడు చలిగాలి వీస్తున్నప్పటికి విపరీతమైన ఉక్కపోతతో బాధపడుతున్నవాడిలా శరీరమంతా స్వేదమయమై

పోయింది. తడారిపోతున్న నాలుకని అదుపులోకి తెచ్చుకొని, అన్నాడు రాజు "పోలీసులు నన్ను తరుముకొస్తుంటే...." సంజాయిషీ యిస్తున్నట్లుగా గొణిగాడు.

అతని మాట పూర్తికాక ముందే శివం పిడికిలి విసురుగా వచ్చి, రాజు మొహాన్ని ముద్దుపెట్టుకొంది. ఒక్క క్షణం రాజు కళ్ళముందు పంచరంగుల నక్షత్రాలు మెరిశాయి పెదవుల చివర్ల నుండి రక్తం తొంగిచూసింది. ఒక్క క్షణమే ఆ మరుక్షణం రాజు ఆగ్రహోదగ్రుడై, వీరభద్రుడిలా చెలరేగాడు.

బ్రీఫ్ కేస్‌తో శివం తలమీద బాదాడు దెబ్బ బలంగా తగలటంతో బాధతో నొసలు విరుస్తూ, క్షణంసేపు ఏమరిపాటుగా వున్నాడు శివం సరిగ్గా డోర్‌కి ఆనుకొని, వున్నాడతను.

రెండు చేతులతో బలాన్నంతా ఉపయోగించి, శివం తలని డోర్‌కేసి బాదాడు రక్తపు మరక ప్రత్యక్షమైంది శివం తలమీద బాధతో నొసలు విరుస్తూ, రాజు పట్టుని విడిపించుకోబోయాడు.

"ఉప్...ఉప్" విసురుగా మూడుసార్లు శివం తలని డోర్‌కేసి బాదేసరికి "ఫట్"మని విచ్చుకుంది శివం తల.

ఇదంతా జరగటానికి రెండు నిమిషాలకన్నా ఎక్కువ సేపు పట్టలేదు. రాజు అదృష్టవశాత్తు, ఆ సమీపానికి ఎవ్వరూ రాలేదా సమయానికి.

శివం అక్కడే వుండటం ప్రమాదకరమని రాజుకి బాగా తెలుసు.

ట్రెయిన్ డోర్ తెరిచాడు. విసురుగా చలిగాలి లోపలికి ప్రవేశించింది. ఎడమకాలితో శివం శవాన్ని కిందకు తోసివేసాడు రాజు.

డోర్ వేసేసి, గుండెలమీద చేయి వేసుకున్నాడు రాజు. గుండె రెట్టింపు వేగంతో కొట్టుకోవడం అతనికి స్పష్టంగా విన్పిస్తుంది. ఊపిరి బరువుగా పీలుస్తూ, తన కాబిన్‌వైపు అడుగులేసాడు.

చాటునుండి అతనికేసే తదేకంగా చూసాడు ఓ వ్యక్తి. అతడి పెదాలపై చిరునవ్వు ప్రత్యక్షమైంది. పథకం పన్నటం ప్రారంభించింది అతడి మెదడు.

2

రాత్రి పది దాటినట్లు చూపిస్తున్నది రాజు చేతికున్న గడియారం.

ఆ కేబిన్‌లోని మిగిలిన ముగ్గురు కూడా నిద్రపోలేదు. వాళ్ళ ముగ్గురిది ఒకవూరే. ఒకే వృత్తిలో వున్నవారు. లక్షలతో వ్యాపారంచేసే లక్ష్మీ పుత్రులు. ఆ ముగ్గురు పేర్లు రామకోటి, పరబ్రహ్మం, అశ్వత్థామ

సూట్‌కేస్‌లో నుండి భద్రంగా దాచిన స్కాచ్ విస్కీ సీసా బయటికి తీసాడు పరబ్రహ్మం. అశ్వత్థామ గాజు గ్లాసులు తీసాడు. ముగ్గురూ మూడు గ్లాసుల్లో విస్కీ పోసుకున్నారు.

సిప్ చేయబోయి చటుక్కున ఆగిపోయాడు రామకోటి. ఎదురుగా వున్న రాజుకేసి తిరిగి, అడిగాడు "డూ యూ జాయిన్ విత్ అజ్."

కాసేపు తటపటాయించి, తిరస్కరించ బోయాడు రాజు.

"అలవాటుందిగా! మీరేం సందేహించవద్దు. మేం పుచ్చుకొంటుంటే, మీరలా ఖాళీగా కూర్చోవడం నాకు బాగుండదు!" బలవంతం చేశాడు అశ్వత్థామ.

రాజుకి వారితోబాటు జాయిన్ కాక తప్పలేదు. మూడు

రౌండ్లు పూర్తయ్యేసరికి నిషా తలకెక్కింది. అంతా తెలుస్తున్నట్లే వుంది కాని ఏమీ తెలియటంలేదు. అస్పష్టతలో స్పష్టత!

"సర్దాగా కార్డ్స్ ఆడదామా?" ప్రపోజ్ చేశాడు పరబ్రహ్మం అందరూ అనుమతించటంతో కార్డ్స్ తీపి, పేకాట మొదలుపెట్టారు. ఓకుకి పాపలా చొప్పున ఆడసాగారు.

అట సాగుతుంటే సూట్కేసులో నుండి రెండో ఫుల్ బాటిల్ తీసాడు పరబ్రహ్మం.

స్కాచ్ విస్కీ గ్లాసుల్లోకి, గ్లాసులనుండి గొంతులోకి, గొంతు నుండి శరీరంలోని అణువణువుకి ప్రవహిస్తుంది. పన్నెండు గంటలు దాటిపోయింది కాలం.

ఆటలో రాజుదే పై చేయిగా వుంది.

దారుణంగా ఓడిపోతుండటంతో ఉక్రోషాన్ని ఆపుకోలేకపోయారు రామకోటి, పరబ్రహ్మం, అశ్వత్థామ. త్రాగిన విస్కీ వారికి కాస్త కిక్కిచ్చింది. "ర్రేయ్ రాస్కెల్! షంపేత్తారా ...జోకర్, లైపున్న ఆటరా నాది. నువ్వే మోషం చేషావ్." గొణిగాడు అశ్వత్థామ.

"అవును బ్రదర్!" అంటూ వంతపాడారు పరబ్రహ్మం, రామకోటి. వారికేమీ తెలియటంలేదు. మత్తు వారి శరీరాలపై స్వారీ చేస్తుంది. మరో పావుగంట గడిచింది.

రాజుని తిట్టడం ప్రారంభించారు ముగ్గురూ. రాజు కూడా తక్కువ తినలేదు.

దాంతో కోపంతో మండిపడిపోతూ రామకోటి ఖాళీ సీసాను కిటికీకేసి కొట్టాడు. సీసా అడుగుభాగం పగిలి

పోయి, ఏటవాలుగా కత్తిమొనలా తయారైంది. అదిపుచ్చుకొని రాజుమీదికి దూకాడు రామకోటి.

మరోవైపు నుండి రెండో సీసాతో విజృంభించాడు అశ్వత్థామ.

రాజు శరీరాన్ని ఆ సీసాలు తాకకముందే ఒక మత్తు తెర వాళ్ళని కప్పేసినట్లయింది. వెనక్కి వాలిపోయారు ముగ్గురూ.

జరుగుతున్నదానితో సంబంధం లేదన్నట్లు రైలు ముందుకు దూసుకుపోతూనేవుంది.

3

"హత్యచేశాం మనం!" భయం భయంగా గొణిగాడు పరబ్రహ్మం. మిగిలిన ఇద్దరూ ఏమీ మాట్లాడలేదనటం కన్నా ఆ భీతిలో నోట మాట రాలేదనటం నిజం. వాళ్ళకి మెలకువ వచ్చేటప్పటికి, నాలుగు గంటలవుతుంది.

కళ్ళు తెరవగానే, వాళ్ళు చూసిన దృశ్యం.... సీటుమీద బోర్లా పడి, వున్నాడు రాజు. అతని ఛాతిలో సరిగ్గా దిగబడిపోయి వున్నాయి రెండు విస్కీ సీసాలు!

రక్తం ధారలు ధారలుగా అతని చొక్కాను తడుపుతుంది. గుండెలోకి లోతుగా దిగబడ్డాయి విస్కీసీసాలు. ఒక ప్రక్కగా చెల్లాచెదురైన పేకముక్కలు నేలమీద బడ్డ రక్తపు చుక్కల్లో తడిసి, పునీతమవుతున్నాయి. జరిగిన విషాదం పట్ల సానుభూతిగా చూస్తున్నాయి ఓ ప్రక్కగా వున్న గ్లాసులు.

"ఇప్పుడు ఏం చేద్దాం?" కంపిస్తున్న స్వరంతో అన్నాడు అశ్వత్థామ. రామకోటి, పరబ్రహ్మం హృదయాలలో కూడ అదే ప్రశ్న మెదులుతుంది.

"ఈ శవాన్ని మనతోబాటు వుంచుకొని, ప్రయాణిస్తే,

పోలీసులు మనల్ని అరెస్ట్ చేయడం ఖాయం! నడవాలో ఎవరైనా వున్నారేమో చూడండి!" అన్నాడు పరబ్రహ్మం.

బయటికెళ్ళి, అటూ—యిటూ తొంగి చూసాడు. ఎవ్వరూ లేరు. అందరూ ఎవరి కేబిన్‌లో వాళ్ళు నిద్రిస్తున్నారు.

తమనెవరూ చూడటం లేదని భ్రమించారు ముగ్గురూ. కాని జరుగుతున్న తతంగాన్నంతా చిరునవ్వుతో ఓ వ్యక్తి తిలకిస్తున్నాడన్న సంగతి వారికెవ్వరికి తెలీదు.

"ఇదే మంచి సమయం! కమాన్, ఆ శవాన్ని పట్టుకు తీసుకెళ్ళి, డోర్‌నుండి బయటికి విసిరేద్దాం" కంగారు కంగారుగా చెప్పాడు అశ్వత్థామ.

ట్రెయిన్ డోర్ ప్రక్కనే 'కాబిన్' వుండటం నిజంగా వాళ్ళు చేసుకొన్న అదృష్టం!

శవాన్ని ముగ్గురూ కలిసి, విసిరేసారు. శవం జారి, ఎక్కడ పడిందో వాళ్ళకి ఆ దట్టమైన చీకట్లో కన్పించ లేదు. పట్టాల ప్రక్కన తుప్పలు ఏపుగా పెరిగివున్నాయి.

శవాన్ని పడేసి, కొద్దిసేపు అలాగే చూస్తుండిపోయారు ముగ్గురూ. నిట్టూరుస్తూ వెనక్కి తిరిగాడు అశ్వత్థామ. అప్పుడు గుర్తుకొచ్చిందతనికి—బ్రీఫ్‌కేస్ సంగతి! ఇంతకీ ఆ బ్రీఫ్‌కేస్‌లో ఏముంది?

వాళ్ళు 'కాబిన్'కి వెళ్ళేటప్పటికి 'అంతా' శుభ్రంగా వుంది.

వెళ్ళగానే, ఆతృతగా బ్రీఫ్‌కేస్ మూత తెరిచాడు. తెరిచిన వెంటనే వులిక్కి పడ్డాడు అశ్వత్థామ. కత్తివేటుకి నెత్తురుచుక్క లేకపోయింది అతని మొహంలో. పెదాలు చిన్నగా అదిరాయి.

అశ్వత్థామ వాలకం, రామకోటి, పరబ్రహ్మానికి అర్థం

కాలేదు. అశ్వత్థామకేసి ఆశ్చర్యంగా చూపి, బ్రీఫ్‌కేస్ వైపు చూశారు.

మరుక్షణం వారి పరిస్థితి అలాగే అయ్యింది.

4

"మిస్టర్ అశ్వత్థామ!

17వ తేదీ రాత్రి ఎక్స్‌ప్రెస్‌లోని 'ఎ' కాబిన్‌లో మీతో బాటు ప్రయాణం చేసిన ఓ యువకుడ్ని నువ్వు దారుణంగా హత్య చేసావు! హత్యని నువ్వు దాచలేవు. నువ్వు హత్య చేసింది అతడి దగ్గరున్న బ్రీఫ్‌కేస్ కోసమేనని మాకూ బాగా తెలుసు. ఆ బ్రీఫ్‌కేస్‌ని, అందులోని వస్తువులని యధాతధంగా మా కప్పగించాలి. లేదా....పర్యవసానం వ్రాయటమెందుకు? స్వయంగానే అనుభవిస్తావ్!"

తెల్ల కాగితంపై అందంగా వ్రాయబడిన ఆ నల్లటి అక్షరాలు అశ్వత్థామకి కాటువేయడానికి సిద్ధంగా వున్న నాగుబాముల్లా కన్పించసాగాయి. అతనిలో సన్నటి వణుకు ప్రారంభమైంది. ఆ బ్రీఫ్‌కేస్ కోసం తాము హత్య చేసామన్నది శుద్ధ అబద్ధం!

అశ్వత్థామ కళ్ళముందు ఆ బ్రీఫ్‌కేస్ కదలాడింది మరుక్షణం భయం రెట్టింపయ్యింది. ఇంతకీ ఎవరీ వుత్తరం వ్రాసింది? 'ఏది ఏమైనా తనుమాత్రం బయటపడకూడదు'- మనసులో తీవ్రంగా నిశ్చయించుకున్నాడు.

అదే సమయానికి___

అశ్వత్థామలాగే వుత్తరా లందుకొన్న రామకోటి, పరబ్రహ్మం సరిగ్గా అలాగే అనుకొన్నారు.

మూడోరోజు మధ్యాహ్నానికి మళ్ళీ వుత్తరాలొచ్చాయి ముగ్గురికి. "మర్యాదగా వ్రాస్తే జవాబివ్వలేదు. అందుకే అనుభవించు! ఈ రోజే నీ మరణానికి ముహూర్తం!

కుక్క చావు చావబోతున్నావ్!! సిద్ధంగా వుండు."

క్రింద సంతకం లేదు. వుత్తరం చదివిన వెంటనే తల పట్టుకుని, కూర్చుండిపోయాడు అశ్వత్థామ. నిజంగానే తనని చంపబోతున్నారా? ఎవరు? ఆ బ్రీఫ్‌కేస్ వాళ్ళ కెందుకు??

5

"హహ్హహ్హ!!" పెద్దగా నవ్వటానికి ప్రయత్నించి, పొలమారటంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకొన్నాడు 'ప్రఖ్యాత' (ప్రఖ్యాత అన్నది అతడు తగిలించుకొన్నదే) పరిశోధకుడు పరాత్పరం.

"ఇహ్హిహ్హి!" పళ్ళు యికిలించాడు అతడి అసిస్టెంట్ హనుమంతుబాబు.

"ఈ దెబ్బతో కదులుతారు ముగ్గురూ—అశ్వత్థామ, రామకోటి, పరబ్రహ్మం! పరాత్పరమా, మజాకా?! ఈ రెండో వుత్తరానికైనా జడుస్తారు. దాంతో ఆ రాజు అనే వాడ్ని చంపిందెవ్వరో, ఆ బ్రీఫ్‌కేస్ ఎత్తుకెళ్ళింది ఎవ్వరో తెలుస్తుంది. అసలు హంతకుడు బయటపడతాడు" సీరియస్‌గా అన్నాడు పరిశోధకుడు పరాత్పరం.

"ఎలా బాస్?!" ఆసక్తిగా మొహంపెట్టి, అడిగాడు హనుమంతుబాబు.

"ఏముందీ? వెరీ సింపుల్! రాజుగారు—దొంగల కథలు చదవలే? ఓ రాజుగారి దగ్గర వుండే నౌకర్లలో వొకడు రాజుగారి నెక్లెస్‌ని...."

"కాదు ముత్యాల హారం!" సరిదిద్దాడు హనుమంతు బాబు.

"ఊఁ! కథ మధ్యలో నువ్వు అడ్డుపడమాకు" అంటూ ఓ కసురు కసిరి, రాజుగారి కథ కంటిన్యూ చేశాడు పరా

త్పరం "కొట్టేస్తాడు! దాంతో రాజుగారు పంచాయతీ పెట్టి బెదిరిస్తారు. దొంగాదెవరో తనకు తెలుసునని, ముత్యాలహారం ఎక్కడ దాచాడో కూడా తనకి తెలుసునని అనేసరికి. ఆ నౌకరు దొంగ కాస్త బయటపడిపోతాడు.

అలాగే ఇక్కడ మనం ముగ్గురికి వుత్తరాలు వ్రాసాం! ఆ ముగ్గురిలో ఎవరో ఒకరి దగ్గర బ్రీఫ్‌కేస్ వుంది. ఆ బ్రీఫ్‌కేస్ వున్నవాడు నిజంగా భయపడతాడు. దాంతో పోలీసులనో, మనలాంటి గ్రేట్ డిటెక్టివ్స్‌నో కాంటాక్ట్ చేసి, రక్షించమని ప్రాధేయపడతాడు. ఆ భయపడ్డవాడే హంతకుడన్నమాట!" చెప్పటం ముగించి, గర్వంగా ముఖంపెట్టాడు పరాత్పరం.

"అద్భుతం!" చప్పట్లు కొట్టాడు హనుమంతుబాబు.

పరాత్పరం అశ్వత్థామ వాళ్ళకి వుత్తరం వ్రాయడం పూర్వాపరాలు తెలుసుకోవాలంటే నాలుగురోజుల వెనక్కి వెళ్ళాలి—

ప్రొద్దున్న పదిగంటలవేళ బోర్డ్ తుడుస్తున్నాడు హనుమంతుబాబు.

లోపల కూలిపోవటానికి సిద్ధంగా వున్న కుర్చీలో కూర్చుని, గది మూలన వున్న ఎలకని వెక్కిరిస్తున్నాడు పరాత్పరం.

పరాత్పరం ఇంటర్మీడియెట్ వరకూ చదివి, ఆపైై ఆపేసాడు.

మామూలుగా బ్రతికితే లాభంలేదని, బోర్డ్ తగిలించి, కూర్చున్నాడు పరాత్పరం. అతడితోబాటు వచ్చి, చేరాడు హనుమంతుబాబు.

బోర్డ్ తగిలించి, వారంరోజులు తిరక్కముందే అదృష్టదేవత పరాత్పరాన్ని వెదుక్కుంటూ, మరీ వచ్చింది. నగ

రాన్ని గజగజలాడిస్తున్న గజదొంగ, మర్డర్లు మంచినీళ్ళు త్రాగినంత సులభంగా చేసేసే హంతకుడ్ని అదృష్టం కలిసొచ్చి, పోలీసులకి పట్టిచ్చాడు. దాంతో అతనికి కాస్తో, కూస్తో పేరొచ్చింది.

బోర్డ్ శుభ్రంగా తుడిచి, లోపలికి నడుస్తుంటే హనుమంతుబాబుకి వినబడింది కార్ శబ్దం.

వెనక్కి తిరిగి చూశాడు హనుమంతుబాబు. కార్‌లో నుంచి దిగుతున్నాడో ధనవంతుడు.

అతడ్ని చూడగానే "కేసొచ్చింది. కేసొచ్చింది" అని అరుద్దామనుకున్నాడు హనుమంతుబాబు. కాని బొత్తిగా కేసుల్లేని డిటెక్టివ్‌ల దగ్గరకొచ్చాననుకొని, ఆ ధనవంతుడు వెళ్ళిపోతాడేమోనని భయపడ్డాడు.

ఆ ధనవంతుడు లోపలికి వచ్చి, రాగానే సూటిగా అసలు విషయం బయటపెట్టాడు. "నా పేరు శ్రీపతి. మొన్న 17వ తారీఖు మా అబ్బాయి శ్రీరాజ్ మద్రాసు వెళ్ళడానికి ఫస్ట్‌క్లాస్ 'ఎ' కాబిన్‌లో టికెట్ రిజర్వ్ చేయించుకున్నాడు. తనతోబాటు విలువైన పత్రాలున్న బ్రీఫ్‌కేస్ తీసుకెళ్ళాడు. ఆ రోజు రాత్రి మా రాజ్‌తో బాటు, అదే కేబిన్‌లో ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఒకరు మా అబ్బాయిని చంపేశారు!"

ఉలిక్కిపడ్డాడు పరాత్పరం.

"చంపేసి, వెళ్తున్న ట్రెయిన్‌లో నుండి క్రిందకి తోసేసారు. ఆ ముగ్గురిలో ఒకరి దగ్గర బ్రీఫ్‌కేస్ వుంది. మీ పేరుప్రఖ్యాతలు విని, మీ దగ్గరకొచ్చాను. మీరా బ్రీఫ్‌కేస్ సంపాదించాలి. దానికెంత ఫీజివ్వమంటారో చెప్పండి" జేబులోనుండి వందరూపాయిల నోట్లకట్ట తీస్తూ, అన్నాడతను.

కళ్ళు పెద్దవి చేసుకొని, నోట్లకట్ట కేసి చూస్తుండి

పోయాడు పరాత్పరం.

ఏమాత్రం ఆలోచించకుండా— ఒక్క సెకను కూడా ఆలోచించకుండా. "సరే!" అనేశాడు.

అదీ కేసు సంగతి!

"మన మొట్టమొదటి ఎయిమ్ అశ్వత్థామ! అతడి ఆఫీస్ దగ్గర కాపుకాయటం మంచిది. ఆ బాధ్యత నీది" చెప్పాడు పరాత్పరం తన అసిస్టెంట్ హనుమంతుబాబుతో.

అంతే! హనుమంతుబాబు బయటికి దూసుకుపోయాడు.

6

అశ్వత్థామ భవనానికి కాస్త సమీపంగావున్న కిళ్ళీకొట్టు దగ్గర నిలబడి వున్నాడు హనుమంతుబాబు

"చాలా ఖరీదైన బిల్డింగ్—" అనుకొన్నాడు మనసులోనే. గంటన్నర నుండి అక్కడ నిలబడ్డాడు.

ఎంతకి బయటికి రావటం లేదు అశ్వత్థామ.

చూసి, చూసి విసుగుపుట్టుకొచ్చేసింది హనుమంతుబాబుకి. ఓ ప్రక్కనుండి కాళ్ళు లాగేస్తున్నాయి.

ఇంతలోనే ఓ ఆలోచన వచ్చింది హనుమంతుబాబుకి. "ఎలాగోలా లోపలికెళ్ళి, అశ్వత్థామ ఏం చేస్తున్నాడో చూస్తే—" ఆ ఆలోచన వచ్చిన మరుక్షణం ఆలస్యం చెయ్యలేదతను.

ఎవ్వరూ తనకేసి చూడటం లేదని నిర్ధారించుకొని, కాంపౌండ్‌వాల్ పైకెక్కి, లోపలికి దూకాడు. సూటిగా పోయి అరవిరిసిన ఓ గులాబీ చెట్టుమీద పడ్డాడు. గులాబీ ముళ్ళు 'కసుక్కున' దిగాయి అతని శరీరంలోకి.

దూకటం వరకూ హనుమంతుబాబు వూహించినట్లే జరిగింది. ఆ తర్వాతే కథ అడ్డంగా తిరిగింది.

హనుమంతుబాబు గోడదూకి, లోపలికి రావటాన్ని

గమనించాడు అశ్వత్థామ యింటిలోని నౌకరు వొకడు. ఆ నౌఖరు హనుమంతు దగ్గరకి పరుగెత్తుకొంటూ వచ్చాడు.

వచ్చి, రావటంతోనే హూంకరించాడు. "ఎవర్రా నువ్వు? సాయంత్రమే దొంగతనం చేయడానికి బయల్దేరావ్?? నడు, నడవరా మా అయ్యగారి దగ్గరికి"

ఏం చెప్పాలో తోచక, బిక్కమొహం వేశాడు హనుమంతుబాబు.

ఇప్పుడేం చెయ్యాలి?

హనుమంతు ఆలోచన పూర్తికాక ముందే అశ్వత్థామ ముందు హాజరుపెట్టబడ్డాడు.

అశ్వత్థామ మనసులోనుండి మధ్యాహ్నం వచ్చిన వుత్తరం ఇంకా తొలిగిపోలేదు.

ప్రతిపదం అతడ్ని వెన్నాడుతూ, భయపెడుతూనే వుంది. అంతలోనే దాపురించాడు హనుమంతుబాబు. ఉత్తరం వ్రాసిన వ్యక్తి తాలూకు మనిషేమో హనుమంతుబాబు అన్న ఆలోచన వచ్చిందతనికి.

వెంటనే పోలీస్ స్టేషన్‌కి ఫోన్‌చేసి చెప్పాడు. "ఇనస్పెక్టర్‌గారూ! మా యింట్లో దొంగతనం చెయ్యటానికి ఓ దొంగ జొరబడ్డాడు. అతడ్ని పట్టి, కట్టేసి వుంచాము. మీరు త్వరగా రండి!" (ఉత్తరంగూర్చి చెప్పి, చిక్కులు సృష్టించుకోవటం అశ్వత్థామకు ఏమాత్రం యిష్టం లేకపోయింది).

"నేను దొంగని కాను, డిటెక్టివ్‌ని" నిజం చెప్పేయదల్చుకున్నాడు హనుమంతుబాబు.

హేళగా నవ్వాడు అశ్వత్థామ. "డిటెక్టివ్‌వా? అయితే యిలా గోడదూకి నా యింట్లోకి రావలసిన అవసరం నీకేమిటి?"

"అవును! తనకవసరమేమిటి?? ఇన్‌స్పెక్టర్ వచ్చి, అడిగితే ఏం చెబుతాడు? బెదిరింపు వుత్తరం వ్రాసి, బ్రీఫ్ కేస్ గూర్చి వెదుకుదామని వచ్చానని ఎలా చెప్పగలడు?? చెప్పినా నమ్ముతాడా???—" ఇన్‌స్పెక్టర్ వచ్చి, తీసుకెళ్ళి లాకప్‌లో పడేశాక కూడా ఆలోచిస్తూనే వున్నాడు—హనుమంతుబాబు.

ఇక్కడ ఆఫీసులో—

సీరియస్‌గా ఆలోచిస్తూ, సిగరెట్ వెలిగించుకొన్నాడు పరాత్పరం. "ఆ బ్రీఫ్‌కేస్ సంపాదించి, శ్రీపతి కిచ్చేస్తే.. బాగానే ముట్టజెప్పుతాడు!" అనుకొంటుండగా అతని ఆలోచనల్లోకి జొరబడిందో అనుమానం. "ట్రెయిన్‌లో జరిగిన హత్యగురించి పోలీసులకి తెలియదా?! తండ్రికెలా తెలిసింది!" సమాధానం దొరక్కముందే అతని ఆఫీస్ కమ్ యింటి ముందు వచ్చి, ఆగింది పోలీస్ జీప్. అందులో నుండి ఠీవిగా దిగాడు ఇన్‌స్పెక్టర్ ఆనంద్.

"అశ్వత్థామని ప్రీ-ప్లాన్‌గా హత్య చేసినందుకు నిన్ను అరెస్ట్ చేస్తున్నాం మిస్టర్ డిటెక్టివ్ పరాత్పరం!" చివరి మాట వ్యంగ్యంగా వత్తి పలికాడు ఆనంద్.

7

"బాస్! నన్ను రహస్యంగా విడిపించి, తీసుకుపోవడానికి మీరూ వచ్చేశారా?" ఆనందంగా అన్నాడు హనుమంతుబాబు, ఆ సెల్‌లోకి పరాత్పరం అడుగుపెట్టగానే.

విచారంగా చెప్పాడు పరాత్పరం. "కాదు! అశ్వత్థామని హత్య చేసినందుకు నన్నరెస్ట్ చేశారు. నా దురదృష్టం కొద్దీ....నా చేతివ్రాతతో అశ్వత్థామకి వ్రాసిన రెండో వుత్తరం పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కి దొరికింది.

అంతే కాకుండా హతుడి శవం ప్రక్కనే....మనం

కొత్తలో సరదాగా ప్రింట్ చేయించుకొన్న విజిటింగ్‌కార్డ్ అక్కడ పడివుంది.

నా లైసెన్స్డ్ రివాల్వర్‌తోనే హత్య జరిగింది. చిత్రంగా ఆ లైసెన్స్‌డ్ రివాల్వర్ ఇన్‌స్పెక్టర్ వచ్చినవేళకు మానింట్లోనే వుంది. కాని అందులో ఓ బుల్లెట్ ఖర్చు చేయబడింది. ఇవన్నీ నన్ను హంతకుడ్ని చేసాయి.''

పరాత్పరం రుద్ధస్వరం వింటుంటే, విపరీతమైన దుఃఖం ముంచుకొచ్చింది హనుమంతుబాబుకి. బాస్ ఇలా 'ట్రాప్'లో యిరుక్కుంటాడని వూహించలేదు. తల దించుకుని, ఆలోచిస్తుండిపోయాడు.

అడుగుల చప్పుడయ్యింది. ఇద్దరూ తలెత్తి చూశారు. ఆ అడుగుల చప్పుడు ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌ది!

వాళ్ళిద్దర్నీ చూసి, చిన్నగా నవ్వాడు ఆనంద్. "తోడు దొంగలు! ముందు నీ అసిస్టెంట్ హనుమంతుబాబుని పంపించావు! కాని ...మా చేతుల్లో చిక్కుకుపోయాడు. తర్వాత నువ్వే స్వయంగా వెళ్ళి హత్య చేశావన్నమాట మైడియర్ పరాత్పరం.''

ఇన్‌స్పెక్టర్ ఆనంద్ మాటలకి పరాత్పరం కళ్ళల్లో తడి చోటు చేసుకొంది. తను హత్య చేయటమా?

"అశ్వత్థామని చంపటంవల్ల నీ కొ్కలిగే ప్రయోజనమేమిటి? ఎందుకలా బెదిరించావ్?! మర్యాదగా చెబితేసరి.. లేకపోతే లాఠీ సత్కారం చేయవలసి వస్తుంది!! కమాన్, టెల్‌మీద ట్రూత్!'' కఠినంగా అన్నాడు ఆనంద్.

దుఃఖపు జీర వుట్టిపడుతున్న స్వరంతో శ్రీపతి తన దగ్గరికి రావటం, కేస్ అప్పగించటం, తాము వుత్తరాలు వ్రాయడం.... అంతా చెప్పాడు పరాత్పరం.

చెప్పటం ముగించి, ఆనంద్‌కేసి చూసాడు. ఆనంద్

కళ్ళల్లో అనుమానం అణుమాత్రం కూడా సడలలేదు.

"ఓ కే! వాకబు చేసి, మీరు చెప్పింది నిజమో, కాదో నిర్ధారించుకొంటాను" చెప్పాడు ఆనంద్.

ఓ గంట తర్వాత తిరిగొచ్చి, వాళ్ళతో అన్నాడు ఇన్ స్పెక్టర్ ఆనంద్. "మమ్మల్ని తప్పుదారి పట్టించమాకు! ఆ శ్రీపతి అనే ఆయనకి ఫోన్ చేసి, కనుక్కున్నాం! ఆయ నసలు మీ దగ్గరికే రాలేదన్నాడు. పైగా ఆయనకి కొడుకులే లేరు."

నిర్ఘాంతపోయా రిద్దరూ.

8

"డిటెక్టివే హంతకుడు!" పెద్ద పెద్ద అక్షరాల్తో వున్న ఆ హెడ్ లైన్స్ కేసి ఆసక్తిగా చూశాడు నమశ్శివాయ.

బూట్ లేస్ బిగించుకొంటున్న ప్రహ్లాద్ వైపు తిరిగి, అడిగాడు "చదివావా ప్రహ్లాద్, ఈ న్యూస్?"

"ఆఁ!" తల ఎత్తకుండానే జవాబిచ్చాడు ప్రహ్లాద్. "ఎవరో వర్ధమాన పరిశోధకులట! హత్యకేస్ లో ఇరుక్కు న్నారు" సింపుల్ గా తేల్చి, చెప్పాడు.

న్యూస్ పూర్తిగా చదివాక, నమశ్శివాయలో ఆ కేస్ పట్ల ఆసక్తి కలిగింది. కారణమేమీ లేదు—సాటి డిటె క్టివ్స్ అని.

తన ఉద్దేశ్యాన్ని నిర్మొహమాటంగా బయటపెట్టాడు నమశ్శివాయ. "ప్రహ్లాద్! ఒకసారి వాళ్ళని కలిస్తే....?"

ప్రహ్లాద్ లో ఆసక్తి ఏ కోశాన లేదు. "ఎందుకు శివా! లేనిపోని తలనెప్పంతా నెత్తికెక్కించుకుంటావ్! సరదాగా ఈ వూళ్ళో నాలుగు రోజులు గడిపి, వెళ్ళిపోదాం" అన్నాడు.

అప్పటికి వూరుకున్నప్పటికీ—ఆ తర్వాత వూరుకోలేదు

నమశ్శివాయ వెళ్ళి వాళ్ళని కలిశాడు.

"నా పేరు నమశ్శివాయ। నేనో ప్రయివేట్ డిటెక్టివ్‌ని" తనని తాను పరిచయం చేసుకొని. అడిగాడు. "డిటెక్టివ్ వృత్తిలో వుండి హత్య చేస్తారా?"

"నేను హత్య చెయ్యలేదు" కన్నీళ్ళొక్కటే తక్కువ పరాత్పరానికి.

"మీరెలా యిందులో యిరుక్కున్నారో చెబితే, నేను సహాయం తప్పకుండా చేస్తాను" నమశ్శివాయ ఆ మాత్రం హామీ యివ్వటంతో, కాస్త ధైర్యమొచ్చింది.

అంతా వివరంగా చెప్పాడు పరాత్పరం.

విని చిన్నగా తల పంకించాడు నమశ్శివాయ "కేస్ అప్పగించి కూడా, డిటెక్టివ్స్ తనకి తెలియదని శ్రీపతి ఎందుకు అబద్ధం చెప్పినట్లు...." ఆలోచించసాగాడు. అస లింతకీ ఆ రాజనేవాడెవడు? డైరెక్ట్‌గా శ్రీపతి దగ్గరకెళ్ళి, తేల్చుకోవటం మంచిది.

మరో అరగంటకి శ్రీపతి యింటిముందున్నాడు నమశ్శివాయ.

9

"రా, కూర్చో" పలకరింపుగా నవ్వుతూ, కార్ డోర్ తెరిచాడు శ్రీపతి.

శ్రీపతిని చూడగానే ఒక్కక్షణం తడబడ్డాడు ధరమ్. ఆ తర్వాత తేరుకొని, ముఖంలోకి చిరునవ్వు తెచ్చుకొన్నాడు.

"గుర్తున్నానన్న మాట!" అంటూ, కారులోకి ఎక్కి కూర్చున్నాడు ధరమ్.

"నువ్వు గుర్తుండకపోతే, ఇంకెవరు గుర్తుంటారు ధరమ్? నాలాంటివాళ్ళం నిన్ను మర్చిపోగలమా?" కార్

డ్రయివ్ చేస్తూనే, చెప్పాడు శ్రీపతి.

ధరమ్ కనుబొమలు ముడిపడ్డాయి. తీక్షణత అతని కళ్ళల్లోకి దూసుకొచ్చింది. అయినా మారు మాట్లాడక, మౌనంగా వుండిపోయాడు.

"ఎప్పుడొచ్చావ్ జైలునుండి? అప్పుడే పూర్తయి పోయిందా జైలుశిక్ష?"

"జైలుశిక్ష అంత త్వరగా పూర్తికావటమా? అదీ నాది! డోన్ట్ బీ ఫూలిష్. ఇంకొన్నాళ్ళు జైల్లోవుంటే, ఉరి తీసేస్తారు. ప్రస్తుతం పరారీలో వున్నాను" తాపీగా చెప్పాడు ధరమ్.

"వాట్?!" ఆశ్చర్యపోయాడు. "మరి .... తప్పించుకొచ్చిన వాడివి, ఏ దూరప్రాంతాలకో పారిపోక, ఈ వూరొచ్చి, యింత 'పబ్లిగ్'గా తిరుగుతున్నావే?"

"పనుంది కాబట్టి" నెమ్మదిగా చెప్పాడు ధరమ్.

కారు శ్రీపతి యింటివైపు వెళ్ళుతుంది. దూరంగా శ్రీపతి బంగ్లా కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది.

"అయితే నువ్వు నాకో పనిచేసి పెట్టాలి" అని, రాజు మోసం చేసి పారిపోవటం రెండు రోజుల తర్వాత అతడి శవం తుప్పల్లో దొరకటం, రాజు దగ్గర 'బ్రీఫ్‌కేస్' లేక పోవటం, పరబ్రహ్మం, అశ్వత్థామ, రామకోటిలను అనుమానించటం, పరాత్పరాన్ని పరిశోధనకు నియమించటం.... అంతా వివరంగా చెప్పుకొచ్చాడు శ్రీపతి.

శ్రీపతి చెప్పిన విషయాలన్నీ ధరమ్‌కు తెలిపినవే!

ఇంతలో వారి కారు శ్రీపతి బంగ్లా చేరుకొంది.

కొద్దిసేపటిపాటు నిశ్శబ్దంగా వుండిపోయి, ఆ తర్వాత అడిగాడు ధరమ్. "ఇంతకీ ఆ బ్రీఫ్‌కేస్‌లో వున్నదేమిటి?"

"కోటి రూపాయలు ఖరీదు చేసే వజ్రాలు" మెత్తటి

ఆ మాట ఆ గదిలో బాంబ్ షెల్‌లా ప్రేలింది.

ఉలిక్కిపడ్డాడు ధరమ్. "వజ్రాలా?! నాకా బ్రీఫ్‌కేస్‌లో వజ్రాలు కన్పించలేదే—నోట్లకట్టలు తప్పించి" పొరబాటున నోరు జారేసాడు.

"అయితే....నువ్వే ...?" ఆగ్రహాశ్చర్యాలతో అనబోయిన శ్రీపతి మాట పూర్తికాలేదు.

10

కరెంట్ షాక్ తగిలినట్లు అచేతనంగా నిలబడి పోయాడు నమశ్శివాయ.

శ్రీపతి శవం సీలింగ్ ఫ్యాన్‌కి వ్రేలాడదీయబడివుంది. తలక్రిందులుగా. ఫ్యాన్ గిర్రున తిరుగుతుంది పెద్దగా చప్పుడు చేసుకొంటూ.

శరీరం నిండా రక్తపు మరకలు....

చప్పున స్విచ్ ఆఫ్ చేసాడు నమశ్శివాయ. శ్రీపతి ఆత్మశాంతికి ఒక్క నిమిషం కళ్ళు మూసి, ప్రార్థించాడు.

ఎవరు హత్య చేశారు శ్రీపతిని? పరాత్పరం, హనుమంతుబాబు అరెస్ట్‌కి.... ఈ కేస్‌కి ఏదన్నా సంబంధముందా??

నిస్పందేహంగా శ్రీపతి హత్య, కేస్‌తో ముడిపడివుంది బాధ్యతగల పౌరుడిగా ముందు తను పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చేసి, ఈ విషయం తెలియజెయ్యాలి.

అంతకంటె ముందు తను చెయ్యవలసిన పని మరొకటుంది. మెరుపుకంటె వేగంగా 'ఆ పని' పూర్తి చేశాడు నమశ్శివాయ.

ఆ తర్వాతే ఫోన్ చేశాడు—పోలీస్ స్టేషన్‌కి.

* * *

"శ్రీపతి ఈ నగరంలో పేరుగాంచిన ప్రముఖ స్మగ్లర్.

17న తారీఖున తన అనుచరుడైన రాజు అనే వ్యక్తికి చాలా మొత్తంలో ధనమిచ్చి, వేరే ఊరులో 'ఎక్స్‌చేంజ్' చేసి, తీసుకురమ్మని పంపించాడు.

కాని ఆ రాజు వేరే ఊరులో 'మారకం' జరిగిన తర్వాత శ్రీపతిని మోసగించి, ట్రైన్‌లో పారిపోయాడు.

ఆ ట్రైయిన్‌లో అతడు హత్య చెయ్యబడ్డాడు.

రాజు దగ్గరుండాల్సిన బ్రీఫ్‌కేస్‌ని ఎలాగైనా సంపాదించాలని శ్రీపతి పరాత్పరాన్ని కాంటాక్ట్ చేసాడు.

ఆ తర్వాత అశ్వత్థామని చంపిన నేరానికి అనుమానం మీద పరాత్పరం, హనుమంతు బాబుని అరెస్ట్ చేశాడు ఇన్‌స్పెక్టర్ ఆనంద్.

అశ్వత్థామని చంపిందెవరు? శ్రీపతా?? అతడికి చంప వలసిన అవసరమేమిటి?

బ్రీఫ్‌కేస్ గురించి, చంపినా, పరాత్పరం మీద ఆ హత్యా నేరం తోసివెయ్యడానికి, శ్రీపతికి, పరాత్పరానికి మధ్య పాతకక్షలేమీ లేవు.

సో, శ్రీపతి అశ్వత్థామ హంతకుడు కావటానికి అవకాశాలు తక్కువ. ప్రస్తుతం శ్రీపతి హత్య చెయ్యబడ్డాడు. ఒకవేళ పరబ్రహ్మం, రామకోటి ఈ హత్య చేశారంటావా?" అంతవరకూ జరిగింది చెప్పుకొచ్చాడు నమశ్శివాయ.

"అయితే ఇప్పుడా హంతకుడి టార్గెట్....?"

11

"నువ్వే మిస్టర్ రామకోటీ! అశ్వత్థామ మార్గాన్ని నువ్వు అనుసరించదల్చుకుంటే నాకేం అభ్యంతరం లేదు. నిన్ను చంపేసి, వెళ్ళిపోతాను

ఆపై పరబ్రహ్మం....అతడైనా చెప్తాడని ఆశిస్తున్నా బ్రీఫ్‌కేస్ గురించి" కర్కశత్వం నింపుకొన్న స్వరంతో

అన్నాడు ధరమ్.

శరీరం సన్నగా కంపిస్తుంటే, అతనికేసి భయం భయంగా చూశాడు రామకోటి.

ఆ రాత్రి ట్రెయిన్‌లో ప్రయాణం చేసినందుకు తనని తాను మనసులో తిట్టుకొంటున్నాడు.

ప్రయాణం చెయ్యబట్టే యిన్ని తిప్పలు.... లేకపోతే హాయిగా వుండేవాడు—

"నన్ను నమ్మ! ఆ బ్రీఫ్‌కేస్‌లో రక్తంతో తడిసిన పేకముక్కలు, పగిలిన గ్లాసుముక్కలు తప్ప మరేమీ లేవు" వణుకుతున్న స్వరంతో ప్రార్థిస్తున్నట్లుగా చెప్పాడు రామకోటి.

"ఆ విషయం నాకు తెలుసు! ఎందుకంటే మీ బ్రీఫ్ కేస్‌లో అవన్నీ పెట్టింది నేనే."

సంభ్రమానికి లోనయ్యాడు రామకోటి.

"ఎందుకు పెట్టావు?" చిన్నగా గొణిగాడు.

"సరదాకి!" క్రూరంగా నవ్వాడు ధరమ్ "ఆ రాజు అనే అతడ్ని చంపింది కూడా నేనే బే!! ఆ బ్రీఫ్‌కేస్‌లో వున్న వజ్రాలు తీసి, ఎక్కడో దాచివుంటావు. త్వరగా చెప్పు! నా సహనాన్ని పరీక్షించకు!" అరిచాడు. రామకోటికి ముచ్చెమటలు పోశాయి.

"కదలకు ధరమ్!" వెనక నుండి వినవచ్చిన ఆ స్వరం లోని కాఠిన్యానికి అదిరిపడి, వెనక్కి తిరిగి. నిర్వీర్యుడై పోయాడు ధరమ్

పోలీస్ బలగంతో చుట్టుముట్టి వున్నాడు ఇన్‌స్పెక్టర్ ఆనంద్.

అతని ప్రక్కనే నిలబడివున్నారు డిటెక్టివ్ ప్రహ్లాద్,

నమశ్శివాయ.

పోలీసుల్ని చూడగానే ప్రాణం లేచివచ్చినట్లయ్యింది రామకోటికి.

చేతులెత్తెయ్యక తప్పిందికాదు ధరమ్‌కి.

పోలీస్ జీప్‌లోకి ఎక్కుతున్నప్పుడు మటుకు చిన్నగా గొణుగుకున్నాడు "మళ్ళీ తప్పించుకోవడానికి అవకాశం చిక్కదా?"

12

పదునైన బాకుతో బ్రీఫ్‌కేస్ అడుగుభాగాన నున్న కవర్ తొలగించాడు ప్రహ్లాద్.

ప్రకాశవంతంగా మెరుస్తున్న వజ్రాలు అందరి కళ్ళకు మిరుమిట్లు గొలిపాయి.

"థాంక్ యూ వెరీమచ్ సార్! డిటెక్టివ్స్ అన్నాక ఆ మాత్రం ఒకరికొకరు సహాయం చేసుకొంటూ, వుండాలి" ఉత్సాహంగా చెప్పుకుపోతున్నాడు పరాత్పరం.

"ఇంతకీ, మేం హత్యచేసినట్లు సాక్ష్యాధారాలు సృష్టించ వలసిన అవసరం హంతకుడి కెందుకు కలిగింది?" తత్వ శాస్త్రంలో మూలప్రశ్న వేశాడు హనుమంతుబాబు.

"ఆ 'ధరమ్' అనే హంతకుడ్ని పోయినసారి పట్టిచ్చింది మీరే కదా! అందుకు ప్రతీకారం తీర్చుకోవడానికి.... జైలంటే ఎలా వుంటుందో మీకు తెలియజెయ్యడానికి ధరమ్ అలా చేసాడు" చెప్పాడు ప్రహ్లాద్.

"అయ్యబాబోయ్! ఈ డిటెక్టివ్ ప్రొఫెషన్ మహా డేంజరస్!! బ్రతుకుంటే బఠాసీలు అమ్ముకొనైనా బ్రతకొచ్చు. ఇక ఈ వృత్తికి మంగళహారతి పాడేద్దాం బాస్" అన్నాడు హనుమంతుబాబు. నవ్వాడు నమశ్శివాయ. □

మంటలు!... మంటలు!

బొమ్మిడి అచ్చారావు

కుర్చీలో ముందుకు వంగి, "చెప్పండి" అన్నాడు డిటెక్టివ్ కిరణ్.

అతని ముందున్న కుర్చీలో టేబిల్‌కి అవతలపక్క ఓ నడి వయసు వ్యక్తి కూర్చునివున్నాడు. అతనికి దాదాపు నలభై ఏళ్ళుంటాయి. తెల్లటి పైజామా, లాల్చీ ధరించి

వున్నాడు. కుడిచేతి వేళ్ళకు రెండు వుంగరాలు ధగధగ మెరుస్తున్నాయి—ఎడమ చేతికి బంగారు ఛెయిన్‌తో వాచీ వుంది. మనిషి చూడగానే ఖరీదైన వాడిలా కనిపిస్తున్నాడు.

"నా పేరు మాధవవర్మ. కమిషన్ ఏజెంట్‌గా పని చేస్తున్నాను. నా భార్య యీ మధ్య విపరీతంగా ప్రవర్తిస్తోంది. నిద్రలో వున్నట్టుండి లేచి 'మంటలు, మంటలు' అంటూ కేకలు వేస్తోంది. జుట్టు పీక్కుంటోంది. నేలమీద పడి దొర్లుతూ అరుస్తున్నది. హిస్టీరియా ఏమోనని డాక్టర్‌కి చూపించాను. ఆమె మందులు వాడింది. కాని, ఏమాత్రం గుణం కనిపించలేదు" ఆగాడు. ముఖం కర్చీఫ్‌తో తుడుచుకున్నాడు. అతని చేతులు వణుకుతున్నాయి. మనిషి నెర్వస్‌గా వున్నాడు.

కిరణ్ తలూపి, "సైకియాట్రిస్ట్‌కి చూపించాల్సింది" అన్నాడు.

"అదీ జరిగింది సార్! మాకు పెళ్ళయి పదిహేడు సంవత్సరాలయింది. కాని పిల్లలులేరు. బహుశా అసంతృప్తి వలన కలిగిన ఆవేదనతో ఆమె అలా ప్రవర్తిస్తున్నారేమోనని అనుమానం వెలిబుచ్చాడు సైకియాట్రిస్టు. ఆమెని రకరకాలుగా ప్రశ్నించి ఓ వారం రోజులు అబ్జర్వేషన్‌లో పెట్టారు. కాని, ఫలితం కనిపించలేదు."

"ఆ వారం రోజులు కూడా ఆమె 'మంటలు మంటలు' అంటూ గొడవ చేశారా?"

"ప్రతిరోజూ కాదనుకోండి. కాని, మొత్తంమీద ఆ వారం రోజుల్లోనూ నాలుగుసార్లు ఆమె ఆ విధంగానే ప్రవర్తించింది. సైకియాట్రిస్టు ఓ నెలరోజుల తర్వాత కనిపించమని చెప్పారు."

"కనిపించారా?"

"ఇంకా నెల పూర్తి కాలేదండి."

కిరణ్ తలూపి, "యీ విషయంలో నేను చెయ్యగలిగిందేముంది?" అన్నాడు.

"ఇది డాక్టర్ల వల్ల పరిష్కరింపబడే సమస్య కాదని నా అనుమానం సార్. ఆమె మనసులో ఏదో ఆలోచన వున్నది. అదే ఆమె మానసిక అశాంతికి కారణమవుతున్నది. మీరైతే మీ బుద్ధి కౌశల్యంతో సరిగ్గా గ్రహించగలుగుతారని నా దృఢవిశ్వాసం! ఆమెకు స్వస్థత కలగచేయమని కోరుతున్నాను. అందుకు ఎంత ఫీజయినా భరిస్తాను."

కిరణ్ రెండు క్షణాలు ఆలోచించి, "ఈ మధ్య కాలంలో అంటే ఆమె 'మంటలు....మంటలు' అంటూ కలవరించక ముందు—ఏదైనా అగ్నిప్రమాదం మీ ఇంట్లోగాని, మీ యింటి పరిసరాల్లోగాని సంభవించిందా? గుర్తు చేసుకుని చెప్పండి!" అన్నాడు.

మాధవవర్మ కొద్ది క్షణాలు ఏదో ఆలోచించి, "లేదు సార్! అలాంటిదేమీ జరగలేదు" అన్నాడు.

"పోనీ, ఆమె చిన్నతనంలోగాని ఏదయినా అలాంటి సంఘటన జరిగివుండి, ఆ సంఘటన తాలూకు ప్రభావం ఆమె అంతరాంతరాల్లో నిక్షిప్తమై, నిద్రలో కలరూపంలో ఆమెను భయపెడుతూ వుండటానికి అవకాశముంది."

"ఆ విషయాలు తెలుసుకునే అవకాశం లేదుసార్! ఆమెకు నా అంటూ మిగిలిన తల్లి ఒక్కతీ ఈ మధ్యనే మరణించింది. ఆమె బాల్యం గురించి చెప్పగలిగిన వాళ్ళెవరూ యీ భూమ్మీద లేరు!"

కిరణ్ రెండు నిమిషాలు మౌనం వహించాడు.

మాధవవర్మ వందరూపాయల నోట్ల కట్టతీసి టేబిల్

మీదపెట్టి. "నా భార్యను యీ నరకయాతన నుంచి విముక్తి చేయగల సమర్థులు మీరొక్కరేనని నా నమ్మకం... ఇది అడ్వాన్సుగా వుంచండి" అన్నాడు.

కిరణ్ చిన్నగా నవ్వి, "నేను కేసు టేకప్ చేసేదీ లేనిదీ ఆమెతో ఒకసారి మాట్లాడాక నిర్ణయిస్తాను. అంత దాకా యీ డబ్బు మీ దగ్గరే వుంచండి" అన్నాడు.

మాధవవర్మ ఆశ్చర్యంతో నొసలు చిట్లించి, తర్వాత నవ్వేస్తూ "అలాగే సార్! మీరు నాతో మా యింటికి రావటాని కంగీకరించటమే శుభసూచకం!" అన్నాడు.

సరిగ్గా అప్పుడే హాల్లోవున్న మ్యూజికల్ క్లాక్ నుంచి కోకిల బయటకొచ్చి పదిసార్లు కుహూ కుహూ అంటూ కూసింది.

"పదయింది. పదండి, మీ యింటికి వెళ్దాం!" అన్నాడు కిరణ్ లేచి.

"నా కార్లో వెళ్దాం. రండి!" అన్నాడు మాధవవర్మ.

"ఫరవాలేదు, నా కార్లో వస్తాను. మీరు ముందు దారి తీయండి. మీ అడ్రసు చెప్పారుగా, లొకేషన్ తెలుసు!" అన్నాడు కిరణ్.

ముందు మాధవవర్మ చెవర్లెట్, దాని వెనుక కిరణ్ టయోటా నగర వీధుల్లో దూసుకుపోయాయి.

2

ఇంటిముందు జనం గుమిగూడి వుండటం చూసి అవాక్కయిపోయాడు మాధవవర్మ. సర్రున దూసుకుపోయి యింటి ముందు సడన్ బ్రేక్ వేసి హడావిడిగా కారు దిగాడు. అతని వెనుకే కిరణ్ తన కారు ఆపి దిగాడు.

వాకిట్లోనే నౌకర్లు ఎదురయ్యారు. మాధవవర్మను చూస్తూనే గొల్లున ఏడుస్తూ, "బాబుగారూ! ఘోరం జరిగి

పోయిందండి. అమ్మగారు మంటల్లో కాలిపోయారు బాబూ:" అన్నారు.

మాధవవర్మ పెద్దగా అరిచి లోపలకు పరుగెత్తాడు. అతని వెనుకనే కిరణ్ వెళ్ళాడు.

వంటగది వద్ద జనం గుమిగూడి వున్నారు. మాధవ వర్మని కిరణ్‌ని చూసి దారి యిచ్చారు.

గది మధ్యలో ఓ స్త్రీ నల్లగా మాడిపోయి. రూపురేఖలు తెలియనంతగా కాలిపోయివుంది. కవురు కంపు గదిని ఆవ రించుకుని వుంది.

ఆమె మీదపడి "జానకీ!" అంటూ భోరున ఏడ్చాడు మాధవవర్మ.

చూస్తున్న అందరికీ ఆ దృశ్యం హృదయవిదారకంగా కనిపిస్తోంది.

కిరణ్ నౌకర్ల వంక తిరిగి, "పోలీసులకు రిపోర్టు చేశారా?" అనడిగాడు.

"లేదు బాబుగారూ! ఇప్పుడే పదిహేను నిమిషాలయిం దండయ్యా యీ ఘోరం జరిగి! మాకు కంగారులో ఏం చెయ్యాలో తోచలేదండి! కేకలు పెడుతూ బయటికి పరుగెత్తాం. చుట్టుపక్కలున్నోళ్ళు లోపలి కొచ్చేశారు. ఇంతలో మీరొచ్చినారు" అన్నారు వాళ్ళు.

కిరణ్ హాల్లోకి వచ్చాడు. గది మధ్యగావున్న టీపాయ్ మీద ఫోన్ వుంది.

రింగ్‌చేసి "హల్లో. ఇన్‌స్పెక్టర్! మీ బలగంతో వెంటనే బయల్దేరి రా! లలిత్‌నగర్ కాలనీ అరవైతొమ్మిదో నంబర్ ఫ్లాటు!" అన్నాడు కిరణ్.

ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కిరణ్ గొంతు గుర్తుపట్టి "హల్లో బ్రదర్. గుడ్ మార్నింగ్! ఏమిటి గిరాకీ? పొద్దున్నే

హత్యా కేసా?" అన్నాడు.

"బర్నింగ్ కేస్! స్పాట్ డెత్! వెంటనే రా! వివరాలు యిక్కడ మాట్లాడుకోవచ్చు" ఫోన్ క్రెడిల్ చేశాడు కిరణ్.

కిరణ్ పనివాళ్ళవంక చూసి. "ప్రమాదం యెలా జరిగింది?" అనడిగాడు.

పనివాళ్ళలో వయసు మళ్ళిన వ్యక్తి ముందుకొచ్చాడు. "నేను వంటవాడిని సార్! ఈ యింట్లో పదేళ్ళుగా పని చేస్తున్నాను. అమ్మగారు సాధారణంగా వంటగదిలోకి రారు. అన్నీ నేనే స్వయంగా ఆమెగారి గదిలోకి తీసుకువెళ్ళి అందిస్తాను. భోజనం సమయంలో మాత్రమే అమ్మగారు మేడ దిగి కిందికొచ్చి డైనింగ్ హాల్లో భోంచేసి మళ్ళీ పైకి వెళ్ళిపోతారు. ఈ రోజు యెందుకో అమ్మగారు సరాసరి కిచెన్‌లో కొచ్చి 'నాకు నిమ్మకాయ పులిహోర కావాలి రంగయ్యా' అని చెప్పారండి. అమ్మగారు ఆజ్ఞాపించటమే గాని. ఎప్పుడూ అడగటం నేను చూళ్ళేదండి."

వెంటనే కూరగాయల బుట్ట వెతికాను. రెండే రెండు నిమ్మకాయ లున్నాయి. నౌకరుచేత నిమ్మకాయలు తెప్పిద్దామని హాల్లోకి వచ్చానండి. ఇంతలోనే వంటగదిలోంచి అమ్మగారు ఆరవటం వినిపించిందండి, "మంటలు! ... మంటలు!" అంటూ అరుస్తున్నారండి.

నేను, నౌకర్లు పరుగెత్తు కొచ్చి చూశామండి. అప్పటికే అమ్మగారు నిలువునా తగలబడిపోతున్నారండి. మాకు కాళ్ళు చేతులు ఆడలేదండి. దుప్పట్లు, గోనెసంచీలు చుట్టి మంటల్ని ఆర్పగలిగాంగాని. అమ్మగార్ని దక్కించుకోలేక పోయామండి....!" రంగయ్య అనబడే ఆ వ్యక్తి పైపంచె నోటి కడ్డం పెట్టుకుని కుమిలి కుమిలి ఏడ్చాడు.

"అయితే ప్రమాదం ఎలా సంభవించి వుండొచ్చునను కొంటున్నావు?" అన్నాడు.

"గ్యాసుస్టవ్వు వెలుగుతూనే వుంది గదండయ్యా. అ టయానికి కుక్కర్‌లో అన్నం పప్పు పెట్టానండి. అమ్మ గారి కొంగు అనుకోకుండా బర్నర్లో పడినట్టున్నది బాబూ! ఇంకే వుందండీ...." అన్నాడు రంగయ్య.

"గ్యాస్‌స్టవ్ కాకుండా కిరోసిన్ స్టవ్స్ ఏదైనా వాడ్తు న్నారా యీ గదిలో?" అడిగాడు కిరణ్.

"లేదు బాబూ! సిలిండర్లు రెండిత్తున్నారు గదండీ. కిరసనాయిల్తో పనే లేదండి" అన్నాడు రంగయ్య.

ఇంతలో బూట్లు టకటక లాడించుకుంటూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్. సార్జెంట్స్ రాజు, శివం, తక్కిన టెక్నిషియన్స్, డాక్టర్ లోనికొచ్చారు.

కిరణ్ బయట నించున్న జనాన్ని చూసి, "మాధవవర్మ గారి భార్య మంటల్లో తగలబడుతుండగా ఎవరైనా చూశారా?" అనడిగాడు.

ఒక బట్టతలాయన ముందుకొచ్చి, "మేము ఈ పక్క ఫ్లాట్‌లోనే వుంటున్నాం సార్! నా పేరు భార్గవ....వంట వాడు, నౌకర్లు పెట్టే కేకలు విని నేను పరుగెత్తుకొచ్చాను. నేను లోనికొచ్చేసరికే ఆమె కాలిపోయింది. వీళ్ళు గుడ్డలు చుట్టబెడ్తున్నారు మంటల నార్పటానికి!" అన్నాడు.

"అప్పుడు టైం ఎంతయింది?"

"పదిగంటలకు అయిదు నిమిషాలు బాకీ వుందిసార్! నేను కెనరాబ్యాంకులో పనిచేస్తుంటాను. అప్పటికే ఆలస్య మయిపోందని స్కూటర్ బయటికి తీస్తున్నాను. ఇంతలో కేకలు వినపడి, అలాగే వచ్చేశాను" అన్నాడు భార్గవ.

కిరణ్ ఆయనను బయటకు తీసుకొని వెళ్ళాడు.

"మాధవవర్మ ఎలాంటివాడు?" అడిగాడు కిరణ్ అతడిని.

"మనిషి కొన్ని వ్యసనాలకి అలవాటు పడినట్టుంది సార్! అంతకుమించి వ్యక్తిగతంగా అతను చెడ్డవాడు కాదు."

"అంటే నీ ఉద్దేశ్యం - అతనికి బయటి స్త్రీలతో సంబంధాలున్నాయా? తరచు భార్యాభర్తలమధ్య ఏవైనా పోట్లాటలు వస్తుంటాయా?"

"అంటే, జానకిగారు ఆత్మహత్య చేసుకుందని మీ అభిప్రాయమా?"

"ఏ విషయం ఇప్పుడే చెప్పలేను. "ప్లీజ్, నా ప్రశ్నలకు సమాధానం చెప్పండి!"

"ఓ రెండు నెలలుగా ఓ అమ్మాయి తరచు యీ ఇంటికొస్తుండటం మా ఆడవాళ్ళు గుర్తించి చెప్పారు. ఆమె సాయంత్రం వచ్చి, ఉదయం వరకు ఇక్కడే వుంటోందని తెలిసింది."

"జానకిగారి తల్లి యీ మధ్యనే పోయిందని వర్మ చెప్పారు. ఆమె చనిపోయే వరకు ఎక్కడ వుండేవారు? మీకేమైనా తెలుసా?"

"అవునండీ, వర్మగారి అత్తగారు—అదే జానకిగారి తల్లిగారు—యీ మధ్యనే చనిపోయారు. సరిగ్గా రెండు నెలల క్రితమే. ఇక్కడే వుండేవారు ఆమె."

"అంటే అత్తగారు చనిపోయింతర్వాతనే వర్మగారి కోసం ఆ అమ్మాయి రావటం మొదలయిందన్నమాట!"

"అవునండీ. మీ వూహ కరక్టే! జానకి తల్లిగారు బతికుండగా ఆ అమ్మాయి యీ యింటికి రాలేదు."

"ఇంకో విషయం! జానకి తల్లిగారు యీ ఇంట్లోనే

వుండేవారన్నారు కదా! ఆమెకి వెనక, ముందు ఎవరూ లేరా? ఆమెకు ఆస్తిపాస్తులేం లేవా?"

"భలేవారండీ! ఆమె ఆస్తేకదండీ యిదంతా! అసలు మాధవవర్మకి ఏమీ వుండేది కాదటండి! హైదరాబాద్ సమీపంలోని ఏదో పల్లెటూరు నుంచి వచ్చారండి జానకి తల్లిగారు! అక్కడి ఆస్తులు అమ్మేసుకుని హైదరాబాద్ వచ్చేశారండి! జానకి తండ్రిగారు పోయాక, వర్మగారే ఆ ఆస్తిపాస్తులన్నీ కేష్‌చేసి తెచ్చేసి ఇక్కడ ప్లాట్ తీసుకుని, కమిషన్ ఏజెన్సీ పెట్టారండి. వర్మగారికి బావమరుదులు గట్రా ఎవరూ లేరటండి. జానకి ఒక్కరే సంతానమట ఆ తల్లిదండ్రులకి!"

కిరణ్ సాలోచనగా తలూపాడు. "చాలా చక్కటి వివరాలు తెలిపారు. మీకు చాలా థాంక్సు!" అన్నాడు.

భార్గవ ముఖం చాటంతయింది. "అయ్యో ఎంతమాట సార్! మీలాంటి ప్రఖ్యాత డిటెక్టివ్‌కి నా యిన్ఫర్మేషన్ ఏ మాత్రం ఉపయోగపడ్డా అది నాకు చాలా ఆనందం కలగజేసే విషయం" అన్నాడు.

3

కిరణ్ లోనికొచ్చేసరికి డాక్టరు, ఫోటోగ్రాఫరు, వేలిముద్రల నిపుణుడు తమ పనులు పూర్తి చేసుకున్నారు.

కిరణ్ డాక్టర్ని పక్కకు పిలిచి. "ప్రాణం ఎన్ని గంటలలో పోయివుండొచ్చు నంటారు?" అన్నాడు.

"తొమ్మిదిన్నర పదిగంటల మధ్య కావచ్చునని వూహిస్తున్నాను" అన్నాడాయన.

"డాక్టర్! కేవలం బర్నింగ్ యింజురీయస్ వల్లనే ఆమె చనిపోయిందని అభిప్రాయపడుతున్నారా?"

"ఆ విషయం పోస్ట్‌మార్టంలోగాని చెప్పలేను. కాని

ఆమె శరీరం కాలటం వల్లనే ప్రాణంపోయి వుండొచ్చు ననిపిస్తోంది. కాని ప్రమాదవశాత్తూ సంభవించిన కేస్‌లా అనిపించటంలేదు."

"ఎందుకలా అనుకొంటున్నారు?"

"కొంగు అంటుకుని ఆ మంటలు శరీరమంతా వ్యాపించి వుంటే, ముందు మంటలు—ట్రంక్ భాగానికి, అంటే పొట్ట, వీపు, చేతులు యీ భాగలకి వ్యాపించి ఆ తర్వాత ముఖానికి కాళ్ళ భాగానికి వ్యాపిస్తాయి. కాని యీ కేసులో అధికశాతం మంటలు అప్పర్‌లింబ్స్‌కి, అంటే జుట్టు, ముఖం, మెడ ప్రాంతాలకే వ్యాపించి పొట్టదగ్గర కొచ్చేసరికి బొబ్బలు తక్కువగా వున్నాయి. చిత్రం ఏమిటంటే మంటలు పొట్టదిగువ భాగానికి వ్యాపించనేలేదు."

కిరణ్ మస్తిష్కంలో మెరుపులు మెరిశాయి.

శ్రీనివాస్, కిరణ్‌ని సమీపించి "శవాన్ని మార్చ్యురీకి తరలించనా?" అనడిగాడు.

"నీ ఏర్పాట్లు కానియ్!" అంటూ గ్యాస్‌స్టవ్ దగ్గరకు నడిచాడు కిరణ్. గ్యాస్‌ని సిలిండర్ నించి స్టవ్‌కి తీసుకుని పోయే రబ్బరు ట్యూబ్‌ని పరీక్షగా చూశాడు. ఎక్కడా కాలిన గుర్తులు లేవు.

కిరణ్ సార్జెంటు శివాన్ని పిలిచి ఏదో చెప్పాడు. అతను తలూపి వెళ్ళిపోయాడు. సార్జెంటు రాజుని పిలిచి మరేదో పని పురమాయించాడు. అతను కూడా బయటికి వెళ్ళాడు.

కిరణ్ స్టవ్‌కి ఓ పక్కగా కట్టివున్న సిమెంట్ బెంచీ కిందనుంచి గ్యాలను డబ్బా బయటకు తీశాడు. మూత తెరిచాడు పెట్రోలు వాసన! తలపంకించాడు.

మాధవవర్మ కళ్ళు తుడుచుకుని కిరణ్‌ని సమీపించాడు,

అతని కళ్ళు చింత నిప్పుల్లా వున్నాయి. భార్యపోయిన దుఃఖం అతన్ని బాగా కుంగతీసిందని చూసిన వాళ్ళెవరయినా తేలిగ్గా చెప్పగలరు.

"సార్, మీకు చాలా శ్రమిచ్చాను. ఏ మంటలనయితే నిరంతరం కలవరించిందో వాటికే నా భార్య ఆహూతయి పోయింది. ఆమెను రక్షించుకోవాలని, ఆమె ఆవేదనను తొలగించి ఆనందపరచాలని మీ సహాయం కోరాను. కాని దురదృష్టవంతుడ్ని మీ సహాయం పొందనవసరం లేకుండానే నా భార్య వెళ్ళిపోయింది." అంటూ దుఃఖం దిగమింగుకున్నాడు వర్మ.

కిరణ్, వర్మ భుజం అనునయంగా తట్టి "దట్సాల్ రైట్! ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని మనం అనుకున్నామా?....మీ కభ్యంతరం లేకపోతే ఒక్కసారి మీ భార్యగారి గది చూడొచ్చునా?" అన్నాడు.

"ఇక మీ ఇన్వెస్టిగేషన్‌తో పనిలేదు మిస్టర్ కిరణ్! ఇంత క్రితమయితే నేనే మీకు అన్ని విషయాలు వివరంగా చెప్పి యిల్లంతా తిప్పి చూపించేవాడ్ని. ఇప్పుడా అవసరం లేదనుకుంటాను" అన్నాడు.

"నిజమేననుకోండి! కాని, మీ భార్యగారి ఆత్మశాంతి కోసమని చిన్న పరిశోధన! ఆమె ఎందుకలా ఉన్మత్తంగా ప్రవర్తించేవారో తెల్సుకుంటే కనీసం మీకయినా తృప్తిగా వుంటుందికదా!"

వర్మ అయిష్టంగానే ముందుకి కదిలాడు. కిరణ్ శ్రీనివాస్‌కి సైగచేశాడు. శ్రీనివాస్ అనుసరించాడు. వర్మ మెట్లెక్కి పైకి దారితీశాడు. పైన రెండే గదులున్నాయి.

ఒకటి బెడ్‌రూం. రెండోది డ్రాయింగ్‌రూం!

వర్మ ఆ రెండు గదులు చూపించి, "నా భార్యకంటూ ప్రత్యేకంగా గదులేం లేవు! ఇది మా బెడ్ రూం. ఇది డ్రాయింగ్ రూం!" అన్నాడు.

"కింద నాలుగు గదులున్నాయి. ఒకటి కిచెన్, తక్కిన మూడు గదులు ఎవరు వాడుతున్నారు?" అన్నాడు కిరణ్, వర్మవంక పరీక్షగా చూస్తూ.

"ఒకటి విజిటర్స్‌కి, ఒకటి నా ఆఫీసుకి కేటాయించాను. మూడోది పగలు బెడ్ రూంగా ఉపయోగిస్తుంటాను" అన్నాడు వర్మ.

కిరణ్ కి బెడ్ రూంలోగాని, డ్రాయింగ్ రూంలోగాని చూడవలసిన అంశాలేమీ కనపడలేదు.

కిరణ్ మెట్లుదిగి కిందికొచ్చి, సరాసరి కిందనున్న గదుల్లోకి దారితీశాడు. రెండో గదిలోకి చొరవగా వెళ్ళబోతుంటే "అటు ఎక్కడికి?" అన్నాడు వర్మ.

"మీ భార్యగారి గది చూద్దామని!" అన్నాడు కిరణ్.

"మీకు మతిపోయినట్టుంది. నా భార్యకంటూ ప్రత్యేకం గదుల్లేవు అవి మీరు చూడాల్సిన పనిలేదు" అన్నాడు వర్మ కాస్త కోపంగా,

శ్రీనివాస్ కల్పించుకుని "మిస్టర్ మాధవవర్మా! అనుమానం మీద సోదాచేసే అధికారం మాకుంది" అన్నాడు.

ఈ లోపల కిరణ్ తలుపులు తోసుకుని ఆ గదిలోకి వెళ్ళాడు. అది ఆడవాళ్ళ గది అని చూడగానే తెలిసిపోతోంది. ఓ పక్కగా ఉడెన్ స్టాండ్ మీద విడిచిన చీరలున్నాయి.

ఒకే ఒక మంచం, ఓ కుర్చీ వున్నాయి. గోడకు కుంటి వాళ్ళుపయోగించే ఊత కర్రలు చేరేసి వున్నాయి. చంకలకింద పెట్టుకునే కర్రలు—అవి రెండూ.

"ఇన్‌స్పెక్టర్! వెంటనే మాధవవర్మను కస్టడీలోకి తీసుకోండి! అలాగే వంటవాడు రంగయ్యని యిద్దరు నౌఖర్లని అరెస్టు చెయ్యండి జానకిని హత్య చేసింది వాళ్ళు ముగ్గురు! చేయించింది మాధవవర్మ!" అన్నాడు కిరణ్ గంభీరంగా.

"ఏమిటి, మీరనేది మీకు పిచ్చి పట్టిందా?" అని అరిచాడు మాధవవర్మ.

అప్పుడే లోనికొచ్చిన సార్జెంట్సు శివం, రాజు వంటవాడు రంగయ్యని పెడరెక్కలు విరిచి కట్టి అక్కడికి తెచ్చి పడేశారు. "వీడు దొడ్డి తోవన పారిపోతున్నాడు సార్!" అన్నాడు.

శ్రీనివాస్ బయటకొచ్చి కాన్‌స్టేబుల్స్‌ని పిలిచి నౌఖర్లని పట్టుకొమ్మన్నాడు. కాని వాళ్ళు అప్పటికే పారిపోయారు.

"మాధవవర్మా! నువ్వు చాలా తెలివైనవాడివి. చాలా తెలివిగా నీ భార్యని యిక్కడ హత్య చేయించటానికి అన్ని ఏర్పాట్లు చేయించి, నా దగ్గరకు సహాయం కోరినట్టు వచ్చావు. అలా అయితే ఎవరూ అనుమానించరని నీ దృఢ విశ్వాసం! హత్య జరిగిన సమయానికి నువ్వు నా ముందే వున్నట్టు బ్రహ్మాండమైన ఎలిబీ కూడా సంపాదించుకున్నావు.

కాని నీ అనుచరులు చేసిన పొరపాట్లు నీ పథకాన్ని బట్టబయలు చేశాయి.

పెట్రోలుపోసి నీ భార్యను తగలబెట్టి, పెట్రోలు డబ్బాను పొరపాటున వంటగదిలోనే సిమెంటు బెంచీకింద వదిలేశారు. నేను గదిలోకి రాగానే నాకు పెట్రోలు వాసన వేసింది. నా కళ్ళనుంచి ఆ డబ్బా తప్పించుకుపోలేదు.

అయినా అనుమాన నివృత్తికోసం అది కిరోసిన్ డబ్బా ఏమోనని కిరోసిన్ స్టవ్ వాడుతున్నారా అని రంగయ్యని అడిగాను.

జానకిగారికి చిన్నతనంలో పోలియో వచ్చి కుడికాలు వచ్చుపడిందని శ్రీమతి భార్గవ చెప్పారు. అంటే ఆమె నడవటానికి చేతి కర్రలు—అదే, మనం జానకిగారి గదిలో చూపినవి—వాడేవారని ఆమె చెప్పారు. వంట గదిలోకి ఆమె స్వయంగా వచ్చి పులిహోర చేయమని రంగయ్యని కోరినట్టు—రంగయ్య చెప్పాడు.

కాని వంటగదిలో ఆమె ఊత కర్రలు లేవు! వంట గదిలోకి వచ్చినపుడే ప్రమాదం జరిగిందని రంగయ్య చెప్పాడు. ఆ కర్రల సాయం లేకుండా ఆమె ఒక్క అడుగు కూడా వెయ్యలేదని చుట్టుపక్కల వాళ్ళు చెప్పారు.

అలాగే స్టవ్‌కి కనెక్ట్ చెయ్యబడ్డ రబ్బరు ట్యూబు కనీసం కొంచెం కూడా కాలకపోవటం నా అనుమానాన్ని బలపరిచింది. ఆ తర్వాత డాక్టర్ చెప్పిన విషయం దాన్ని రూఢి పర్చింది. ప్రమాదవశాత్తు కొంగు అంటుకొని మరణించలేదని, యిది కావాలని చేసిన హత్య అనీ గ్రహించాను.

ఇక హత్య చెయ్యాల్సిన లేదా చేయించాల్సిన అవసరం ఒక్క మాధవవర్మకే వుంది! ఎందుకంటే రెండు నెలల క్రితంవరకు అతని అత్తగారి పేరనున్న ఆస్తిపాస్తులు ఆమె చనిపోతూ కూతురి పేర పెట్టి పోయింది.

అంతక్రితమే యీ మాధవవర్మకీ సునీత అనే అమ్మాయితో సంబంధాలు ఏర్పడ్డాయి. ఆమెను చేసుకోవటానికి జానకి ప్రతిబంధకంగా నిలిచింది! ఆమె పోతే అటు ఆస్తీ,

యిటు సునీత తన స్వంతమవుతాయని ప్లాన్ చేశాడు మాధవవర్మ, అయితే పూర్తిగా పనివాళ్ళమీద ఆధారపడి యీ పని చేయటం వల్ల అంతా రసాభాసయిపోయింది.

సార్జంటు శివం సునీత విషయం కనుక్కొచ్చాడు. రాజు జానకిని పరీక్షించారని చెప్పిన డాక్టర్లను కలిసి వచ్చాడు. కాని వాళ్ళు జానకిని పరీక్షించలేదని చెప్పారు. వర్మ చెప్పిన జానకి కలవరింతలు 'మంటలు.... మంటలు' ఒక కట్టుకథ. అటువంటి అరుపులు ఈ చుట్టుప్రక్కల వున్న వాళ్ళు ఎప్పుడూ వినలేదు. ఏం, మిస్టర్ వర్మా! ఇప్పటికీ యింకా బుకాయిస్తావా?" అన్నాడు కిరణ్.

మాధవవర్మ తల వాల్చేశాడు. □

చావు ముహూర్తం!



సీ రి య ల్

వసుంధర

(గతసంచిక తరువాయి)

అందరూ నవ్వారు.

"అదీ బాయ్ సంగతి. అందువల్ల డెకాయిట్ లీడర్ తను యెంత సంపాదించానని చూసుకోడు. ఎలాగో ఒకలా దోపిడీలు జరిగేటట్లు ప్లాన్ చేయడం, జీవితం అలాగే గడ

పడం చేస్తాడు. తన వారసుడు యెవరో గూడా నిర్ణ యిస్తాడు. మంగల్‌సింగ్‌కి రాహుల్ మొదట తన వార సుడు అనిపించి అలా భ్రమింప చేశాడు. విక్రమ్ రాకతో మనసు మార్చుకున్నాడు ”

“వీళ్ళ ఆట కట్టేది ఎన్నడో?”

“ఏమో? ఎవరికీ ఆ సంగతి తెలీదు.”

“పోలీసులు లాలూచీ పడుతుంటే యెలా ఆట కడు తుంది?”

“అదీ ఒక కారణం కావచ్చు. ఇంగ్లీషు వాళ్ళు పరిపా లించే కాలంలో పెద్ద పెద్ద ముఠాలను లొంగదీశారని చెప్పు కుంటారు. థగ్గులు, బావర్లనీ ముఠాలు ప్రజల్ని భయ భ్రాంతుల్ని చేసేవి. చాలా కాలం క్రిందటే వాళ్ళని అణి చారు. తర్వాత చిన్న చిన్న ముఠాలు ఏర్పడి దోపిడీలు చేస్తూనే వున్నాయి ”

“ఈ డెకాయిట్స్‌తో మంత్రులకు, ఎమ్మెల్లేలకు గూడా సంబంధాలున్నాయని ఆరోపణలు పత్రికలలో చదివాను దాదా?”

“ఈ చల్లటివేళ వాళ్ళ సంగతి ఎందుకులే భాయ్” అని నవ్వాడు జ్వాలా.

“అవును దాదా! వాళ్ళను తలుచుకుంటే పాపం గూడా, ఈ మైదానంలో మనం గుర్రపు స్వారీ ప్రాక్టీసు చేస్తే బాగుంటుంది” అన్నాడు మేఘనాథ్.

“అవును భాయ్. నీకు మంచి ఐడియా వచ్చింది. ఇక్కడే రెండు, మూడు, రోజులు వుండి హార్స్ రైడింగ్ ప్రాక్టీసు చెయ్యండి” అన్నాడు.

అందరూ సంతోషంగా ఒప్పుకున్నారు.

జ్వాలా వాళ్ళకి రైడింగ్‌లో సూచనలిస్తూ, గుర్రాలను

యెలా అదుపుకో వుంచుకోవాలో నేర్పసాగాడు.

29

అంతా గుర్రపు స్వారీని మైదానంలోనే ప్రాక్టీస్ చేస్తుంటే మేఘనాథ్ మాత్రం కొంచెం ముందుకు పోయాడు. గుర్రాన్ని కొండ ఎక్కించడం, దించడం, దట్టమైన అడవిలో నడపడం చేయసాగాడు. పోలీసులు వదిలి వెళ్ళిన మెషిన్ గన్ వెంట వుంచుకున్నాడు ఎందుకైనా మంచిదని. గన్ దగ్గరుంటే కొండంత ధైర్యంగా వుంది

మజిలీ చేసిన ప్రదేశానికి నాలుగు మైళ్ళదూరం వేగంగా పరిగెత్తింది గుర్రం. కాలిబాట వెంట అలవాటున్న దానిలా పోతోంది ముందుకి.

కొంతదూరం పోయాక గుర్రం ఆగిపోయింది. అదిలించినా కదల్లేదు. అతనికి ఆశ్చర్యం వేసింది. గుర్రం ఆగిపోవడానికి ఏదో కారణం వుందనిపించింది.

అతను గుర్రం దిగాడు.

చుట్టూ పరీక్షగా చూశాడు. పెద్ద పెద్ద చెట్లు తప్ప ఏమీ విశేషం కనపడలేదు. మెషిన్‌గన్ పట్టుకుని ఎలర్టుగా వున్నాడు ఏదైనా క్రూరమృగం ఆ చెట్లలో ఎక్కడో వుండి వుంటుంది. గుర్రం దాన్ని పసిగట్టి ఆగిపోయింది దీని తెలివి అమోఘం అనుకున్నాడు.

గుర్రం నెమ్మదిగా కదిలింది దాని వెనకనే అడుగులు వేశాడు. కొంతదూరం పోయాక మూలుగు వినిపించింది. అతను ఆగి చెవులు రిక్కించాడు మూలుగు స్పష్టంగా వినిపిస్తోంది. ఎవరో మనిషే. సందేహం లేదు.

గుర్రం ఆగింది.

నేల బారుగా వున్న బావి. అది బావి అవునో కాదోగాని

లోపల నీళ్ళున్నాయి. ఆ అడవిలో బావి ఎవరు త్రవ్వారో అర్థంకాలేదు. ఎప్పటిదో అది? ఎన్ని వందల ఏళ్ళదో? లోపల చిక్కగా చెట్లు మొలిచివున్నాయి. సడెన్‌గా గుర్రం సకిలించింది. తల విదిలించింది.

బావిలోనుంచి "బచావ్....బచావ్ ..." అని పెద్దగా మాటలు వినిపించాయి.

లోపల చీకటిగా వుంది. స్పష్టంగా కనిపించడంలేదు.

"కౌన్ ....?" అన్నాడు అతను.

పది గజాల లోతులో మనిషి కదిలాడు. కళ్ళు చీకట్లో చూడడానికి అలవాటుపడ్డాక అతను కనిపించాడు. ముఖం కనిపించింది. కళ్ళు తెల్లగా మెరుస్తున్నాయి. గుబురు మీసాలున్నాయి అతనికి. మర్రిచెట్టు లోపల విస్తరించు కుంటే ఒక కొమ్మమీద కూర్చుని వున్నాడు అతను.

"బచావో...." అరుస్తున్నాడు.

మేఘనాథ్‌కి అర్థంకాలేదు అతను ఆ బావిలో ఎలా పడ్డాడో!

'సరే! అతను ఎలా పడ్డాడో తర్వాత. ముందు అతన్ని బైటకు తీయడం ఎలాగా?' ఆలోచించాడు.

పది గజాల తాడు కోసం టెంట్‌వరకూ వెళ్ళాలంటే ఐదుమైళ్ళు వెళ్ళి రావాలి. అంతదూరం వెళ్ళి రావడం కంటే ఇక్కడే ఏదైనా వుపాయం ఆలోచించాలి అనుకున్నాడు.

కాసేపటికి ఒక ఐడియా వచ్చింది.

బాగా వూడలు దిగిన మర్రిచెట్టు దగ్గరికి వెళ్ళాడు. ఒక మాదిరి లావు. బలంగా, పొడుగ్గావున్న వూడని సెలక్ట్ చేశాడు. దాని మొదల్లో నాలుగు రౌండ్లు కాల్చాడు. తర్వాత పట్టుకుని లాగాడు చేతుల్లోకి వూడి వచ్చింది.

'హమ్మయ్య' అనుకున్నాడు.

వూడని బావిలోకి దించాడు. గట్టిగా పట్టుకుని గట్టుమీద కూర్చున్నాడు నెమ్మదిగా పైకి రమ్మని చెప్పాడు. లోప లున్న వ్యక్తి జాగ్రత్తగా వూడని ఆధారం చేసుకుని పైకి వచ్చాడు. వచ్చీ రాగానే గట్టుమీద కూలబడిపోయి దీర్ఘంగా నిట్టూర్చాడు.

మేఘనాధ్‌ని చూసి "థాంక్స్" అన్నాడు బొంగురు పోయిన గొంతుతో.

అతను ఒక డెకాయిట్. సందేహంలేదు. గుర్రం అతని దగ్గరికి వెళ్ళి అతని చేతిని నాలికతో నాకింది.

"నీ పేరేమిటి?" ప్రశ్నించాడు మేఘనాధ్.

"కాలా." అన్నాడతను ఆయాసపడుతూ.

"నువ్వు డెకాయిట్ వి కదూ?"

"నిజమే."

"నువ్వు మంగల్‌సింగ్ అనుచరుడివా?"

"అరే....ఎలా తెలిసింది నీకు?" అతను ఆశ్చర్య పోయాడు.

మేఘనాధ్ నవ్వాడు.

"ఈ ప్రాంతంలో వున్న ధాకూ అతనే గదా మరి."

"నువ్వు చాలా తెలివైనవాడివి. నీ పేరేమిటీ చెప్పనే లేదు."

"మేఘనాధ్."

"చాలా బాగుంది నీ పేరు."

"అది సరే. నువ్వీ బావిలో ఎలా పడ్డావు?"

అతను నిట్టూర్చాడు

"ఏం చెప్పను? నిన్న మా స్థావరం మీద పోలీసులు రైడ్ చేశారు. నేను ఎలాగో తప్పించుకుని పారిపో

సాగాను నేను స్వారీ చేస్తున్న గుర్రం ఇందులోకిదూకింది పొరపాటున. అదృష్టవశాత్తు నాకు ఏమీ దెబ్బలు తగిల్లేదు. లోపల్నుంచి చెట్లకొమ్మలు పట్టుకుని కొంత పైకి వచ్చాను. ఇక ఆ తర్వాత పైకివచ్చే మార్గం కన్పించక అలావుండి పోయాను. ఎవరైనా వచ్చి రక్షిస్తారనే ఆశతో మూలు గుతూ వున్నాను. దేవుడిలా మీరొచ్చారు."

కాలా తన పరిస్థితి వివరంగా చెప్పాడు. అతనిలోని సిన్సియారిటీ మేఘనాధ్‌కి నచ్చింది.

"నువ్వు రాహుల్ మనిషివేనా?"

మేఘనాధ్ అదిరి పడ్డాడు.

"మీ కథంతా నాకు తెలుసు. నిన్న హెలికాప్టర్లు రాకుండా వున్నట్లయితే మీరు ఆ కొండమీదే చావాల్సి వచ్చేది. రాహుల్ జాడ చెప్పిందాకా మా నాయకుడు మిమ్మల్ని చిత్ర హింసలు పెట్టేవాడు." అన్నాడు కాలా.

"అయితే నీకు మా గురించి తెలుసన్నమాట." అన్నాడు మేఘనాధ్ సాలోచనగా.

కాలా తల వూపాడు.

"రాహుల్ మాకు తెలుసు. కాని అతని అనుచరులం మాత్రం కాదు. బంధువులం అంతకంటే కాదు."

"రాహుల్ మీకు తెలుసా?"

"తెలుసు."

"ఎలా?"

మేఘనాధ్ రాహుల్ గురించి అంతా చెప్పాడు. రాహుల్ అనుమతి మీదనే ఆ బంగారం తీసుకున్నట్లూ దాన్ని చూపి మంగల్‌సింగ్ అనుమానించినట్లు వివరించాడు

"అయితే రాహుల్ చనిపోయాడన్నమాట." విచారంగా అన్నాడు కాలా.

"అవును అతన్ని దహనం చేసింది మేమే."

"చేజేతులా జీవితాన్ని నాశనం చేసుకున్నాడు."

"దురాశకు పోతే అంతే మరి. విక్రమ్‌ని చంపి మంగల్ సింగ్ ఆగ్రహానికి గురయ్యాడు."

"మీరు రాహుల్ చనిపోయిన విషయం మంగల్‌సింగ్‌కి ముందుగానే ఎందుకు చెప్పలేదు." అన్నాడు కాలా.

"చెప్పినా నమ్మడని మా దాదా చెప్పి వుండడు."

"దాదా అంటే ఆ ముసలిగడ్డం మనిషేనా?"

"అవును."

"ఆకలిగా వుంది మేఘనాథ్. తినడానికి నీ దగ్గర ఏదైనా వుందా?"

"లేదు. పద మా టెంట్ దగ్గరికి వెళ్దాం. అక్కడ భోజనం సిద్ధంగా వుంటుంది."

"వద్దు నన్ను మీవాళ్ళు అసహ్యించుకుంటారు." అన్నాడు కాలా.

"ఎందుకు?"

"మా వాళ్ళు మిమ్మల్ని చాలా బాధలు పెట్టారు గదా!"

మేఘనాథ్ నవ్వాడు.

"అవన్నీ మనసులో పెట్టుకోకు. గతం ఒక పీడకల."

"నువ్వు మంచి హృదయం కలవాడివి. అందుకని అలా అంటున్నావ్."

"మా వాళ్ళంతా మంచివాళ్ళే." అని నవ్వాడు మేఘనాథ్.

కాలా మొగమాట పడుతున్నాడని గ్రహించి "పద కాలా! నీ గుర్రం ఎక్కడ?" అన్నాడు.

"ఇంకెక్కడి గుర్రం. అదుగో నీళ్ళలో తేలుతోంది."

"సారీ. ఆ విషయమే మర్చిపోయాను."

"నిజానికి నా గుర్రం ఇది. నేను హడావుడిలో ఒక పనికిమాలిన గుర్రాన్ని ఎక్కి వచ్చాను." అన్నాడు కాలా ఆ గుర్రాన్ని ఆప్యాయంగా నిమురుతూ.

"అలా చెప్పు. అందుకే నీ మూలుగు విని ఇది ఆగిపోయింది. యజమాని గొంతు గుర్తుపట్టిందన్నమాట. ఇది ఎందుకు ఆగిందా అని ఆశ్చర్యపోయి దిగాను. నెమ్మదిగా ఇక్కడకు తీసుకొచ్చింది."

"థాంక్స్‌రా టైగర్ ..." అన్నాడు కాలా గుర్రం వెన్ను తట్టుతూ.

"మనం ఇక బయల్దేరదాం కాలా! నేను వెళ్ళడం ఆలస్యమైతే మా వాళ్ళు కంగారుపడతారు."

"అలాగే పోదాం ఒక్క విషయం. నీకు మా నాయకుడు ఏమయ్యాడో తెలుసా?" ప్రశ్నించాడు కాలా!

"మీ నాయకుడు, ఆయన భార్య గూడా పోలీసులకు దొరికిపోయారు. కొందరు మీ ముఠావాళ్ళు చనిపోయారు. ప్రాణాలతో దొరికిన వాళ్ళని పట్టుకెళ్ళారు. నువ్వొక్కడివే తప్పించుకున్నావనుకుంటాను."

"అవును...." అన్నాడు కాలా. అతని ముఖం నల్లగా మాడిపోయింది. నాయకుడు పట్టుబడిన వార్త విని విచారగ్రస్తుడయ్యాడు. అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

కాలాని చూసి మేఘనాధ్ జాలిపడ్డాడు. పాపం ఒంటరివాడై పోయాడు అనుకున్నాడు.

"ఇప్పుడేం చేస్తావు కాలా! మీ వూరెళ్తావా? లేక నువ్వే ఒక డెకాయిట్ ముఠా తయారు చేస్తావా?"

మేఘనాధ్ ప్రశ్నకు కాలా హర్ట్ అయినట్లు కన్పించాడు.

"నాకెవరూ లేరు. చిన్నప్పటినుంచి మా నాయకుడిని

నమ్మకుని వున్నాను. బహుశా ఆయన్ని ఇక జీవితంలో చూడలేననుకుంటా. ఎన్నో కేసులు పెడతారు పోలీసులు. వురిశిక్ష వేస్తారో! జీవిత శిక్ష వేస్తారో తెలియదు. ఇక నా సంగతా! ఏం చేయాలో ఆలోచిస్తా! నీ పుణ్యాన ఇప్పుడేగదా బ్రతికి బైటపడ్డాను." అన్నాడు కాలా పేల వంగా నవ్వుతూ.

"కాలా! నిన్ను చూస్తుంటే నేనొక డెకాయిట్‌ని చూస్తున్నట్లు లేదు. నీ మాటల్లో ఇంగ్లీషు పదాలు గూడా దొర్లుతున్నాయి. నువ్వు చదువుకున్నవాడివేనని నా మనసు చెప్తోంది. ఏదో బలీయమైన కారణంవల్ల దొంగల ముఠాలో చేరి వుంటావు. అవునా?"

"అవును మేఘనాధ్. నేను పదోక్లాస్ వరకూ ఒక కాన్వెంట్ స్కూల్లో చదువుకున్నాను."

"కాన్వెంట్‌లోనా?"

"అవును."

"ఈ దొంగల ముఠాలో ఎలా చేరావు?"

"అదంతా ఒక కథ. తర్వాత చెప్తాను" అన్నాడు కాలా.

"సారీ కాలా! నువ్వు చాలా ఆకలితో వున్నావన్న సంగతే మర్చిపోయాను. పద పోదాం." అన్నాడు మేఘ నాధ్.

కాలాని ముందు కూర్చోబెట్టి తనూ గుర్రం ఎక్కి కూర్చున్నాడు.

యజమాని కన్పించాడనే సంతోషంతో పైటర్ హుంషారుగా పరిగెత్తింది.

30

మేఘనాధ్ రెడ్డితోపాటు వచ్చిన కాలాని చూసి అంతా ఆశ్చర్యపోయారు. ఎవరూ అడగకముందే తను కాలాని

బావిలోనుంచి రక్షించిన వుదంతం చెప్పాడు.

ఎవరూ మాట్లాడలేదు. తమని ఘోరంగా చిత్ర హింసలు పెట్టిన మంగల్‌సింగ్ మఠావాడిని చేరదియ్యడం ఏమిటని లోలోపల అందరికీ కోపంగానే వుంది. జ్వాలా మాత్రం "మంచిపని చేశావు." అన్నాడు.

భోజనాలు చెయ్యాలని మేఘనాథ్ కోసం ఎదురు చూస్తున్న సమయం అది. అందరికీ ఆకలిగావుంది. అతను ఆలస్యంగా రావడమే కాకుండా ఒక ఢాకూను వెంటపెట్టు కుని రావడం చిరాకు కలిగించింది.

"నేను స్నానం చేసి వస్తాను." అని సెలవు తీసుకుని చెరువువైపు వెళ్ళాడు కాలా.

"మనల్ని దారుణంగా చంపాలని చూసిన వాళ్ళని ఎవరైనా రక్షిస్తారా?" సీరియస్‌గా అన్నాడు కిశోర్.

అతనికి అందరికంటే ఎక్కువ కోపంగా వుంది

మేఘనాథ్ తలెత్తి చూశాడు.

"మన కళ్ళముందే అపర్ణను అవమానించిన సంగతి అప్పుడే మర్చిపోయావా? నేనైతే వాడిని తుపాకీతో కాల్చి ఆ బావిలోనే పడేసి వచ్చేవాడిని." కిశోర్ కంఠం అవమా నం గొంతొచ్చి వణుకుతోంది.

"అదంతా నిజమే. కాని కాలా వాళ్ళల్లో లేడనేవిషయం తెలుసుకో." అన్నాడు మేఘనాథ్.

"లేకపోవచ్చు. వాడి జాతి ఏమిటి? డెకాయిట్ జాతి. వాడిని ఆ పనికి నియోగించివుంటే మనల్ని ఏమీ చెయ్య కుండా వుండేవాడా? పాము కోరల్లో విషం వుండడం ఎంత సహజమో! ఈ ఢాకూలలో క్రూరత్వం అంత సహజం."

"మనిషి మనిషికీ తేడా వుంటుంది కిశోర్. ఇతను

అందరిలాంటి వాడు కాదని గ్రహించాను. కాలా చదువుకున్నవాడు. మంచి మనసున్నవాడు. పరిస్థితుల ప్రభావం వలన దొంగగా మారాడు. ఒక దొంగ మంచివాడు కాగూడదని ఎక్కడా లేదు "

"ఆ దొంగ మంచివాడే కావచ్చురా. మనకెందుకు దారిన పోయే తద్దినం. ఏదో సేవ్ చేశావ్ పోనీ, ఇక వదిలించుకుంటే పోతుంది" కృష్ణమూర్తి మధ్యలో కలిగించుకుని అన్నాడు.

జ్వాలా వాళ్ళ మాటలు వింటూ ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు.

"వాడు చెప్పింది బాగానే వుందిరా. పాస్ట్ ఈజ్ పాస్ట్. ఈ పూటకి భోజనం పెట్టి గుడ్‌బై చెప్పు. మనం సాధించబోయేది అపూర్వమైన విషయం. పరాయివాళ్ళని నమ్మి చేరదియ్యడం మంచిది కాదు" అన్నాడు ఫణీంద్ర.

"మీరనుకున్నంత తెలివితక్కువ వాడిని కాదు నేను. కాలా దొంగలముఠా వాడే కావచ్చు. ఇప్పుడు మాత్రం నిస్సంకోచంగా దిక్కులేనివాడు. అతనికి ఒక గమ్యంలేదు. అతను మనతో వుంటే అండగా వుంటుంది. ఈ ప్రాంతాలన్నీ క్షుణ్ణంగా తెలిపినవాడు గనుక గైడ్‌గా వుపయోగపడతాడు" అన్నాడు మేఘనాధ్.

"నో....వాడు మనతో రావడానికి వీల్లేదు" గట్టిగా అరిచాడు కిశోర్. అతనికి అపర్ణను దారుణంగా అవమానించిన దృశ్యమే కళ్ళముందు కనబడుతోంది. ఎంత ప్రయత్నించినా అది మార్చుకోలేకపోతున్నాడు.

"ఆ విషయం చెప్పాల్సింది నువ్వు కాదు" కోపంగా అన్నాడు మేఘనాధ్.

కిశోర్ ఏం మాట్లాడలేకపోయాడు.

"దాదా! నువ్వు చెప్పు. కాలా విషయం ఏం చెయ్యమంటావు?"

మేఘనాథ్ వేసిన ప్రశ్నకు జ్వాలా వెంటనే జవాబు చెప్పలేకపోయాడు. కాలాని పూర్తిగా వ్యతిరేకిస్తున్నది కిశోర్. ఫణీంద్ర, కృష్ణమూర్తి మధ్యస్తంగా వున్నారని గ్రహించాడు. ఇటువంటి ప్రయాణంలో కాలావంటి యోధుడు వెంట వుండడం మంచిదే. కాని గ్రూపులో మనస్పర్ధలు వుండడం గూడా మంచిది కాదు.

జ్వాలా తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

అందరూ అతని వైపే చూస్తున్నారు ఏం చెప్తాడా అని.

"చూడండి భాయ్ కాలా మనతో వుండాలా, పోవాలా అనేది చెప్పాల్సింది నేను కాదు. నిజానికి ఆ ధాకూలు మనల్ని తిట్టారు, కొట్టారు. కాని అవమానించింది అమ్మాయిని. కాబట్టి అపర్ణ తేల్చి చెప్పాలి."

అపర్ణ నివ్వెరపోతూ జ్వాలా వైపు చూసింది. ఆమె చాలా యిరుకున పడిపోయింది. తనని అవమానించిన వాళ్ళలో ఈ కాలా లేడు. అతని సహచరులు తనని హింసించారు. వాళ్ళు చేసినదానికి కాలాని గురి చెయ్యడం న్యాయమేనా? అదీకాక మేఘనాథ్ చెప్పినట్లు ఈ తెలియని ప్రాంతంలో అతను మంచికీ, చెడుకీ తోడుగా వుంటాడు.

అందరి దృష్టి అపర్ణ మీద వుంది.

ఆమె ఆలోచనలు తెగడంలేదు. కాలాని వుండనివ్వమంటే కిశోర్‌కి కోపం. వద్దంటే మేఘనాథ్‌కి కోపం. వాళ్ళ కోపతాపాల విషయం అలా వుంచితే కాలావల్ల కలిగే ప్రయోజనాలు వదులుకోవాలి.

అతని వల్ల తమ బృందానికి ఏదైనా లాభం కలుగుతున్నప్పుడు వెంట వుండనివ్వడమే మంచిది గాదా. తీరా

వదులుకుంటే ఏదైనా అవసరం కలిగినప్పుడు 'ఈ సమయంలో కాలా వుంటే బాగుండేది' అనే భావన మనస్సులోకి రావచ్చు కేవలం తన వల్లనే అతను దూరమయ్యాడని పైకి అనకపోయినా లోపల అనుకుంటారు.

ఆమె దీర్ఘంగా ఆలోచించింది. కిశోర్‌కి తాత్కాలికంగా కోపం కలగొచ్చు. కాని అతని కోపం తీర్చడం యెలాగో తనకి తెలుసు.

దూరంగా కాలా కనిపిస్తున్నాడు. స్నానం పూర్తి చేసి పొడవాటి జుట్టు తడిని విదిలిస్తూ వస్తున్నాడు. అతను వచ్చేలోపలే తను ఏ సంగతీ చెప్పేయాలి.

"దాదా! ఎవరో చేసినదానికి కాలామీద నాకు కోపం లేదు. అతను మనవెంట వున్నందువలన ప్రయోజనం వుందనుకుంటే నాకు ఏమీ అభ్యంతరంలేదు" అంది అపర్ణ.

కిశోర్ ముఖం నల్లగా మాడ్చుకున్నాడు

"నీ నిర్ణయం చాలా స్పోర్టివ్‌గా వుందమ్మా!" జ్వాలా మెచ్చుకున్నాడు.

"రియల్లీ యూ ఆర్ గ్రేట్" మెచ్చుకోలుగా చూస్తూ అన్నాడు మేఘనాథ్.

"కిశోర్ ఆడవాళ్ళల్లో క్షమాగుణం ఎక్కువ అంటారు. అందుకు నిదర్శనం అపర్ణ నిర్ణయమే. ఈ విషయంలో నువ్వు హర్ట్ కాగూడదు" నెమ్మదిగా అన్నాడు జ్వాలా.

కిశోర్ పేలవంగా నవ్వి "నాకేం బాధ!" అన్నాడు.

కాలా వాళ్ళ దగ్గరకు వచ్చేశాడు.

"నీ కోసమే చూస్తున్నాం కాలా. రా భోజనం చేద్దాం" అన్నాడు మేఘనాథ్.

"మీరంతా నాకోసం భోజనం చెయ్యకుండా కూర్చు

న్నారా? వెరీ సారీ ..." అంటూ కాలా వరుసలో కూర్చు న్నాడు.

పెద్దపెద్ద చేకు ఆకుల్లో అన్నం వడ్డించింది అపర్ణ.

"ఇది రైస్ కదూ" అన్నాడు కాలా.

"అవును మాకిది లేకపోతే భోజనం చేసినట్లు వుండదు కాని ఏం చేస్తాం. రెండు మూడు రోజుల కొకసారి తింటున్నాం. రైస్ అయిపోయ్యే లోపల రొట్టెలకు అలవాటు పడతాం" అన్నాడు మేఘనాథ్ నవ్వుతూ.

అపర్ణ ఆవకాయ ముక్కలు వేసింది.

"ఇదేమిటి బాబూ బ్లడ్‌లా వుంది?" ఆశ్చర్యంగా అడిగాడు కాలా.

"అది మామిడికాయ పచ్చడి. భలేరుచిగా వుంటుంది."

కాలా కలుపుకుని నోట్లో పెట్టుకుని "మైగాడ్" అన్నాడు మంటతో.

అంతా నవ్వారు అతని అవస్థ చూసి.

"ఇదేమి మాంసం? ఇంత గట్టిగా వున్నాయి ముక్కలు?" అన్నాడు సూప్‌లో వున్న ముక్కలు కొరుకుతూ.

"ఎండబెట్టిన జింక మాంసం."

"అందుకే ఇంత గట్టిగా వుంది. వండేముందు నానబెట్టాలి. అలా చేశావా అమ్మా!" అన్నాడు కాలా అపర్ణను వుద్దేశించి.

"అలాగా. నాకు తెలియదే" అంది అపర్ణ

"నానబెట్టిన తర్వాత పొయ్యిమీద పెడితే మెత్తగా వుడుకుతాయి."

"మీకు వంట చెయ్యడం తెలుసా?"

"ఓ యస్" నవ్వుతూ అన్నాడు కాలా.

"అపర్ణా నీకు తోడు దొరికాడు" అంటూ నవ్వాడు జ్వాలా.

"రేపు ఒక జింకను కొట్టి తెచ్చి ఫ్రెష్ మాంసం రుచి చూపిస్తాను. ఆ రుచి జన్మలో మర్చిపోరు" అన్నాడు కాలా.

భోజనం చేస్తున్నంత సేపూ ఏదొకటి మాట్లాడుతూనే తూనే వున్నాడు. ఆ కాసేపట్లోనే అతని మీద అందరికీ మంచి అభిప్రాయమే కలిగింది. కిశోర్‌కి గూడా కాలా మీదున్న కోపం తగ్గింది.

ఎండ తీవ్రంగా వుంది.

కాసేపు రెస్ట్ తీసుకుని హార్స్‌రైడింగ్ ప్రాక్టీస్ చేయాలని అనుకున్నారు.

జ్వాలా పేకముక్కలు తీశాడు. మేఘనాథ్ కాలా తప్ప అంతా పేకాటలో మునిగిపోయారు. టేప్ రికార్డర్‌లో నుంచి తెలుగు పాటలు వినిపిస్తూ వుంటే కాలా అడిగాడు అదేం భాష అని. తెలుగు భాష అని చెప్పాడు.

ఇద్దరూ మాట్లాడుకుంటూ ఒక చెట్టు క్రిందకు చేరారు. చెట్టుక్రింద పచ్చిక దట్టంగా పెరిగివుంది. దాని మీద ఇద్దరూ పక్కపక్కనే కూర్చున్నారు

"మేఘనాథ్! అయితే మీరంతా ఈ ప్రాంతం వాళ్ళు కాదన్న మాట. మిమ్మల్ని చూసి నేను అలాగే వూహించాను. మీ రంగు, ముఖాలు చూసి ఇట్టే చెప్పెయ్యవచ్చు."

"మాలో జ్వాలాదాదా మాత్రమే ఈ ప్రాంతం వాడు."

"అవును. ఆయన మాటల్నిబట్టే కనుక్కోవచ్చు. మీ దంతా వచ్చీరాని హిందీ" అని నవ్వాడు కాలా.

కాలా నవ్వుతుంటే చాలా బాగున్నాడు. అతని శరీరం

రంగు పచ్చగా వుంది. స్నానంచేసి వచ్చిన తర్వాత నిగ నిగ మెరుస్తోంది శరీరం. చాలా లేతవయసు అతనిది. ఇరవై, ఇరవై రెండు కంటే ఎక్కువ వుండవు. మీసాలు మాత్రం దుబ్బుగా పెరిగిపోయి వున్నాయి.

"కాలా! నిన్ను చూసిన కొద్దిసేపట్లోనే నువ్వు చాలా మంచివాడివని అర్థం చేసుకున్నాను. మనం చాలాకాలం స్నేహంగా వుంటామని ఎందుకో అనిపిస్తోంది. చెప్పు కాలా! నువ్వు చదువుకున్నవాడివి. ఈ దొంగల ముఠాలో ఎందుకు చేరావు?"

"అదంతా ఎప్పుడైనా చెప్తాలే మేఘనాధ్. జరిగిపోయిన దాని గురించి చింతించను. ఇకముందు మాత్రం ఆ జీవితం కొనసాగించను. మామూలుగా వుండడానికి ప్రయత్నిస్తాను."

"అంటే."

"అంటే ఏముంది. నేను దొంగతనాలు చేయను."

"వెరీగుడ్ కాలా! మంచి నిర్ణయం తీసుకున్నావు ఇక నుంచి నీ భవిష్యత్తు దివ్యంగా సాగిపోవాలని నా ఆకాంక్ష."

"థాంక్స్."

"ఇప్పుడు చెప్పు. నీ వాళ్ళంతా దూరమయ్యారు కదా. ఎక్కడికి వెళ్తావు? ఏం చేస్తావు?"

"అవన్నీ ఏమీ ఆలోచించలేదు."

"పోనీ కొన్నాళ్ళు మాతో రాకూడదా?"

"మీతోనా? ఎక్కడికి?" ఆశ్చర్యం ప్రకటించాడు కాలా.

మేఘనాధ్ కొంచెం తడబడ్డాడు. కాలా ప్రశ్నలకు ఏమి జవాబు చెప్పాలో వెంటనే స్ఫురించలేదు.

"మేము ఒక సాహసయాత్ర చేస్తున్నాము" నెమ్మదిగా అన్నాడు.

"రియల్లీ?" కాలా చాలా ఆశ్చర్యపోయాడు.

"యస్."

"నాకు అడ్వెంచరస్ లైఫ్ అంటే ఎంతో యిష్టం. నేను మీతో వస్తాను. ఎక్కడికి చెప్పు?"

"అదంతా వివరంగా నాకు తెలియదు. తెలిసినవాడు మా దాదా ఒక్కడే."

కాలా అదోలా చూశాడు.

"ప్రామిస్ కాలా! నీకు అబద్ధం చెప్పాలనిపించడం లేదు. ఎక్కడో ఒక పురాతన నిధి వుందనీ, దాన్ని కను క్కోవటానికనీ మేము వెళ్తున్నాం. దాని ప్లాన్స్, పథకం అంతా దాదా చూచుకుంటాడు" అంటూ కాలా చేతిని మృదువుగా స్పర్శించాడు.

"మేఘనాధ్ నువ్వు అబద్ధం చెప్తున్నావని నేను అను కోవడంలేదు."

"మనం చేరుకోవలసిన ప్రదేశం కాంచన శిఖరం. అంతకంటే నాకేం తెలియదు" అన్నాడు మేఘనాధ్.

"కాంచన శిఖరం...." అంటూ కాలా తనలో తను అనుకున్నాడు.

మేఘనాధ్ తమకథంతా చెప్పాడు. మహాసాగర్ ప్రాజెక్టులో వుద్యోగాలు పోవడం, జ్వాలా కధ, తర్వాత తాము కాంచన శిఖరం కోసం బయల్దేరడం, దారిలో అను భవాలు అన్నీ వివరించాడు.

"ఐ లైక్ యూ మేఘనాధ్! ..." అంటూ సడెన్‌గా భుజాల మీద చేతులువేసి ప్రేమగా చూశాడు కాలా.

మేఘనాధ్ గూడా అతని భుజాలమీద రెండు చేతులూ

వేసి ఆప్యాయంగా నిమిరాడు.

"కాని. నేను ఒక డెకాయట్‌ని. మీ వాళ్ళు నన్ను నమ్ముతారా?"

"అటువంటి సందేహాలు పెట్టుకోకు కాలా. మా వాళ్ళంతా మంచివాళ్ళు. నిన్ను స్నేహితుడిగా తమలో కలుపుకుంటారు. ఈ రోజునుంచీ నువ్వూ మాలో ఒకడివి."

"నీ మాటలు వింటుంటే ఎంతో ఆత్మీయుడి హితబోధలా అనిపిస్తున్నాయి. అలాగే వస్తాను. ఒక్క విషయం. నేను ఎప్పుడు వెళ్ళిపోవాలనుకుంటే అప్పుడు వెళ్ళిపోతాను. మీరు కాదనగూడదు."

"అలాగే. నీ యిష్టం."

"థాంక్స్."

"ఇకనుంచి నీ డెకాయిట్ యూనీఫారం మార్చేయాలి. దీన్ని చూస్తుంటే మాకు మంగల్‌సింగ్ జ్ఞాపకం వస్తాడు."

"అలాగే మారుస్తాను...." అంటూ నవ్వాడు కాలా.

"నీ వేషం గూడా మార్చుకోవాలి. ఇంత పెద్ద బుర్ర మీసాలెందుకు నీకు. సన్నగా....ఇదుగో నా మీసంలా కట్ చేసుకో. ఆ క్రాఫ్ గూడా ఇంత పొడుగు హిప్పీక్రాఫు. అది గూడా తగ్గించు. నువ్వింకా బాగుంటావు."

"ఏదైనా మంచి వూరొచ్చినప్పుడు వేషం మార్చేస్తాలే" అన్నాడు కాలా.

మైదానంలో గుర్రపు డెక్కల చప్పుడు వినిపిస్తోంది. హార్స్ రైడింగ్ ప్రాక్టీస్ చేస్తున్నారు.

కాలా ఆవలిస్తూ "కాస్సేపు నిద్రపోతాను" అన్నాడు.

మేఘనాథ్ తలవూపి బయల్దేరాడు గుర్రం వగ్గరికి. ఈ పూట కనీసం రెండు గంటలైనా ప్రాక్టీస్ చెయ్యాలి అనుకున్నాడు.

31

రెండు రోజులు సాఫీగా సాగింది ప్రయాణం. దాదాపు ఏభై మైళ్ళు వెళ్ళగలిగారు. రాత్రి మజిలీలో జ్వాలా మ్యాప్ తీసి తీక్షణంగా పరిశీలించాడు.

మర్నాడు నిద్రలేచాక అన్నాడు "భాయ్! మనం వెళ్ళవలసిన మజిలీ ఛురియా. అదొక చిన్న పల్లె. ఇక్కడికి కనీసం పదిమైళ్ళదూరంలో వుంది ఈ మ్యాప్‌లో ఛురియా ఆఖరి మజిలీ. ఇక ఆ తర్వాత ప్రయాణం కొత్త మ్యాప్ దొరికిన తర్వాతే."

"సాయంకాలానికి అక్కడికి చేరుకునేట్లు బయల్దేరదాం దాదా!" అన్నాడు మేఘనాథ్.

"అలాగే. మధ్యాహ్నం పన్నెండుకు బయల్దేరదాం. చీకటి పడేలోగా ఛురియా చేరుకోవచ్చు" అన్నాడు దాదా.

భోజనాలు చేసి బయల్దేరారు.

ఛురియా చేరుకునేటప్పటికి యింకా చీకటిపడలేదు.

గ్రామస్తులు వీళ్ళని వింతగా చూశారు.

ఛురియా మారుమూల గ్రామం. చుట్టూ దట్టమైన అడవి. గ్రామానికి చాలా దూరంగా పొలాలున్నాయి. అక్కడక్కడా పళ్ళతోటలు కన్పించాయి.

ఛురియాలో టెంట్ వేసుకోవాల్సిన పని లేకపోయింది. ఖాళీగా వున్న పెద్ద ఇల్లు వుండడానికి ఇచ్చారు. అక్కడికి పరాయి వూరువాళ్ళు రావడం అరుదు. అందుకని వీళ్ళని అతిధులుగా భావించి మర్యాదలు చేశారు. ఆ వూరి పెద్ద భగవతి చాలా మంచి వ్యక్తి! 'మీరు ఎన్ని రోజులున్నా మాకు అతిధులే. వున్నన్నాళ్ళూ వంట చేసుకోవడానికి వీల్లేదు. మాకు వున్నదేదో వడ్డిస్తాం' అన్నాడు.

ఛురియా చిన్నపల్లె అయినా పంట సమృద్ధిగా పండు

తుంది. ఆవులు చాలా వున్నాయి. పాలు, పెరుగు, నెయ్యికి కరువులేదు.

ఆ రాత్రికి విశ్రాంతి తీసుకుని మర్నాడు బయల్దేరారు.

మ్యాప్‌లో సూచించిన నీళ్ళటాంకులు వూరికి దగ్గర్లోనే వున్నాయి. కొండల్లోంచి వర్షపు నీళ్ళు ప్రవహించి టాంకులు నిండుతున్నాయి. వాటిని సున్నం, కాల్చిన ఇటుకలతో కట్టారు. చాలా స్ట్రాంగ్‌గా వున్నాయి. ఇంకొక వందేళ్ళయినా చెక్కుచెదరవు.

నాలుగువేపులా నాలుగు టాంకులు. ఇందులో ఏదో ఒకదాంట్లో నుంచి రహస్య మార్గం వుంది. ఎందులో రహస్య మార్గం వుందో కనుక్కోవడం ఇప్పుడు ముఖ్యమైన సమస్య.

ఘరియా గ్రామపెద్ద భగవతి గూడా వాళ్ళవెంట వున్నాడు.

"భగవతీ. వీటిని ఎవరు కట్టించారు? ఎందుకు కట్టించారు? వీటివల్ల వుపయోగం ఏమిటి? మీకు తెలుసా?" అడిగాడు జ్వాలా.

"ఎప్పుడో మేము పుట్టక పూర్వం నీళ్ళులేక పెద్ద కరువు వచ్చిందట. వరుసగా మూడేళ్ళపాటు వర్షాలు పడనేలేదట. చాలా మంది వూరివాళ్ళు వలసపోయారట కొందరు చని పోయారట. అది తెలుసుకుని ఈ ప్రాంతాన్ని పాలిస్తున్న రాజుగారు వీటిని ప్రత్యేకంగా కట్టించాడట. మూడేళ్ళపాటు వర్షాలు పడకపోయినా వీటిలోని నీళ్ళు వాడుకుని పల్లెలో వాళ్ళంతా బ్రతకవచ్చు. కాని మా కా అవసరం రాలేదు."

భగవతి తనకు తెలిసింది చెప్పాడు.

"వర్షం వచ్చి ఇవి నిండితే పొర్లిపోతాయా? ఆ నీళ్ళు ఎక్కడికి పోతాయి?"

"అవి నిండి పొర్లిపోవడం ఎప్పుడూ చూల్లేదు."

భగవతి చెప్పింది విని అంతా ఆశ్చర్యపోయారు.

"ఆ రోజుల్లో రాజుగారు యింత మారుమూలలకు గూడా వచ్చేవాడన్న మాట."

"అవును. ఈ అడవిలో వేటకు వచ్చేవాడట. అలా అని పెద్దవాళ్ళు చెప్పుకునే వాళ్ళు. ఇక్కడికి మరొక పాతిక మైళ్ళు పోతే స్టహద్దు వస్తుందట. అక్కడివరకూ వెళ్ళి తిరిగి వచ్చేవాడట."

భగవతి అప్పటి సంగతులన్నీ చెప్తూ వచ్చాడు. మధ్యాహ్నం భోజనాలైన తర్వాత చర్చలో కూర్చున్నారు. అప్పుడు భగవతి లేడు. విశ్రాంతి తీసుకోమని చెప్పి వెళ్ళి పోయాడు.

విశాలమైన ఆ టాంకులలో రహస్యమార్గం ఎందులో వుందో తెలుసుకోవడం అంత తేలికైన విషయం కాదు. దాని లోతు ఏడెనిమిది అడుగులు వుంటుంది. రోజూ ఒక టాంకుని చెక్‌చేసినా నాలుగురోజులు పడుతుంది ఎంత ఆలోచించినా ప్రాబ్లమ్ సాల్వ్‌కాలేదు.

ఇలా కాదని అంతా టాంకుల దగ్గరికే వెళ్ళి వాటిచుట్టూ తిరుగుతూ ఎక్కడైనా ఏదైనా దారి దొరుకుతుందేమోనని పరీక్షగా చూస్తున్నారు.

"దాదా! వీటిల్లోంచి నీళ్ళను వదిలేస్తే మనం దారి కనుక్కోవచ్చు" మేఘనాథ్ అన్నాడు.

జ్వాలా నవ్వాడు.

"వీటిలో నుంచి నీళ్ళు వదిత్తే ఏమౌతుందో తెలుసా?"

"ఏమౌతుంది?"

"అటు చూడు. ఛురియా గ్రామం చాలా పల్లంలో వుంది. దాని చుట్టూ పెద్దపెద్ద గుంటలు కందకంలా ఏర్పడి

వున్నాయి. ఎప్పుడైనా ఈ టాంకుల్లోని నీళ్ళు వదలడం జరిగితే అవి వూరిచుట్టూ నిండిపోతాయి. వూరు ఒక ఐలాండ్‌గా మారిపోతుంది."

జ్వాలా మాటలు విని "వూరు ఐలాండ్ అయితే మనదేం పోయింది? అలాగే వదిలేద్దాం నీళ్ళు" అన్నాడు మేఘనాధ్.

"అది తప్పు. వూరివాళ్ళు మంచివాళ్ళు. మనల్ని గౌరవించారు. మర్యాదలు చేశారు. వాళ్ళకి అపకారం చేయరాదు" అన్నాడు జ్వాలా.

"ఉపకారమే చేద్దాం. దాదా!" కాలా నవ్వుతూ అన్నాడు.

"ఎలా?"

కాలా చెప్పాడు ఏం చేయాలో.

"కాలా! నీ ఐడియా అమోఘం" అని మెచ్చుకున్నాడు జ్వాలా.

ఆ రాత్రి అంతా సంతోషంగా గడిపారు. హాయిగా నిద్రపోయారు.

ఇంకా తెల్లవారలేదు.

ఘురియా గ్రామం గగ్గోలు ఎత్తిపోతోంది. జ్వాలా, కృష్ణమూర్తి, ఫణీంద్ర, కిశోర్, అపర్ణ నిద్రలేచి బైటకు వెళ్ళారు.

దూరంగా అడవిలో మంటలు ఆకాశానికి ఎగపి పడుతున్నాయి.

గ్రామంలో ఆడా, మగా, పిల్లా మేకా అంతా ఏడుపులు పెడబొబ్బలు పెట్టుకుంటూ దిక్కుతోచక పరుగులు తీస్తున్నారు.

"కాలా, మేఘనాధ్ అనుకున్నట్లే అడవిలో చిచ్చు

పెట్టారు" నవ్వుతూ అన్నాడు జ్వాలా.

భగవతి కంగారుపడుతూ వచ్చి "అయ్యా! మీరు సామాను సర్దుకుని సిద్ధంగా వుండండి" అన్నాడు.

"ఎందుకు?" అన్నాడు జ్వాలా.

"అడవిలో కార్చిచ్చు చెలరేగింది. అది వూరిమీద పడొచ్చు" ఆయాసపడుతూ అన్నాడు భగవతి.

"భయపడతా రెందుకు? మీకు రక్షణగా టాంకులనిండా నీరుందిగా?"

"లాభం ఏముంది?"

"భలేవాడివే. టాంకులు పగలగొట్టండి. ఆ నీళ్ళు మీ వూరిచుట్టూ చెరువులా నిలబడిపోతాయి" చెప్పాడు జ్వాలా.

భగవతి ఆలోచనలో పడ్డాడు. జ్వాలా చెప్పింది నిజమే.

"కాని ఎప్పుడైనా నీళ్ళ కరువు వస్తే?"

"నీ చాదస్తం పాడుగాను. ఎప్పుడో వచ్చే కరువు గురించి ఆలోచిస్తావేమిటయ్యా! వాటిని తర్వాత మరమ్మతులు చేసుకోవచ్చును. ప్రస్తుతం వూర్ని అగ్నిప్రమాదం నుంచి కాపాడుకో."

భగవతి పరుగుతీశాడు. అతని వెంట గ్రామస్తులు పలుగులు తీసుకుని బయల్దేరారు.

కాసేపట్లో టాంకులు పగిలాయి. నీళ్ళు వరదలా వూరిని క్రమ్మివేశాయి. ఘురియా గ్రామం ఐలెండ్‌గా మారిపోయింది.

ఆ రోజు సాయంకాలం వరకూ అడవిలో మంట కనిపిస్తూనే వుంది. ఫర్లాంగు దూరంలో అడవిలో మంట ఆగిపోయింది.

సాయంకాలానికి మంట తగ్గిపోయి పొగరాసాగింది. తెల్లవారే సరికి వాతావరణం ప్రశాంతంగా వుంది.

"హమ్మయ్య! బ్రతికిపోయాం" అన్నాడు భగవతి ఆనందంగా.

"భగవంతుడు మనల్ని కాపాడాడు" జ్వాలా ఆకాశం వైపు చూసి అన్నాడు.

భగవతి అవునన్నట్లు తలవూపాడు.

అగ్నిప్రమాదం నుంచి బైట పడినందుకు ఆ వూరి వాళ్ళంతా మర్నాడు పండుగ చేసుకున్నారు.

32

నీళ్ళులేని టాంకులో రహస్యమార్గం బైటపడడం ఘరియా గ్రామంలో సంచలనం కలిగించింది.

ఆ మార్గం కాశీకి పోతూందని కొందరూ, గంగోత్రికి పోతుందని కొందరూ వూహాగానాలు చేశారు. అందులోకి వెళ్ళి రహస్యం కనుక్కోవాలని కొందరు యువకులు ముందుకు వచ్చినా భగవతి అందుకు ఒప్పుకోలేదు.

ఆ రాత్రి భోజనాలైన తర్వాత భగవతి వచ్చి కూర్చుని రహస్య మార్గం గురించి చర్చ మొదలుపెట్టాడు.

"ఈ రహస్య మార్గం గురించి మీ అభిప్రాయం ఏమిటి చెప్పు దాదా?" అన్నాడు భగవతి.

జ్వాలా లోలోపల సందేహించాడు. ఆ వూరివాళ్ళు గూడా వెంట వస్తానంటారేమోనని. ఆ వూహ కొంత వరకూ నిజమే. అందులో ఏదైనా దొరకవచ్చని కొందరు అనుకోవడం విన్నాడుగూడా. వీలైనంతవరకూ ఎవర్నీ వెంట రాకుండా చూడాలి అనుకున్నాడు.

"ఇందులో పెద్ద విశేషం ఏమీ వుండదు భగ...

పూర్వం రాజులు కట్టించినవి అని నువ్వే

యుద్ధాలు జరిగినప్పుడు సురక్షిత ప్రదేశాలకు పారిపోయి కొన్నాళ్ళు గడపడం సర్వసాధారణమే. అటువంటి ప్రయోజనం కోసమే ఈ రహస్యమార్గం ఏర్పాటు చేసి వుంటారు."

జ్వాలా మాటలకు భగవతి సంతృప్తి చెందాడు.

"మా వూళ్ళో కొందరు కుర్రాళ్ళు అందులోకి వెళ్ళి చూడాలని వుబలాటపడుతున్నారు" అన్నాడు భగవతి.

"అందువల్ల లాభంలేదు. ఆ మార్గం ఎక్కడికో పోతుంది. అది తెలుసుకుని ప్రయోజనం ఏముంది? రాజులు పోయారు. రాజ్యాలూ పోయాయి."

"నిజమే" అన్నాడు భగవతి.

"ఇటువంటి సాహసాలు చేసేటప్పుడు అనుభవం ముఖ్యం. లేకపోతే ప్రాణాలు పోతాయి. ఆ గుహలో పాములు, తేళ్ళూ కాకుండా క్రూరమృగాలు వుండొచ్చు. దెయ్యాలు, భూతాలు వున్నా ఆశ్చర్యంలేదు."

గ్రామస్తులు క్రూరమృగాలకన్నా దెయ్యాలు, భూతాలు అంటే భయపడి చస్తారు. జ్వాలా అందుకనే దెయ్యాల ప్రసక్తి తీసుకువచ్చాడు. అది మంచి ఫలితాన్నే ఇచ్చింది. భగవతిలో భయం తొంగిచూసింది.

"అవునవును. అందుకనే నేను ఎవర్నీ పోనివ్వడం లేదు. ఏదైనా చెడు జరిగితే అంతా నన్నే నిందిస్తారు" అన్నాడు భగవతి.

"లోకం పోకడ అంతే మరి. మంచి చేస్తే ఎవరూ మెచ్చుకోరు. చెడు జరిగితే మనకి సంబంధం లేకపోయినా ...న్ని పట్టుకుని నిలదీస్తారు."

...దాదా!" అన్నాడు భగవతి.

...స్య మార్గం ఎక్కడికి పోతుందో తెలుసుకో

వాలనే కుతూహలం నాకూ వుంది'' మందహాసం చేస్తూ అన్నాడు జ్వాలా.

భగవతి ఆశ్చర్యంగా చూశాడు.

"అలా తెల్లబోతావేమిటి? ఈ ముసలి ముండాకొడుకు ఎలా పోతాడా అనా?''

"అబ్బే! అదేం కాదు'' అన్నాడు భగవతి తడబడుతూ.

"ఈ ప్రాంతాన్ని పరిపాలించిన విజయపూర్ రాజులు మాకు బంధువులే. అందుకనే నాకు కొంచెం ఆసక్తిగా వుంది'' అన్నాడు జ్వాలా.

"అలాగా! మీరు రాజవంశం వారన్నమాట'' అన్నాడు భగవతి. జ్వాలాపట్ల గౌరవం ఇనుమడించింది రాజవంశానికి చెందినవాడని చెప్పగానే.

జ్వాలా తలవూపాడు.

తర్వాత భగవతి అప్పటి రాజుగురించి తమ తండ్రులు, తాతలు చెప్పుకునే కథలు చెప్పాడు. జ్వాలాగూడా అతనికి తీసిపోకుండా ఆనాటి చిత్ర విచిత్రమైన విషయాలు వుత్కంఠ కలిగించే విధంగా చెప్పి భగవతిని ఆకట్టుకున్నాడు.

రాత్రి పదిగంటలు దాటేవరకూ అలా కబుర్లు చెప్పుకుంటూనే వున్నారు.

"భగవతీ! అనుమతి ఇస్తే మేము ఆ రహస్యమార్గం ఎక్కడకు పోతుందో ఏమిటో కనుక్కుని వస్తాం'' అన్నాడు జ్వాలా.

భగవతి నొచ్చుకుని "దాదా! మీరు పెద్దవారు. నన్ను అనుమతి కోరడం ఏమిటి? ఆజ్ఞాపించండి'' అనా

జ్వాలా నవ్వాడు.

"పెద్దవాడివో, చిన్నవాడివో అది వేరే

వారి నాయకుడవు. అందువల్ల ఆ గౌరవం ఇవ్వాల్సిందే" అన్నాడు.

తర్వాత భగవతి సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

అంతా నిద్రపోతున్నారు మేఘనాధ్ తప్ప. భగవతి అటు నిష్క్రమించగానే మేఘనాధ్ లేచి కూర్చున్నాడు.

"భాయ్! రేపు వుదయమే అంతా రెడీగా వుండాలి భగవతి మనుషులెవరూ మన వెంట రారు. అతనికి మస్కా కొట్టానులే దెయ్యాలూ, భూతాలు అని."

"నేనంతా వింటూనే వున్నాను దాదా! భగవతికి ఇక నువ్వే దేవుడివి" అని నవ్వాడు మేఘనాధ్.

మర్నాడు వుదయమే అంతా రహస్య మార్గం దగ్గరకు చేరారు ఛురియా గ్రామస్తులంతా దాదాపు అక్కడికే చేరుకున్నారు. యుద్ధానికి బయల్దేరుతున్న వీరుల్ని చూపినట్లు చూస్తున్నారు వాళ్ళని. అందరికీ నుదుట కుంకుమ దిద్ది హారతులు పట్టారు కొందరు యువతులు. రకరకాల మిఠాయిలు చేసి మూటగట్టి బహుమతులుగా ఇచ్చారు.

జ్వాలా భగవతిని గాఢంగా ఆలింగనం చేసుకుని సెలవు తీసుకున్నాడు. మళ్ళీ తిరిగి వచ్చేవరకూ వారి గుర్రాలను జాగ్రత్తగా కాపాడే భారం అతనిమీదే వుంచాడు.

అంతా వీడ్కోలు ఇచ్చారు.

జయ జయ ధ్వానాలు చేస్తుండగా ఒక్కొక్కరే లోపలకు ప్రవేశించారు.

33

ఒకరి వెనుక ఒకరు క్యూలో మాదిరి నడుస్తున్నారు. కొ ` హారం చెమ్మగా వుంది నేల. తర్వాత పొడిగా

వెలుగు తగ్గిపోయింది.

అపరాధ పరిశోధన పోటీ-195

[ఫలితాలు]

అక్టోబరు '84 నెల "అపరాధ పరిశోధన పోటీ-195"కు సరియైన సమాధానాలు:

1. జగ్ మోహన్.
2. మజ్లిస్.
3. అన్నా డి. ఎమ్. కె.
4. ఎమ్. జి. ఆర్.
5. అబద్ధాలపుట్ట.

పై జవాబుల ప్రకారం ఇద్దరు మాత్రమే ఆల్ కరెక్టుగా పంపారు. వీరికి జనవరి '85 నెల నుండి ఒక ఏడాదిపాటు "అపరాధ పరిశోధన" మాసపత్రిక లేదా సప్లిమెంట్ (లేదా 6 నెలలపాటు పత్రిక మరియు సప్లిమెంట్) బహుమతిగా పంపబడుతుంది.

(1) శ్రీ ఏ. వెంకటరావు,
c/o ఏ. సూర్యప్రకాశరావు,
H/O ఎమ్. జోగిరాజు,
అమరపల్లివారి వీధి,
కశింకోట—531 031
(విశాఖ జిల్లా)

(2) శ్రీ వి.కె. విశ్వనాధ్,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాదు,
కొత్తగూడెం—507 10',
(ఖమ్మం జిల్లా)

చీకటిగా వున్నా లోపల చల్లగా వుంది. దారి కనిపించ డానికి బ్యాటరీలైటు వేస్తూ ముందు నడుస్తున్నాడు జ్వాలా. కాళ్ళక్రింద మెత్తగా తగుల్తోంది మట్టి. సొరంగ మార్గం విశాలంగా వుంది. గుర్రం మీద గూడా ప్రయాణం చెయ్య డానికి వీలుగా వుంది.

కృష్ణమూర్తి ఆ మాటే అన్నాడు. గుర్రాలను గూడా తీసుకొస్తే బాగుండేదని.

"మార్గం అంతా ఇలాగే వుంటుందని అనుకోవడానికి వీల్లేదు భాయ్! రాను రాను ఇరుకుగా వుండొచ్చు. గుర్రా లను అప్పుడు వెనక్కి పంపించడం యెంత కష్టమో ఆలోచించు" అన్నాడు జ్వాలా.

జ్వాలా మాటల్లో యెంతో అనుభవం వుంది.

"దాదా! నాకొక సందేహం చాలా రోజుల్నుంచి కలుగు తోంది. అడగాలనుకుంటూనే మర్చిపోతున్నాను" అన్నాడు ఫణీంద్ర.

"అడుగు. దానికేముంది?"

"నిధి దాచడానికి ఇన్ని మజిలీలు ఎందుకు? ఈ ప్లాన్‌లు, సొరంగ మార్గాలు ఇవన్నీ తలనొప్పి వ్యవహారం గదా! ఇంత గొడవ ఎందుకు పెట్టినట్లు? అసలు అంత నిధి అక్కడవరకు ఎట్లా చేర్చారు? అందులో పని చేసిన సేవకు లకు ఆ రహస్యం తెలిసివుంటుంది గదా? వాళ్ళల్లో ఎవరైనా ఆ నిధి దోచుకోవడానికి తర్వాత ప్రయత్నించరా?"

ఫణీంద్ర సందేహాలు విని జ్వాలా నవ్వాడు.

"రహస్య నిధి అర్థం ఏమిటి? రహస్యంగా వుండాలనే గదా? అందుకే ఇందులో చాలా మెలికలు వుండేట్లు చూ: సులభంగా దొరికేట్లు ఏర్పాట్లు చేస్తే అది ఇనా: ు. ఆపద సమయంలో వుపయోగం

అపరాధ పరిశోధనపోటీ-197

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి పక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక (పోస్టుకార్డు సైజు) తెల్ల కాగితంపై వ్రాసి, దానితో రూ. 1-00 విలువగల పోస్టలు స్టాంపులు జతపరచి పంపండి. ఆల్ కరక్టుగా పంపిన వారికి ఒక్కొక్కరికి ఒక ఏడాదిపాటు పత్రిక లేదా సప్లిమెంట్ ఉచితంగా పంపుతాము.

దీనిలో ఎవరైనను పాల్గొనవచ్చును. ఒక్కొక్కరు మూడు కూపన్లకు మించి పంపరాదు. ప్రతి కూపనుకీ రు. 1-00 పోస్టలు స్టాంపులు జతపరచాలి. స్టాంపులు వేటికి అతికించకూడదు. ప్రతి కూపను వెనుక మీ పూర్తి చిరునామా, హో. డె. సభ్యులైతే వారి నెంబరు కూడా స్పష్టంగా వ్రాయాలి.

మీ జవాబులు 5-12-'84 తేదీలోగా మాకు చేరాలి. ఫలితాలు ఫిబ్రవరి '85 నెల సంచికలో ప్రచురిస్తాము.*

1. దీపావళి టపాసుల ప్రేలుళ్ళలో ఇక్కడ ఘోర అగ్ని ప్రమాదం జరిగింది—? (అనకాపల్లి, శివకాశి)
2. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరోగ్యం కొంత ఆందోళనకరంగా వుంది—? (కర్ణాటక, తమిళనాడు)
3. ఇటీవల క్రికెట్ రంగంలో పరాజయాల పరంపర నెదుర్కొంటున్న జట్టు—? (ఇండియా, పాకిస్తాన్)
4. విమానాలకు యీ 'న్యూసెన్స్' తప్పేటట్లు లేదు—? (బాంబు బెదిరింపులు, హైజాకింగ్)
5. ప్రస్తుతం దేశంలో ఇది తాండవిస్తున్నది—? (కరువు, మతవిదే

కోసం దాచిన సంపదను వ్యసనపరుడైన ఏ రాజకుమారుడో వెలికి తీసి దుర్వినియోగం చెయ్యొచ్చు.

అలా కాకుండా చాలా కష్టాలతో కూడిన ప్రయాణం, పొరంగ ప్రయాణాలు, నిధి ప్లాన్ గూడా అసమగ్రంగా, ముక్కలు ముక్కలుగా వుంటే దాన్ని సంపాదించడానికి అంత సుముఖులు కాలేరు. అలా ఎన్నో ఆలోచించి నిధిని నిక్షిప్తం చేస్తారు.

ఇక ఆ నిధిని అంతదూరం యెలా తీసుకెళ్ళారు అంటే రాజు తలుచుకుంటే చెయ్యలేనిది ఏమీలేదు. నిధి నిక్షిప్తం చేసే పనిలో పాల్గొన్న ఏ సేవకుడూ తిరిగి రాజధాని చేరడు. అందువల్ల మరొకరికి తెలిసే అవకాశం లేదు."

"అంటే?"

"నిధితో పాటే వాళ్ళూ నిక్షిప్తమైపోతారు."

"మైగాడ్. వాళ్ళని చంపి పూడ్చిపెడతారన్నమాట."

"రహస్యం పొక్కకుండా వుండాలంటే అంతే మరి."

"ఎంత దారుణం?"

"రాజులు ఏమి చేసినా అంతా మంచిపనే. దైవ కార్యం" నవ్వాడు జ్వాలా.

"తమ స్వార్థంకోసం ఎందరి ప్రాణాలనైనా బలి తీసుకునే రాక్షసులు."

"ఏ రాజు అయినా అంతే. రాముడైనా, రావణాసురుడైనా ఒక్కటే. వాళ్ళ స్వార్థం కోసమే యుద్ధాలు చేస్తారు. ఆ యుద్ధంలో లక్షల మందిని బలి ఇస్తారు."

దాదా చెప్పిన మాటలు నిజమే అనుకున్నాడు ఫణీంద్ర.

[illegible]గా జ్వాలా ఆగిపోయాడు.

[illegible]గ మార్గం అక్కడ మూడుగా చీలింది. మామూ[illegible]ం చేస్తున్న మార్గం కాక కుడిప్రక్కన,

"హోమ్ డెలివరీ"

1. మీరు 'హోమ్ డెలివరీ' సభ్యులుగా చేరితే, మీకు పత్రిక మరియు సప్లిమెంట్ రెండూ కలిపి నెట్టు రు. 10-00లకే పంపబడుతుంది. ఇందుకు అయ్యే పోస్టుఖర్చులన్నీ మేమే భరిస్తాము.

2. 'హోమ్ డెలివరీ' సభ్యత్వము పొందటానికి మీరు చేయవలసిందల్లా సభ్యత్వ రుసుము రు. 5/-లు పంపటమే. సొమ్ము చేరగానే మీకు సభ్యత్వము కార్డు అందుతుంది.

3. మీరు సభ్యత్వము తీసుకోగానే మొదటినెల కాపీలు, అటుతర్వాత ప్రతి జనవరి నెల కాపీలు వి.పి. ద్వారా పంపబడుతాయి. వి.పి. పంపే కాపీలతోసహా డిసెంబరు వరకు వచ్చే అన్ని సంచికలకు నెట్టుకు రు. 10/-లు చొప్పున లెక్కకట్టి ఆ మొత్తానికి ఒకేసారి వి.పి. పంపుతాము. మిగతా నెలల కాపీలు మీకు 'రికార్డెడ్ డెలివరీ'లో అందజేయబడుతాయి.

4. ఏ కారణంచేతనైనా మీకు పంపిన వి.పి. తిరిగొస్తే, ఆ వి.పి. పైకము మీరు వెంటనే M. O. చేయాలి. లేదా D.D. కూడా పంపవచ్చును. లేనిచో మీ సభ్యత్వము అంతటితో రద్దవుతుంది.

5. 'హోమ్ డెలివరీ' వల్ల మీకు కాపీలు గ్యారంటీగా, త్వరితంగా చేరుతాయి. ఇండియాలో మీరు ఏ మారుమూలనున్నా ఖచ్చితంగా అందజేయబడతాయి.

6. మీ చిరునామా మారినప్పుడు, లేదా జనవరి నెలలోను మీ సభ్యత్వము నెంబరు మారే అవకాశం వుంటుంది. కావున మీ పాకెట్‌పై వుండే కొత్త నెంబరును గుర్తించవలసిందిగా కోర్తాము.

7. అయితే ఈ స్కీము అపన ఏజెంట్లు వున్న ప్రాంతాలకు వర్తించదు. మీరు 'హోమ్ డెలివరీ' సభ్యత్వము పంపే ముందు మీ వూరిలో మా ఏజెంటు లేడనే విషయం నిర్ధారణ చేసుకోండి.

నేడే మీరూ 'హోమ్ డెలివరీ' లో చేరండి

ఒకటి, ఎడమ ప్రక్కన మరొకటి కన్పించాయి.

"భాయ్! కొంచెం ఆగండి. మూడు మార్గాల్లో మనకి అసలైనది ఏదో తెలియాలి" అంటూ భుజాన వున్న కిట్ క్రింద పడేశాడు.

అంతా బరువులు దించుకున్నారు.

మేఘనాథ్ టైమ్ చూశాడు. ఒంటి గంటయింది. తొమ్మిదింటికి సొరంగంలో ప్రవేశించారు అంటే నాలుగు గంటలు నడిచారన్న మాట. ఎన్ని మైళ్ళు నడిచివుంటారో వూహకు అందలేదు.

"ముందు మనం ప్లాన్ చూద్దాం. అందులో ఏదైనా సొరంగంలో డైవర్షన్ వుందేమో?" అన్నాడు మేఘనాథ్.

"అలాగే" అని జ్వాలా ప్లాన్ తీశాడు. సొరంగం గుర్తులో ప్లాన్ పూర్తయింది. దాని చివర దుర్గ ఆలయం మార్కు చేసివుంది అంటే దీని తుది దుర్గ ఆలయంలో వుంది. సొరంగం మధ్యలో డైవర్షన్స్ గురించిన వివరాలు అందులో ఏమీలేవు.

"మనం ప్రక్కకు తిరగకుండా ముందుకు వెళ్ళడమే మంచిది. అదే సరైన దారి అని నాకు అనిపిస్తోంది" అన్నాడు జ్వాలా.

"మరి ఈ రెండు సొరంగాలు ఎందుకున్నట్లు?"

"ఒకవేళ శత్రువులు ఎవరైనా ఈ మార్గం తెలుసుకుని వస్తే వాళ్ళని అయోమయంలో పెట్టడానికై వుండొచ్చు. ఇక్కడ వరకూ వచ్చాక మూడు దారులు కనిపించేసరికి మనలాగే ఆగిపోయి అసలు దారి ఏది? అని ఆలోచనలో ...తారు."

ఎడమ మార్గాలు ఎక్కడకు పోతాయో? చూపి ...ది దాదా?" అన్నాడు మేఘనాథ్.

నవంబరు 10 విడుదల!

1.	అంగారక (అపన సీరియల్)	శ్యాంబాబు	14-00
2.	అంతరిక్ష యాత్ర (అపన సీరియల్)	రమణశ్రీ	16-00

అక్టోబరు విడుదలైనవి!

1.	లిటిల్ మాష్టర్	శ్యాంబాబు	16-00
2.	ఇదెలా జరిగింది	N.S. నాగిరెడ్డి	16-00
3	ప్రేమవాహిని	ఎస్. భారతీదేవి	15-00

మీ ఆర్డరుతో పాటు అడ్వాన్సు పంపగలరు.

వివరాలకు :

శ్రీ వెంకటేశ్వర పబ్లికేషన్స్

మజేటివారి వీధి, గాంధీనగర్,

విజయవాడ - 3.

"ముందు కుడి ప్రక్కకి పదండి చూద్దాం" అన్నాడు జ్వాలా.

అంతా బరువులు ఎత్తుకుని కుడి ప్రక్కకి నడిచారు. కొంచెం దూరం పోయేసరికి సన్నటి వెలుగు కనిపించింది. ఫర్లాంగు దూరం నడిచేసరికి మార్గం ఆగిపోయింది. సన్నటి పలుగులో నుంచి వెలుగు లోపలకు వస్తోంది.

"దాదా! ఇక్కడ్నుంచి బైటకు దారివుంది. బహుశా ఇదే దుర్గాదేవి గుడిలోకి మార్గమేమో? చూడు ఈ తిరగలి. దీన్ని తిప్పితే దారి ఏర్పడుతుందనుకుంటూ." అన్నాడు కాలా.

అంతా తిరగలివంక ఆశ్చర్యంగా చూశారు. అది నాలుగు అడుగుల వ్యాసంలో గుండ్రంగా వుంది. దాన్ని పట్టుకుని తిప్పడానికి పిడి అమర్చివుంది.

జ్వాలా అవునన్నట్లు తల వూపాడు.

కాలా పిడి పట్టుకుని తిప్పడానికి ప్రయత్నించాడు. అది కదలలేదు.

జ్వాలా నవ్వి "ఎవరైనా సాయం పట్టండి. ఒక్కళ్ళకు కదిలేటట్లు లేదు" అన్నాడు.

మేఘనాధ్ సహాయంగా వెళ్ళాడు. ఇద్దరికి గూడా అది మాట వినలేదు. కృష్ణమూర్తి, ఫణీంద్ర గూడా వాళ్ళతో కలిశారు.

అప్పుడు కిర్రుమని శబ్దం వచ్చింది. నెమ్మదిగా బండ రాయి పక్కకి కదిలి దారి ఏర్పడింది. సొరంగమార్గం తెల్లటి వెలుగుతో నిండిపోయింది.

అంతా వుత్సాహంతో బైటకు వెళ్ళారు. ఎదురుగా ...స్సు. పచ్చటి ప్రకృతి కనిపించింది. చెట్లమీద ...క్షులవిడిగా ఆడుకుంటున్నాయి. సరస్సులో

ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ

ఈ నెల "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలను పరిశీలించండి. రెండు ముఖచిత్రాలకు (1. అట్టమీది బొమ్మ, 2. అట్ట చివరి బొమ్మ) సంబంధం వుండేట్లుగా చక్కని వ్యాఖ్యలను ఒక్క మాటలోగాని, చిన్న వాక్యంలోగాని వ్రాసి పంపండి.

ఒక్కొక్కరు ఎన్ని వ్యాఖ్యలైనా పంపవచ్చును. మీ వ్యాఖ్యలు పోస్టు కార్డుపైన మాత్రమే వ్రాయాలి. సప్లిమెంట్‌కు వ్యాఖ్యలను పంపేవారు విడిగా వేరొక కార్డుపై వ్రాసి పంపాలి. 'హోమ్ డెలివరీ' సభ్యులు అయితే తమ నెంబరును విధిగా వ్రాయాలి. మీ నెంబరు ప్రతి నెలా వి. పి. ప్యాకెట్టు మీ‌ద వుంటుంది.

అత్యుత్తమమైన వ్యాఖ్యలు పంపిన ఇద్దరు పాఠకుల ఏడాదిపాటు పత్రికను (లేదా 6 నెలలపాటు పత్రిక మరియు స మెంట్‌ను) బహుమతిగా పంపుతాము. మీ వ్యాఖ్యలు 5-12-తేదీ లోపల మాకు చేరాలి. ఫలితాలు ఫిబ్రవరి '85 సంచికలో ప్రకటిస్తాము.

అక్టోబరు '84 పోటీ ఫలితాలు

(1) అక్టోబరు నెల '84 "అపరాధ పరిశోధన" చిత్రాలకు బహుమతి పొందిన వ్యాఖ్య:

రణరంగం!
మానభంగం!!

పంపినవారు: శ్రీ కె. నాగభూషణ, ఎల్.ఎమ్.వి., ఎక్స్ఛేంజ్, దేవనహళ్ళి—562110 (బెంగళూ

(2) "సప్లిమెంట్"కు బహుమతి పొందిన వ్యాఖ్య:

ప్రాణాలకు తెగించు!
ప్రతీకారం సాధించు!!

పంపినవారు: శ్రీ ఎమ్. వీరాస్వామి, 4-34, నగర్, మల్కాజిగిరి, హైద్రాబాదు—5000

అడవిబాతులు గుంపులుగా విహరిస్తున్నాయి. దాని గట్టున నెమళ్ళు కేరింతలు కొడుతూ నాట్యం చేస్తున్నాయి. సూర్యుడు నడినెత్తిన వున్నా అక్కడ చల్లగావుంది వాతావరణం.

జాల్వా తన్మయుడైపోయి "ఈ సారంగ మార్గం త్రవ్వించిన రాజుగారు ఎంతో తెలివిగలవాడై వుండాలి. డైవర్షన్ ఎందుకో నా కిప్పుడు అర్థమైంది. ప్రయాణం న్నవాళ్ళకి మధ్యలో విశ్రాంతి తీసుకోవడానికి, వంట కుని భోజనాలు కానివ్వడానికి, హాయిగా స్నానాలు డానికి ఏర్పాటు చేశారు" అన్నాడు.

అయితే మనం భోజనాలు కానిద్దాం. ఆకలి దంచే " అన్నాడు మేఘనాధ్.

తా ఒక చెట్టుక్రిందకు చేరి బరువులు దించు

నాలు పూర్తిచేసి కొంచెం సేపు విశ్రాంతి తీసు

34

ఒక చెట్టుక్రింద నడుం వాల్చాడు. చెట్టుమీదికి న్నవాడల్లా సడెన్‌గా లేచి తుపాకీ అందుకుని రెండు రౌండ్లు కాల్చాడు. పైనుంచి దబ్బున ఏవో క్రిందపడ్డాయి. అందరూ వులిక్కిపడి

డిన రెండూ గిల గిల కొట్టుకుని చచ్చి నల్లగా పెద్ద సైజులో వున్న అవేమిటో వారికి టు.

"నికోళ్ళు." అన్నాడు దాదా.

చిగా వుంటాయి దాదా! ఇవంటే నాకెంత

శ్రీ మహాలక్ష్మి వారి వెరైటీ నవలలు

నవంబరు 15 విడుదల!

1. ప్రవంతి — మల్లాది వెంకటకృష్ణమూర్తి — 15-00
2. పెద్దలకు మాత్రమే — ,, ,, — 20-00
   (శ్రీవారి శోభనం - సినిమాగా వస్తున్న నవల)
3. కాస్మోరా — చందు సోంబాబు — 25-00
4. జీవితం ఏమిటి? — 'కఱభ' — 25-00

సెప్టెంబరు విడుదలైనవి!

1. లిటిల్ రాస్కెల్ — మల్లాది
   (పల్లకి సీరియల్) — వెంకటకృష్ణమూర్తి — 20 00
2. మృత్యువాగదు — ,, ,, — 15-00
3. ప్రేమ మందిరం — 'మీరా' లక్ష్మి — 20-00
4. వెలుగు నీడలు — వేల్పూరి సుభద్రాదేవి — 17-00
5. నైమిశారణ్యం — N.R. నంది — 25-00

అడ్వాన్సుతో పాటు నేడే
మీ ఆర్డర్లను పంపండి

ఫోన్ నెం : 63322

శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్

గవర్నరుపేట : : విజయవాడ - 2.

ఇష్టమో?" సంబరపడిపోతూ అన్నాడు కాలా.

"నీకు భలే ఇష్టం సరే ఇప్పుడు వీటి బొచ్చు పీకి, శుభ్రంచేసి కూర వండడానికి ఎంత టైమ్ పడుతుందో తెలుసా?" చిరాకుగా అన్నాడు మేఘనాథ్.

"సారీ! మేఘనాథ్. మాంసాహారం అంటే నాకుఇష్టం. అది లేనిదే గొంతు దిగదు నాకు." కాలా సంజాయిషీ చెప్పుకున్నాడు.

"పోనీభాయ్! కుర్రచేష్టలు. పాపం మనసుపడి వేటాడాడు చెరొక కోడి పని పట్టండి." నవ్వుతూ అన్నాడు జ్వాలా.

"థాంక్స్ దాదా! ...." అంటూ మేఘనాథ్ చేతిని పట్టుకుని "పద" అన్నాడు కాలా.

ఆ సమయంలో కాలా ముఖంలో అమాయకత్వం, చిలిపితనం తొంగిచూశాయి. ఇతనేనా మొన్నటివరకూ ధాకూగా తిరిగిన కాలా అనిపించింది.

ఇద్దరూ అడవికోళ్ళని దూరంగా తీసికెళ్ళి శుభ్రంచేయ నారంభించారు. కాలా తను ఎటువంటి మాంసాహారం ...టే ఇష్టపడతాడో వుత్సాహంగా చెప్తూ పనిచేస్తున్నాడు. ఈ రోజు వీటి కూర నేనే వండుతాను చూడు. తిన్నా ... కలవరిస్తావు మళ్ళీ అడవి కోళ్ళే కావాలని." ...గా చెప్పాడు కాలా.

అన్నంతపని చేశాడు. అపర్ణను వంటదగ్గరికే ...ను. తనే చేశాడు.

...ంకాలం నాలుగైంది. (ఇంకా వుంది)

...nd Published by S. DAMODAR REDDY
...Narayanaguda, Hyderabad-500 029,
...ed at Kranti Press, Madras-600 001.

Blank Page

Regd.no: H/HD-